తెలుగు మాసపత్రిక

# కమలవాణి

# KAMALAVANI

రూ.25/-

పేజీలు : 52

సంపుటి : 26 సంచిక: 12 డిసెంబరు 2025



- రాష్ట్రంలో అన్ని పార్లమెంటు కేంద్రాల్లో ఘనంగా అటల్ జీ విగ్రహావిష్కరణలు



- భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులుగా నితిన్ నబిన్ సిన్హా నియామకం



- రాష్ట్రంలో అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర, సమావేశాలు



ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో 'జాతీయ స్ఫూర్తి ప్రదాన ప్రాంగణంలో

శ్రీ అటల్‌జీ విగ్రహావిష్కరణ చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ

తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 26 సంచిక : 12 డిసెంబరు 2025

## లోపలి పేజీల్లో


- హిమాలయం వంటి మహోన్నత వ్యక్తిత్వం 4
- 'యుగపురుషుడు' వాజ్‌పేయి సీఎం చంద్రబాబు 6
- వాజ్‌పేయి స్ఫూర్తితో మోడీ పాలన 8
- వాడవాడలా వాజ్‌పేయికి జననీరాజనం 12
- వాజ్‌పేయి జీవితాన్ని ప్రేరణగా తీసుకోవాలి 14
- జననేత అటల్ బిహారీ వాజ్‌పేయి 16
- నిష్కళంక నాయకుడు వాజ్‌పేయి 22
- సుపరిపాలనకు ఆద్యుడు వాజ్‌పేయి 24
- చరిత్ర సృష్టించిన నాయకుడు వాజ్‌పేయి 26
- దేశదిశను మార్చిన స్వర్ణచతుర్భుజి 28
- ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయి 30
- వాజ్‌పేయి ఆదర్శాలు భారత్‌కు మార్గదర్శకాలు 32
- సుపరిపాలనకు ఆద్యుడు వాజ్‌పేయి 34
- సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన 36
- వాజ్‌పేయితోనే మౌలిక సదుపాయాలు ప్రారంభం 38
- విలువలకు నిలువెత్తు రూపం వాజ్‌పేయి 40
- భారత రాజకీయాల్లో ధృవతార అటల్‌జీ 42
- కార్యకర్తకు మార్గదర్శి వాజ్‌పేయి 44
- వెలకట్టలేని రత్నం వాజ్‌పేయి – బండి సంజయ్ 46
- వికసిత భారతానికి వాజపేయి సంస్కరణలే పునాది 48
- దేశానికి దిశానిర్దేశం చేసిన అటల్‌జీ 50
- అజాత శత్రువు అడుగుజాడలే మనకు శ్రీరామరక్ష 52
- దేశాభివృద్ధికి అటల్‌జీ బలమైన పునాది 54
- వాజ్‌పేయి అందరికీ ఆదర్శప్రాయుడు 56
- ఓటరు జాబితా ప్రక్షాళన 58


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్

Kamalavani 2017@ gmail.com

Published and Printed by
NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

## స్ఫూర్తి నింపిన యాత్ర

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యంలో డిసెంబరు 11 నుండి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో నిర్వహించిన 'అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర', 'అటల్‌జీ విగ్రహావిష్కరణ' కార్యక్రమాలు ఒక ఉత్సవంలా సాగాయి. ఈ యాత్ర కేవలం ఒక రాజకీయ కార్యక్రమంగా కాకుండా, దేశభక్తి పూరిత వాతావరణంలో, కార్యకర్తలలో నూతనోత్సాహాన్ని నింపేలా సాగడం విశేషం. ఈ యాత్ర ద్వారా ఎన్‌డీఏ కూటమి పక్షలైన బీజేపీ, తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్యఉన్న దృఢమైన బంధం, ఐక్యత మరోసారి స్పష్టమైంది. ధర్మవరంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ యాత్రను ప్రారంభించగా, మదనపల్లి, తిరుపతిలలో ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధమి, రాజమండ్రిలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ సాయ్ పాల్గొని కార్యకర్తల్లో జోష్ నింపారు. ఇక రాజధాని అమరావతిలో జరిగిన విగ్రహావిష్కరణకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరై వాజ్‌పేయితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకోవడం, ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునివ్వడం స్ఫూర్తిదాయకం.

వాజ్‌పేయి పాలన అంటేనే 'సుపరిపాలన'కు మారుపేరు. మొదటిసారి 13 రోజులు, రెండోసారి 13 నెలలు, మూడోసారి పూర్తికాలం... ఇలా ఎన్ని రోజులు పదవిలో ఉన్నామన్నది కాదు, దేశానికి చేశామన్నదే ఆయన విధానం.

స్వర్ణ చతుర్భుజితో దేశంలోని నగరాలను, గ్రామీణ సడక్ యోజనతో పల్లెలను అనుసంధానించిన ఘనత ఆయనదే. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, సామాన్యుడి చేతికి సెల్‌ఫోన్‌ను అందించి నేటి డిజిటల్ ఇండియాకు నాంది పలికారు. పోఖ్రాన్ అణుపరీక్షలు, కార్గిల్ విజయంతో దేశ సార్వభౌమత్వాన్ని చాటి, 'సర్వ శిక్ష అభియాన్' తో అందరికీ చదువును దగ్గర చేశారు. ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించడంతో పాటు, గిరిజనుల అభ్యున్నతికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు.

పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్ర, వాజ్‌పేయి ఆశయాలను, మోడీ అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు ఈ యాత్రను జయప్రదం చేయడం ద్వారా, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి గట్టిపునాది పడింది. నీతి, నిజాయితీ, అభివృద్ధి అనే మూడు స్తంభాలపై వాజ్‌పేయి నిర్మించిన రాజకీయ సౌధాన్ని మరింత ఎత్తుకు తీసుళ్లడమే మన కర్తవ్యం.

# వాజ్‌పేయిది హిమాలయం వంటి మహోన్నత వ్యక్తిత్వం

## కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్




వాజ్‌పేయి హిమాలయం అంతటి వ్యక్తిత్వం కలిగిన నేతగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కొనియాడారు. భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు రాజధాని అమరావతిలో డిసెంబరు 25న ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీశివరాజ్ సింగ్ చౌహాన్ తన ప్రసంగంతో సభికులను ఆకట్టుకున్నారు. వాజ్‌పేయి స్ఫూర్తి, దేశభక్తి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. వాజ్‌పేయి స్ఫూర్తితోనే నేడు అభివృద్ధి చెందుతున్న భారత్‌ను చూస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోందని, ఇది కొనసాగుతూనే ఉంటుందని ఆయన హామీ ఇచ్చి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతను, ప్రధాని మోడీతో ఆయనకున్న అనుబంధాన్ని 1 ప్లస్ 1 =11 అనే సరికొత్త నిర్వచనంతో వర్ణించి, రాష్ట్ర ప్రజల్లో నూతనోత్సాహాన్ని నింపారు.




### తెలుగులో పలకరింపు

సభనుద్దేశించి ప్రసంగించిన శివరాజ్ సింగ్ చౌహాన్, తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుగులో ధన్యవాదాలు తెలపడంతో సభలో హర్షధ్వానాలు మిన్నంటాయి. “ఏపీ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు” అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, ఈ ప్రాంతంపై తనకున్న మమకారాన్ని చాటుకున్నారు. ఇక్కడ అమ్మను తమ మధ్యప్రదేశ్‌లో ‘మా’ అని పిలుస్తారని, మేనమామను ‘మామా’ అని పిలుస్తారని, ఈ బంధం ఎంతో గొప్పదని చమత్కరించారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసిన భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు, వేదికను పంచుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### గంగంత పవిత్రం

వాజ్‌పేయి వ్యక్తిత్వాన్ని వర్ణిస్తూ శివరాజ్ సింగ్ చౌహాన్ భావోద్వేగానికి లోనయ్యారు. “వాజ్‌పేయి కేవలం ఒక నాయకుడు కాదు, ఆయనొక దార్శనికత కలిగిన యుగపురుషుడు. నేను విద్యార్థిగా ఉన్నప్పుడే ఆయన ప్రసంగాలను వినేవాడిని. ఆయన మాటల్లో హిమాలయాలంత ఎత్తు, గంభీరత ఉండేది. ఆయన మోముపై తేజస్సు, నాలుకపై సాక్షాత్తు సరస్వతీ దేవి నాట్యం చేసేది” అని కొనియాడారు. ఈ దేశం ధీరులు, వీరుల భూమి అని, ఈ మట్టిలోని ప్రతి అణువులోనూ ఈశ్వరుడు కనిపిస్తాడని వాజ్‌పేయి బలంగా నమ్మేవారని గుర్తుచేశారు. “నేను ఈ దేశం కోసమే జీవిస్తాను, ఈ దేశం కోసమే మరణిస్తాను. నేను చనిపోయాక నా అస్థికలు గంగానదిలో కలిపినా, ఆ నీటి నుండి కూడా ‘భారత్ మాతాకి జై’ అనే నినాదమే వినిపిస్తుంది” అని వాజ్‌పేయి చెప్పిన మాటలను కేంద్ర మంత్రి గుర్తుచేయడంతో సభ మొత్తం చప్పట్లతో మార్మోగింది.

### అజాతశత్రువు - దేశభక్తికి ప్రతీక

వాజ్‌పేయిని నిజమైన అజాతశత్రువుగా అభివర్ణించిన చౌహాన్, రాజకీయాలకు అతీతంగా ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేసేవారని

తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఆయన, పార్లమెంటులో తొలిసారి ఎంపీగా మాట్లాడినప్పుడే, నాటి ప్రధాని నెహ్రూ "ఇతను భవిష్యత్తులో ప్రధాని అవుతాడు" అని ఊహించారని చెప్పారు. నెహ్రూను సైతం ధీటుగా ఎదుర్కొన్న ధీరుడైన వాజ్‌పేయి, విదేశాంగ విధానంలో భారత్‌కు ఒకగుర్తింపు తెచ్చారని కొనియాడారు. పాకిస్థాన్‌తో యుద్ధం వచ్చినప్పుడు, ఆనాడు ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీకి వాజ్‌పేయి సంపూర్ణ మద్దతు ఇచ్చారని, దేశభద్రత విషయంలో పార్టీలు వేరైనా అందరూ ఒక్కటేనని చాటిచెప్పారని గుర్తుచేశారు.



### కాంగ్రెస్ తీరుపై నిప్పులు

వాజ్‌పేయి నాడు దేశం కోసం ఇందిరా గాంధీకి మద్దతు ఇస్తే, నేడు ఇందిరా మనవడిగా చలామణి అవుతున్న రాహుల్ గాంధీ మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని చౌహాన్ విమర్శించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 'ఆపరేషన్ సింధు' ద్వారా ఉగ్రవాదులకు బుద్ధి చెబితే, మన సైన్యం పరాక్రమాన్ని, సర్జికల్ స్ట్రైక్స్‌ను అనుమానిస్తూ కాంగ్రెస్ నేతలు ప్రశ్నలు లేవనెత్తడం శోచనీయమని మండిపడ్డారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు, ఐక్యరాజ్యసమితిలో భారత్ తరఫున వాదనలు వినిపించడానికి ప్రతిపక్షంలో ఉన్న వాజ్‌పేయిని పంపారని, అది భారత ప్రజాస్వామ్య గొప్పతనమని అన్నారు.

### అభివృద్ధి ప్రధాత వాజ్‌పేయి




ప్రధానిగా వాజ్‌పేయి చేసిన సేవలను స్మరిస్తూ, భారత్‌ను అణ్వాయుధ దేశంగా మార్చి ప్రపంచ దేశాలకు దీటుగా నిలిపారని చెప్పారు. పోఖ్రాన్ పరీక్షలతో భారత్ సత్తాను ప్రపంచానికి చాటారన్నారు. జాతీయ రహదారుల విస్తరణ (స్వర్ణ చతుర్భుజి), ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా పల్లెలకు రోడ్లు, సర్వశిక్షా అభియాన్ ద్వారా విద్యార్థులకు విద్య వంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. "ఎన్ని కష్టాలు వచ్చినా, కాలం రాసిన గీతలను చెరిపేసి.. సరికొత్త గీతలు రాస్తాను" అని వాజ్‌పేయి చెప్పిన కవితా పంక్తులు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. తొలిసారి ప్రధాని అయినప్పుడు ఫిరాయింపులను ప్రోత్సహిస్తే ప్రభుత్వం నిలబడేదేమో, కానీ వాజ్‌పేయి విలువలకే కట్టుబడి రాజీనామా చేశారని గుర్తుచేశారు.



### చంద్రబాబు దార్శనికత - కేంద్రం భరోసా:

"గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు కలిసి పనిచేశారు. నేడు మోదీ చంద్రబాబు కలిసి పని చేస్తున్నారు. ఇది సాధారణ కలయిక కాదు. గణితంలో ఒకటి, ఒకటి కలిస్తే రెండు అవుతుంది. కానీ మోదీ చంద్రబాబు కలిస్తే ఒకటి పక్కన ఒకటి చేరి 'పదకొండు' అవుతుంది. ఈ డబుల్ ఇంజన్ సర్కార్ దేశాన్ని, రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి పథంలో నడిపిస్తుంది" అని చౌహాన్ అభివర్ణించారు. చివరగా, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఏపీలోని రైతుల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. వాజ్‌పేయి శత జయంతి వేడుకల స్ఫూర్తితో అందరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# 'యుగపురుషుడు' వాజ్‌పేయి సీఎం చంద్రబాబు



భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు, అవినీతి మచ్చలేని నిష్కలంక దేశభక్తుడు, మాజీ ప్రధాని శ్రీఅటల్ బిహారీ వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. 'అటల్–మోడీ సుపరిపాలన యాత్ర' ముగింపు సందర్భంగా ప్రజా రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా 14 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సీఎం ఉద్వేగభరితంగా




ప్రసంగించారు.

### అమరావతి రైతుల త్యాగం అనన్యం

దేవతల రాజధానిగా భాసిల్లుతున్న అమరావతిలో, ఒక యుగపురుషుడి జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని సీఎం అన్నారు. ప్రపంచం మొత్తం గుర్తుంచుకునేలా అమరావతిని నిర్మించడమే తన జీవిత ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజధాని రైతుల త్యాగాన్ని ఆయన ఆకాశానికెత్తారు. "ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 29 వేల మంది రైతులు, ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా 33 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారు. వారి స్ఫూర్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అని చంద్రబాబు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ ప్రాంతంలో వాజ్‌పేయి స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి, రాబోయే తరాలకు ఆయన సేవలను గుర్తుచేసేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

### అభివృద్ధికి ఆద్యుడు అటల్

దేశంలో మౌలిక వసతుల కల్పనకు, ఆర్థిక సంస్కరణలకు వాజ్‌పేయి వేసిన బాటలే నేటి ప్రగతికి కారణమని చంద్రబాబు గుర్తుచేశారు. "నేను సీఎంగా ఉన్నప్పుడు మలేషియా వెళ్లాను. అక్కడ రోడ్లు చూసి మన దేశంలో ఎందుకు లేవని బాధపడ్డాను. ఆ విషయాన్ని వాజ్‌పేయి దృష్టికి తీసుకెళ్లగానే, చెన్నై–తడ జాతీయ రహదారికి అంకురార్పణ చేశారు. స్వర్ణ చతుర్భుజి ద్వారా దేశాన్ని కలిపారు" అని వివరించారు. టెలికాం రంగంలో డీరెగ్యులేషన్ ద్వారా విప్లవం తెచ్చింది వాజ్‌పేయేనని, నాడు ఫోన్లు కావాలని అడిగితే ప్రతిపక్షాలు ఎగతాళి చేశాయని, కానీ నేడు ప్రతి ఒక్క



రి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉందంటే దానికి ఆద్యుడు వాజ్‌పేయేనని తెలిపారు. హైదరాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు రావడానికి కూడా వాజ్‌పేయి చొరవే కారణమని గుర్తుచేశారు.

### దేశ భద్రతలో రాజీలేని వైఖరి

దేశ భద్రత విషయంలో వాజ్‌పేయి, మోడీలు ఎప్పుడూ రాజీపడలేదని సీఎం అన్నారు. “1999 లో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించినప్పుడు అమెరికా ఆర్థిక ఆంక్షలు విధించింది. అయినా దేశ భద్రతే ముఖ్యమని వాజ్‌పేయి తెగేసి చెప్పారు. నాడు అబ్దుల్ కలాం పర్యవేక్షణలో జరిగిన ఆ పరీక్షలకు ఎన్డీయే పక్షాన మేము పూర్తి మద్దతు ఇచ్చాం” అని తెలిపారు. కార్గిల్ యుద్ధంలో వాజ్‌పేయి, ఆపరేషన్ సింధూర్ ద్వారా మోడీ.. భారత జోలికి వస్తే సహించేది లేదని ప్రపంచానికి చాటిచెప్పారని ప్రశంసించారు.

### ఎన్టీఆర్-వాజ్‌పేయి బంధం

దేశంలో కాంగ్రెస్ వ్యతిరేక విధానాలకు ఆద్యులు ఎన్టీఆర్ వాజ్‌పేయి అని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కుట్రతో కూల్చిన ప్పుడు అండగా నిలిచింది వాజ్‌పేయి, అద్వానీలేనని గుర్తుచేసుకున్నారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఎన్టీఆర్ ఉన్నప్పుడు వాజ్‌పేయి సహకారం మరువలేనిదన్నారు.

### మోడీ సారథ్యంలో విశ్వగురువుగా భారత్

వాజ్‌పేయి చూపిన బాటలోనే నేడు ప్రధాని మోడీ నడుస్తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుంచి 4వ స్థానానికి చేర్చారని సీఎం కొనియాడారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తుందని, ఆ సత్తా మోడీకి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి కూడా మోడీ పూర్తి సహకారం అందిస్తున్నారని, అమరావతి, పోలవరం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి అంశాల్లో కేంద్రం సానుకూలంగా ఉందన్నారు.






### పీపీపీ విధానం - విపక్షాలపై విమర్శలు

సంపద సృష్టికి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానమే సరైనదని, కానీ దీనిపై అవగాహన లేని కొందరు నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని పరోక్షంగా ప్రతిపక్షాలపై మండిపడ్డారు. “మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని మళ్లీ కోలుకునేలా చేశాం. కానీ, కొందరు చిల్లర రాజకీయాలు చేస్తూ, అభివృద్ధిలో భాగస్వాములయ్యే వారిని జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసిన మాకు, వీరి ప్రవర్తన చూస్తే బాధేస్తుంది” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా సంపద, ఆనందం, ఆరోగ్యం అనే లక్ష్యాలతో తమ ప్రయాణం ఆగదని తేల్చిచెప్పారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తిని నింపారని, ఆయన ఏ ఎన్నికలోనూ ఓడిపోని ప్రజా నాయకుడని ప్రశంసించారు. అటల్, ఎన్టీఆర్ స్ఫూర్తితో, మోడీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి నేతలంతా ఒక్కటై ఇంటింటికీ ఈ సందేశాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనివార్య కారణాల వల్ల పాల్గొనలేకపోయారని తెలిపారు.



# వాజ్‌పేయి స్ఫూర్తితో మోడీ పాలన - మాధవ్



మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి ఆహార్యం, రూపం, గొప్ప వ్యక్తిత్వం, అన్నీ ఆదర్శప్రాయమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. 1942లో స్వతంత్ర సేనానిగా ఆయన ప్రయాణం మొదలైందని ప్రస్తావించారు. దేశంలో కొత్త రాజకీయ సాంస్కృతిక చైతన్యం తేవాలని వాజ్‌పేయి పని చేశారని పేర్కొన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీతో కలిసి అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ప్రజల కోసం పోరాటాలు చేసి వాజ్‌పేయి జైలుకు కూడా వెళ్లారని తెలిపారు. పార్లమెంట్‌లో అడుగుపెట్టి తొలి ప్రసంగం లోనే అందరినీ ఆకట్టుకున్నారని చెప్పారు.

### సీఎం చంద్రబాబు కృషితో..

'వాజ్‌పేయి జయంతిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించారు. ఏపీ రాజధాని అమరావతిని ఆదర్శ రాజధానిగా నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అటువంటి అమరావతిలో వాజ్‌పేయ్ తొలి విగ్రహాన్ని ఏర్పాటుచేసే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. 13 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణకు చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లు రావడంతో ఈ కార్యక్రమానికి మరింత వన్నెవచ్చింది. చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్ ఇద్దరూ నాలుగు సార్లు సీఎంగా ఉండటంవిశేషం. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తరలి రావడం ఆనందంగా ఉంది. ఈ విగ్రహ ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా మంత్రి నారాయణ సహకరించారు. చిన్ననాటి నుంచి వాజ్‌పేయిను చూసే అదృష్టం కలిగింది. బీజేపీ అధ్యక్షుడిగా నేడు ఆయన శతజయంతిని నిర్వహించడం ఆనందం కలిగించింది. ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని తెలియజేశాం. ఈ కార్యక్రమా ల గురించి చంద్రబాబుకు చెప్పగానే.. సంతోషం వ్యక్తం చేసి.. పూర్తిగా సహకారం అందించారు. కూటమి పార్టీల నేతలంతా భాగస్వామ్యం కావాలని టెలిఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. వాజ్‌పేయి విగ్రహాల ఆవిష్కరణ, యాత్రలకు సహకారం అందించాలని చెప్పిన సీఎం చంద్రబాబుకు నా ధన్యవాదాలు. అమరావతిలో మేమే ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చంద్రబాబు



ఆరోజే మాకు చెప్పారు' అని చెప్పారు పీవీఎన్ మాధవ్.

## సుపరిపాలన కేంద్రం ఏర్పాటు చేయాలి..

'మేము వాజ్‌పేయి విగ్రహంతో పాటు, స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరగానే సీఎం అంగీ కరించారు. సచివాలయం, అసెంబ్లీకి వెళ్లే ఉద్యో గులు, పాలకులు అందరూ వాజ్‌పేయిను స్మరి స్తూ వెళ్లే విధంగా వెంకటపాలెం కూడలిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేశారు. సుపరిపాల న కేంద్రాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని సీఎంను కోరుతున్నాం. రాజకీయాల్లోకి రావాల న్నా, ప్రజాప్రతినిధి కావాలన్నా.. ఈ కేంద్రం ద్వారా విషయాలు తెలుసుకునే అవకాశం ఉం టుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ విధమైన కేంద్రాలు ఉన్నందున, మన అమరావతిలో ఏర్పాటు చేయా లని విజ్ఞప్తి. ఆనాడు నెహ్రూ కూడా భావి భారత ప్రధానిగా వాజ్‌పేయిను అభివర్ణించారు. ఇంది రా ఎమర్జెన్సీ రోజుల్లో 19 నెలలు జైలులో ఉండి పోరాటం చేశారు. దేశంలో కాంగ్రెసేతర పక్షాల ను ఏకంచేసి అధికారంలోకి తీసుకువచ్చారు. జనతా ప్రయోగం నిష్ప్రయోజనం కావడంతో.. బీజేపీని 1980 ఏప్రిల్ 6న ఏర్పాటు చేశారు. కమలం అంటే.. సింబల్ కాదు.. దాని వెనుక ఎన్నో సిద్ధాంతాలు ఉన్నాయి.. ఒక్కో రేఖ ఒక్కో విధానానికి చిహ్నం. సంస్కృతి ఆధారంగా దేశం నిర్మాణం కావాలని వాజ్‌పేయి తపించారు. దేశం



లో మహాత్మాగాంధీ చెప్పిన విధంగా, అంత్యోద య, సర్వోదయ పేరుతో చిట్టచివరి వ్యక్తికి సంక్షే మ ఫలాలు అందేలా చర్యలు తీసుకున్నారు' అని పీవీఎన్ మాధవ్ తెలిపారు.

## వాజ్‌పేయి విలువలను కాపాడారు...

'విలువలతో కూడిన రాజకీయాలు చేయాలనే ఐదు అంశాలతో ఈ కమలం గుర్తును ఏర్పాటు చేశారు. రెండు సీట్లే వచ్చినా... నిరాశ పడకుం డా వాజ్‌పేయి, అద్వానీ కలిసి అందరినీ కలుపు కుంటూ ముందుకు సాగారు. 1996లో 160 సీట్లతో భాజపా అతిపెద్ద పార్టీగా నిలిచింది. అనేక పార్టీలను కలుపుకుని ప్రధాని అయిన




వాజ్‌పే యి13 రోజుల్లో దిగిపోయారు. 1998లో ప్రధాని గా ఉన్న సమయంలో ఒక్క ఓటుతో పదవిని వదిలి, విలువలను కాపాడారు. 1999 లో పూర్తి స్థాయి ప్రధానిగా దేశం దశ దిశను మార్చారు. అనేక ఆదర్శవంతమైన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలుచేసి చూపించారు. వాజ్ పేయి స్ఫూర్తితో మోడీ అద్భుతమైన పాలన చేస్తు న్నారు. కూటమిపై నమ్మకంతో ప్రజలు అధికా రం కట్టబె ట్టారు. ఆ నమ్మకం నిలబెట్టుకునేలా రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుంది. అటల్ – మోడీ సుపరిపాల యాత్రను డిసెంబరు 11వ తేదీన ధర్మవరంలో ప్రారంభించి, నేడు ముగింపు సభ చేసు కుంటున్నాం. ఎక్కువగా విగ్రహాలు పెట్టకుండా జిల్లాకు ఒక వాజ్‌పేయి విగ్రహం పెట్టి ఆయన స్ఫూర్తిని ప్రజలకు తెలియజేశాం. వాజ్‌పేయి చూపిన ఆదర్శవంతమైన రాజకీయా ల గురించి నేటి తరం, భవిష్యత్ తరాలు తెలు సుకోవాలి. ఆరోజు చైనా మనభూమిని ఆక్రమి స్తే.. అడిగినం దుకు నెహ్రూ ఆ భూమి మనకు ఉపయోగపడ దని చెప్పారు. దీనిపై వాజ్‌పేయి తనదైన శైలిలో గళమెత్తి.. మన దేశంలో ప్రతి భూమి మనదే అంటూ నినదించారు. మన దేశం మీద మనకు గౌరవం, ప్రేమ ఉండాలని చాటి చెప్పారు' అని మాధవ్ పేర్కొన్నారు.

# వాజ్‌పేయి బాటలోనే సంక్షేమ భారత్ - శ్రీనివాస వర్మ



నేడు దేశంలో అమలువుతున్న అనేక సంక్షేమ పథకాలకు బీజం వేసింది మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీశ్రీనివాస వర్మ పేర్కొన్నారు. అటల్-మోడీ సుపరి పాలన యాత్ర ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం 'జలజీవన్ మిషన్' ద్వారా ఇంటింటికీ అందుతున్న మంచినీరు, 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజనల' కింద నిర్మిస్తున్న ఇళ్లు నాడు వాజ్‌పేయి ఆలోచనల ప్రతిరూపాలేనని అన్నారు. ఆ నాడే 'వాంబే కాలనీ'ల ద్వారా పేదలకు ఇళ్లు కట్టించారని, కిసాన్ క్రెడిట్ కార్డులతో రైతులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల కనెక్టివిటీని పెంచడంతో పాటు, నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టింది వాజ్‌పేయేనని చెప్పారు. దేశం కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ధీశాలి వాజ్‌పేయి అని భూపతిరాజు కొనియాడారు. లాహోర్ బస్సుయాత్ర ద్వారా పాకిస్తాన్‌కు స్నేహహస్తం అందించినా, వారు వెన్నుపోటు పొడిచి యుద్ధానికి దిగితే, కార్గిల్‌లో తగిన బుద్ధి చెప్పా రన్నారు. రాజకీయంగా ఇందిరాగాంధీ మరణం తర్వాత భాజపా కేవలం రెండు సీట్లకే పరిమితమైన క్లిష్ట సమయంలో కార్యకర్తలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. "భాజపా పని అయిపోయింది" అని ఎగతాళిచేసిన వారికి కాలమే సమాధానం చెప్పిందని, భవిష్యత్తులో భాజపా అధికారంలోకి వస్తుందన్న వాజ్‌పేయి భరోసా నేడు నిజమైందని, ప్రస్తుతం 21 రాష్ట్రాల్లో భాజపా అధికారంలో ఉందని అన్నారు. దేశంలో సంకీర్ణ రాజకీయాలకు ఆద్యుడు వాజ్‌పేయి అని, నాడు చంద్రబాబు ఎన్డీయే కన్వీనర్‌గా ఉండి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. నేడు అదే స్ఫూర్తితో ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నారని, ఏపీలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌ల సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులలా సాగుతున్నాయని ప్రశంసించారు. ఈ యాత్రకు పూర్తి సహకారం అందించిన సీఎం చంద్ర బాబుకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అజాతశత్రువు వాజ్‌పేయి.. పెమ్మసాని

అటల్-మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో కేంద్ర మంత్రి శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. అమరావతిలో వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేయడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని ఆయన పేర్కొన్నారు. వాజ్‌పేయిని 'అజాతశత్రువు'గా అభివర్ణించిన పెమ్మసాని, అధికారం ఉన్నప్పటికీ ఏనాడూ అహంకారం చూపని గొప్ప వ్యక్తిత్వమని కొనియాడారు. ఎమర్జెన్సీ సమయంలో 19 నెలల పాటు జైలు శిక్ష అనుభవించినా, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడారన్నారు. అణుపరీక్షలతో దేశ సత్తాను ప్రపంచానికి చాటారని, కార్గిల్ యుద్ధం ద్వారా పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పి, శత్రుదేశాలు భారత్ వైపు చూడాలంటేనే భయపడేలా చేశారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దార్శనికతను ఆనాడే గుర్తించిన వ్యక్తి వాజ్‌పేయి అని పెమ్మసాని తెలిపారు. చంద్రబాబు సారథ్యంలో కమిటీ వేసి టెలికం రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఎంపిక వెనుక చంద్రబాబు పాత్ర కీలకమని, మంచి సలహాలను వాజ్‌పేయి ఎప్పుడూ స్వీకరించేవారని చెప్పారు. 29 పార్టీలను ఏకం చేసి ప్రభుత్వాన్ని నడిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. క్రికెట్ ఆడేటప్పుడు కూడా ఆటతో పాటు ఎదుటివారి మనసు గెలవాలని సూచించేవారని, స్వార్థ రాజకీయాలు చేసేవారు పతనమవుతారని,




వాజ్‌పేయి వంటి దేశభక్తులే మనకు ఆదర్శమని మంత్రి స్పష్టం చేశారు.

# అవినీతి మరక అంటని మహోన్నతుడు- సత్యకుమార్



భారతదేశ రాజకీయ యవనికపై తనదైన ముద్ర వేసి, అభివృద్ధికి కొత్త నిర్వచనం చెప్పిన మహోన్నత నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. వాజ్‌పేయి సేవలను, ప్రస్తుత ఎన్‌డిఏ కూటమి పాలనను వివరిస్తూ ప్రజలకు దిశానిర్దేశం చేశారు.

వాజ్‌పేయి వ్యక్తిత్వాన్ని వర్ణిస్తూ.. ఇలా ప్రసంగించారు. ఒక సామాన్య స్థాయి నుంచి అసామాన్య స్థాయికి ఎదిగిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం. మూడు దశాబ్దాలకు పైగా పార్లమెంటేరియన్‌గా, మూడుసార్లు దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించినా, ఆయనపై ఒక్క అవినీతి మరక కూడా లేకపోవడం ఆయన నిష్కలంక దేశభక్తికి నిదర్శనం .ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, పాలనను ప్రజల ముంగిట నిలిపే విప్లవాన్ని వాజ్‌పేయి తీసుకొచ్చారు. దేశంలో మౌలిక వసతుల కల్పనకు వాజ్‌పేయి వేసిన బాటలే నేటి ప్రగతికి పునాదులు. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు, దేశనలుమూలలనూ కలిపేలా రహదారుల నిర్మాణం (స్వర్ణ చతుర్భుజి), డిజిటల్, ఐటీ, పోర్టులు మరియు విమానాశ్రయాల అభివృద్ధిలో వాజ్‌పేయి దూరదృష్టి దాగి ఉంది. అన్నదాతకు అండగా ఉండేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులు, పంటల




బీమా పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా, 'సర్వశిక్షా అభియాన్' ద్వారా విద్యారంగంలో వెలుగులు నింపారు. ఆయన శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బస్సు యాత్రలు, విగ్రహావిష్కరణల ద్వారా ఆ మహనీయుడిని స్మరించుకోవడం మన బాధ్యత. వాజ్‌పేయి చూపిన బాటలోనే నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుస్తున్నారు.



నాడు వాజ్‌పేయి ప్రారంభించిన జాతీయ రహదారుల నిర్మాణం నేడు 68 వేల కిలోమీటర్లకు విస్తరించింది. కేవలం ఢిల్లీకే పరిమితమైన ఎయిమ్స్‌ను వాజ్‌పేయి 7 రాష్ట్రాలకు విస్తరిస్తే, నేడు మోదీ నాయకత్వంలో మరో 21 రాష్ట్రాల్లో నిర్మిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుంచి 4వ స్థానానికి తీసుకువచ్చిన ఘనత మోదీదే. త్వరలోనే అగ్రస్థానానికి చేరుకుంటాం.

గతంలో వాజ్‌పేయి-చంద్రబాబు జోడితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో మోదీ-చంద్రబాబు జోడి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోంది. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు కూడా జోరుగా సాగుతున్నాయి.

ముఖ్యంగా సమాజంలో కీలక భూమిక పోషిస్తున్న మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు ఎన్‌డిఏ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది 'వికసిత భారత్'గా అవతరించాలంటే స్థిరమైన పాలన అవసరం. ఈ లక్ష్య సాధన కోసం రాబోయే 15 నుండి 20 ఏళ్ల పాటు ఎన్‌డిఏ కూటమి పాలనకు ప్రజలు తమ ఆశీస్సులు అందించాలి.

# వాడవాడలా వాజ్‌పేయికి జననీరాజనం



రామనారాయణ, కొలుసు పార్థసారధి, బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధనరెడ్డి, సవిత, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొని అటల్ జీ సేవలను కొనియాడారు. జనసంఘ్ స్థాపన నుండి భాజపా అధ్యక్షుడిగా, దేశ ప్రధానిగా వాజ్‌పేయి సాగించిన ప్రస్థానాన్ని, ఆయన పటిష్ట రక్షణ విధానాలను, ఆర్థిక సంస్కరణలను వారు ప్రజలకు వివరించారు.

### అటల్ పునాదిపై మోడీ సౌధం

ఈ యాత్రలో ప్రసంగించిన వక్తలందరూ ఒక ప్రధాన అంశాన్ని బలంగా వినిపించారు. "భార

## ఆంధ్రప్రదేశ్‌లో సుపరిపాలన యాత్ర ప్రభంజనం

అటల్ జీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఆధ్వర్యంలో డిసెంబరు 11 నుండి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'వాజ్‌పేయి – మోడీ సుపరిపాలన యాత్ర'ను నిర్వహించారు. ఈ యాత్ర కేవలం ప్రచారానికి పరిమితం కాకుండా, అటల్ జీ స్ఫూర్తిని, మోడీ గారి అభివృద్ధిని ప్రజలకు వివరించే వేదికగా నిలిచింది. ఈ యాత్రలో భాగంగా రాష్ట్రంలోని వివిధ పార్లమెంటు నియోజకవర్గాల కూడళ్లలో అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరయ్యారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బండి సంజయ్ కుమార్, రాష్ట్రమంత్రులు సత్య కుమార్ యాదవ్, పయ్యావుల్ కేశవ్, నారా లోకేష్, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, ఎండి ఫరూక్, అనగాని సత్యప్రసాద్, ఆనం



నాగోతు రమేష్ నాయుడు, కన్వీనర్, అటల్ మోడీ సుపరిపాలన యాత్ర. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారతీయ జనతా పార్టీ

**భారతదేశ రాజకీయ యవనికపై తనదైన ముద్ర వేసిన అరుదైన రాజనీతిజ్ఞుడు, 'అజాత శత్రువు' భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన 'అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర' రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో అటల్ జీ ఆశయాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా సాగిన ఈ యాత్రలో పాల్గొన్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు అటల్‌జీ పాలనాదక్షత, సుపరిపాన, సేవా తత్పరతను కీర్తించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఒక స్పష్టమైన అవగాహనను కల్పించారు. తమ ప్రాంతాలకు ఈ యాత్ర చేరుకున్నప్పుడు ప్రజలు రాష్ట్రంలోనూ, దేశంలోనూ జరుగుతున్న అభివృద్ధి, పెరిగిన జీవన ప్రమాణాలు, సుపరిపాలన ఆవశ్యకతపై విస్తృతంగా చర్చించుకోవడం విశేషం. అటల్‌జీ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో జన్మించగా, ఇప్పటి ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ యాత్రను ప్రారంభించారు. యాత్ర ముగింపు అమరావతిలో జరిగిన 12 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ, బహిరంగసభ కార్యక్రమానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి సుదీర్ఘకాలం మధ్యప్రదేశ్‌ను పాలించిన శ్రీ శివరాజ్‌సింగ్ చౌహాన్, వాజ్‌పేయి స్నేహితులు, గొప్ప అనుబంధం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమిలోని ఇతర ముఖ్య నేతలు ఈ సభలో పాల్గొననుండడం విశేషం.**

డీతదేశ ప్రగతికి అటల్ బిహారీ వాజ్‌పేయి బలమైన పునాది వేస్తే, ఆ పునాదిపై ప్రధాని నరేంద్ర మోడీ ఆత్మనిర్భర్ భారత్' అనే మహోన్నత సౌధాన్ని నిర్మిస్తున్నారు". వాజ్‌పేయి నాడు నాటిన అభివృద్ధి విత్తనం నేడు మోడీ రూపంలో వటవృక్షమై దేశానికి నీడనిస్తోందని నాయకులు అభివర్ణించారు. నాడు వాజ్‌పేయి ప్రారంభించిన సంస్కరణలు, నేడు మోడీ హయాంలో సాంకేతికత, సంస్కృతి, సంక్షేమం అనే మూడు స్తంభాల పై నిలబడి భారత్‌ను విశ్వగురు స్థానానికి తీసుకువెళుతున్నాయి. మోడీ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు పేదలకు ఏ విధంగా మేలు చేస్తున్నాయో, అవినీతి రహితపాలన ఎలా సాధ్యమవుతోందో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించారు.

## రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం సహకారం

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఈ సుపరిపాలన యాత్రకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయికి, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి మధ్య ఉన్న సాన్నిహిత్యం, ఆనాడు రాష్ట్రానికి జరిగిన మేలును నాయకులు గుర్తుచేశారు. ఇప్పుడు అదే తరహాలో నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని 'డబుల్ ఇంజిన్ సర్కార్' రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తోందని పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, కొత్త పోర్టుల నిర్మాణం, పారిశ్రామిక కారిడార్లు, సెమీకండక్టర్ పరిశ్రమల స్థాపన, తిరుపతిలో ఐఐటీ, ఐజర్ వంటి జాతీయ విద్యాసంస్థల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని యాత్రలో ప్రముఖంగా ప్రస్తావించారు. మోడీ –బాబుల పాలన ఆయుష్మాన్‌భారత్ పథకంలా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని కితాబిచ్చారు.

## కూటమి ఐక్యత - సంకీర్ణ ధర్మం

ఈ యాత్ర రాజకీయంగా కూటమి ఐక్యతను చాటిచెప్పింది. భిన్న సిద్ధాంతాలు కలిగిన పార్టీలను కలుపుకుపోవడంలో వాజ్‌పేయి చూపిన 'సంకీర్ణ ధర్మం' నేడు ఏపీలోని కూటమి ప్రభుత్వంలో కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమిని విచ్ఛిన్నం చేయడానికి అనేకప్రయత్నాలు చేసినప్పటికీ, భాజపా, టీడీపీ, జనసేన నాయకులు ఎంతో పరిణతితో, సంయమనంతో వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ముందుకు సాగుతున్నారు. అమరావతి నుండి అనంతపురం వరకు, శ్రీకాకుళం నుండి సీమ వరకు అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయి. రహదారులు, రైల్వేలు, విమానయానం, మత్స్యసంపద, పశుసంపద, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో కేంద్ర సహకారాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలమవుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు ఒకే వేదికపైకి వచ్చి వాజ్‌పేయిని స్మరించుకోవడం, మోడీపాలనను సమర్థించడం వారి మధ్య ఉన్న బలమైన బంధానికి నిదర్శనం.



## నైతిక రాజకీయాలకు నిలువుటద్దం

వాజ్‌పేయి వ్యక్తిత్వం నేటి యువతకు ఆదర్శప్రాయం. 1999లో కేవలం ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వచ్చినప్పుడు, అనైతిక మార్గాల్లో ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఆయన నిరాకరించారు. అధికారం కంటే నైతిక విలువలే ముఖ్యమని చాటిచెబుతూ రాజీనామా చేసిన ఆదర్శమూర్తి ఆయన. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా ప్రపంచానికి భారత్ సత్తాను చాటడంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు అమోఘం. అందుకే కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని (డిసెంబర్ 25) 'సుపరిపాలన దినోత్సవం' గా ప్రకటించి, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది.

## నా కృతజ్ఞతలు

**బస్సు యాత్ర కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. వారి శ్రమ ఫలించింది. యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. లక్షలాదిగా జనం పాల్గొని వాజ్‌పేయి గారి సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భం గా నా సహచరులైన వార్ రూమ్ ఇంఛార్జి కిలారిదిలీప్, సభ్యులు బిట్రాశివనారాయణ, యామిని శర్మ, ముప్పల వెంకట సుబ్బయ్య, పోతిన కంఠేశ్వరరావు, 1. రూట్ - ప్లానింగ్ కమిటీ సన్నారెడ్డి ధయాకర్ రెడ్డి కేతినేని సురేంద్ర మోహన్ 2. ప్రచారం - ఫ్లెక్సీలు కమిటీ డా. అశోక్ రాజు సంది రెడ్డి శ్రీనివాస్, రొంగల గోపి శ్రీనివాస్ 3. స్టేజ్ మెయింటెనెన్స్ కమిటీ విట్ట రమేశ్ 4. ఎన్డీఏ కో ఆర్డినేషన్ (ఉత్తరాంధ్ర నుండి గోదావరి జోన్ వరకు) వల్లూరి జయప్రకాశ్ 5. ఎన్డీఏ కో ఆర్డినేషన్ (కోస్తా ఆంధ్ర నుండి రాయలసీమ జోన్ వరకు) పాతూరి నాగభూషణం 6. పూర్వ సిద్ధత (ప్రీవియస్ ప్రేపరషన్) కమిటీ సురేశ్ పనతాల బొమ్ములదత్తు, కోడూరి లక్ష్మీనారాయణ, అకుల శ్రీధర్ 7. ఫైనాన్స్ కమిటీ కందుకూరి సత్యనారాయణ, 8. ట్రాన్స్పోర్ట్ కమిటీ అకుల శ్రీధర్ వినయ్, 9. గెస్ట్స్ కో ఆర్డినేషన్ కమిటీ కిలారి దిలీప్, శరణాల మాలతి రాణి దీపిక అరుగుమల్లా 10. పాంప్లెట్స్ - ప్రింట్స్ కమిటీ మట్ట ప్రసాద్, కె. రఘు వంశీ, 11. మీడియా / సోషల్ మీడియా కమిటీ కేశవ్ కాంత్, మిట్ట వంశీ కృష్ణ 12. ఎగ్జిబిషన్ ఇన్-చార్జ్ మట్ట ప్రసాద్ సాలగ్రామ లక్ష్మీ ప్రసన్నలకు నా కృతజ్ఞతలు.**

# వాజ్‌పేయి జీవితాన్ని ప్రేరణగా తీసుకోవాలి

## భాజపా రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం



వాజ్‌పేయి జీవితాన్ని ప్రేరణగా తీసుకుని కార్యకర్తలు, నాయకులు, నేటి యువత నడుచుకోవాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదినం పురస్కరించుకుని డిసెంబరు 24 రాత్రి భాజపా రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాధవ్ వాజ్‌పేయి, కేంద్ర మంత్రి శ్రీశ్రీనివాసవర్మ , పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీమధుకర్‌జీ, రాష్ట్ర ప్రధాన కార్యలయ ఇన్‌ఛార్జి శ్రీ శ్రీనివాసరాజు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల, దీపారాధనచేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాధవ్ వాజ్‌పేయి గొప్పతనాన్ని ప్రశంసిస్తూ ఆయన జీవిత విశేషాలను గుర్తుచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి భారత రాజకీయాల్లో అపూర్వమైన వ్యక్తిత్వం కలిగిన మహానేత. ఆయన వ్యక్తిత్వంలో వినయం, సహనం, సమన్వయం స్పష్టంగా కనిపించేవి. విభిన్న రాజకీయ అభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రత్యర్థులకూ గౌరవం ఇచ్చే నాయకుడిగా వాజ్‌పేయి గుర్తింపు పొందారు. ఆయన మాటల్లో కవిత్వం, భావోద్వేగం, దేశభక్తి సమపాళ్లలో ఉండేవి. సభలో మాట్లాడినప్పుడు ఆయన వాక్చాతుర్యం ప్రజలను ఆకట్టుకునేది. నిజాయితీ విషయంలో వాజ్‌పేయి ఒక ప్రమాణంగా నిలిచారు. రాజకీయాల్లో ఉన్నప్పటికీ వ్యక్తిగత జీవితం నిర్మలంగా ఉండేది. అధికారాన్ని స్వలాభానికి వినియోగించకుండా, ప్రజాసేవే ధ్యేయంగా కొనసాగారు. అవినీతి ఆరోపణల నీడ కూడా ఆయనపై పడకపోవడం ఆయన నైతిక విలువలకు నిదర్శనం. మాట ఇచ్చినపుడు దానిని నిలబెట్టుకునే గుణం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టింది. రాజనీతిలో వాజ్‌పేయి సమన్వయ దృక్పథాన్ని అవలంబించారు. కఠినమైన సిద్ధాంతాలకు పరిమితం కాకుండా, దేశహితం కోసం ప్రత్యర్థి పార్టీలతో కూడ కలిసి పనిచేశారు. జాతీయ ప్రయోజనాల విషయంలో రాజకీయ భేదాలను పక్కనపెట్టి నిర్ణయాలు తీసుకోవడం ఆయన రాజనీతికి ముఖ్య లక్షణం. విదేశాంగ విధానం లోనూ ఆయన శాంతి, సంభాషణల మార్గాన్నే ప్రోత్సహించారు. సుపరిపాలన విషయంలో వాజ్‌పేయి ప్రభుత్వం ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చింది. రహదారులు, సమాచార వ్యవస్థ, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. “స్వర్ణ చతుర్భుజం” వంటి ప్రాజెక్టులు దేశ ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది వేశాయి. పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత నిర్ణయాలు ఆయన లక్ష్యంగా ఉండేవి.సంస్కరణల విషయంలో వాజ్‌పేయి ఆర్థిక స్వేచ్ఛ, ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. ఆర్థిక సంస్కరణలను సామాజిక సమతుల్యతతో ముందుకు తీసుకెళ్లారు. అభివృద్ధి అంటే కేవలం సంఖ్యలు కాదు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల అని ఆయన నమ్మకం. అందుకే వాజ్‌పేయి భారతదేశాన్ని స్థిరత్వం, ఆశావాదం వైపు నడిపించిన నాయకుడిగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పదాధికారులు, రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి బిఎల్ఎన్ పవన్, నాయకులు, కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాజ్‌పేయి జయంతి




మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నిర్మించిన 'రాష్ట్ర ప్రేరణా స్థల్'ను ప్రధాని శ్రీ నరేం ద్రమోడీ ప్రారంభించారు. ఈ ప్రాంగణంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయా ళ్ ఉపాధ్యా యల 65 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాలను ప్రతిష్ఠించా రు. తామర పువ్వు ఆకారంలో 98,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక డిజిటల్ మ్యూజియాన్ని నిర్మించారు. ఇది భారతదేశ ప్రగతి ని, మహనీయు ల జీవిత విశేషాలను ప్రదర్శిస్తుంది. ఈ సందర్భంగా శ్రీమోడీ మాట్లాడు తూ గతంలో దేశాభివృద్ధిని కేవలం ఒకే కుటుంబా నికి ఆపాదించే ధోరణి ఉండేదని, తమ ప్రభుత్వం ఆ పాత పద్ధతిని మార్చిందని విమర్శించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులకు తగిన గౌరవం కల్పిస్తు న్నామని చెప్పారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయమైన 'అంత్యో దయ' ప్రాతిపదికన తమప్రభుత్వం పనిచేస్తోందని తెలి పారు. ఆర్టికల్ 370 రద్దు ద్వారా జమ్మూ కాశ్మీర్‌లో పూర్తి రాజ్యాంగ అమలు, డిజిటల్ ఇండి యా, గ్రామీణ రోడ్ల అనుసంధా నత వంటివి వాజ్‌పేయి వేసిన పునా దుల వల్లే సాధ్యమయ్యాయని కొనియాడారు.

యూపీ నేడు 'ఎక్స్‌ప్రెస్‌వేల రాష్ట్రం'గా మారిందని, మొబైల్ ఫోన్ల తయా రీ లో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ప్రధాని ప్రశంసించారు. రక్షణ కారిడార్ ద్వారా లక్నోలో బ్రహ్మో స్ క్షిపణులు తయారవుతుండ టం గర్వకారణమన్నారు. 2014కు ముందు 25 కోట్లుగా ఉన్న సామా జిక భద్రత లబ్ధిదారుల సంఖ్య నేడు 95 కోట్లకు చేరిందని మోడీ వివ రించారు. ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్, బీమా పథకాలు పేదలకు రక్షణ కవచంలా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ ప్రాంగ ణం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదు, 'వికసిత భారత్' కల సాకారం కావడా నికి యువతకు స్ఫూర్తినిచ్చే శక్తి కేంద్రమని ప్రధాని ఆకాంక్షించారు.



# జననేత అటల్ బిహారీ వాజ్‌పేయి



## మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీమోహన్‌యాదవ్

- దేశానికి తొలి భాజపా ప్రధానిగా పనిచేసిన వాజ్‌పేయి
- దేశ అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు
- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా 27 పార్టీలను ఏకంచేసి నడిపిన ఘనుడు
- వాజ్‌పేయి స్వాతంత్ర్య సమర యోధుడు
- సంకీర్ణ ధర్మా నికి ఆయన నిలువుటద్దం
- అన్నివర్గాలకు న్యాయం చేశారు.
- రహదారుల విస్తరణకు ఆద్యుడు

ప్రపంచం మెచ్చిన జన నేత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీమోహన్‌యాదవ్ కొనియాడారు. మాజీ ప్రధాని, భారతరత్న శ్రీఅటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 'సుపరిపాలనయాత్రను నిర్వహిస్తోంది. యాత్ర ప్రారంభం సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కాలేజ్ సర్కిల్లో ఏర్పాటు చేసిన వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీసత్య కుమార్ యాదవ్, కూటమి నాయకులతో కలిసి



మధ్యప్రదేశ్ సిఎం ఆవిష్కరించారు. అనంతరం అటల్–మోదీ సుపరిపాలన బస్సు యాత్రను ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 2087 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎంమోహన్‌యాదవ్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత, రాజకీయ దురంధరుడు స్నేహశీలి అటల్ బిహారీ వాజ్‌పాయ్‌ది ఎత్తైన హిమాలయాల వంటి మనస్తత్వమని ప్రశంసించారు. దేశానికి తొలి భాజపా ప్రధానిగా పనిచేసిన వాజ్‌పేయి దేశ అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారన్నారు. ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే నేడు దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాయన్నారు. దేశంలో బీజేపీని అధికారంలోకి తేవడానికి ఎల్‌కే అద్వాణితో కలిసి ఎంతో కృషిచేశారన్నారు. భారత్‌ను కాంగ్రెస్‌రహిత దేశంగా మార్చాలన్నదే వాజ్‌పేయి సంకల్పమన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా 27 పార్టీలను ఏకంచేసి నడిపిన ఘనత వాజ్‌పేయిదే నని, ఆ మహనీయుడు పుట్టిన గడ్డపై సీఎంగా ఉండడం గర్వంగా ఉందని అన్నారు. వాజ్‌పేయి, చంద్రబాబుకు మంచి స్నేహబంధం ఉండేదని గుర్తు చేశారు. పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి ప్రపంచానికి





**సుపరిపాలన యాత్ర ధర్మవరం**



భారత అణు సామర్థ్యం గురించిన తెలియజేసిన నాయకుడు వాజ్‌పేయిగా గుర్తుచేశారు. జాతీయ రహదారులకు గ్రామీణ రహదారులను అనుసంధానం చేసిన దార్శనికుడని కొనియాడారు. గతంలో లాగా ఇప్పుడు ఎన్డీఏ కూటమిలో టిడిపి భాగస్వామిగా ఉందని ముమ్ముందు కూడా ఇదే పరంపర పవన్‌తో కలిసి కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వాజ్ పాయ్ శత జయంతోత్సవాలు ఆంధ్రాలో పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో కొన సాగుతుండడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఐటీ ఏఐ టెక్నాలజీ తోపాటు అభివృద్ధి



సంక్షేమంలో పరుగులు తీస్తోందని ఆయన కితాబిచ్చారు. చంద్రబాబుకు మోదీ సహాయం మంచిపాలన కొనసాగుతోందన్నారు. తనకు ప్రధాని మోడీ మధ్యప్రదేశ్‌కు సీఎంగా అవకాశం ఇవ్వగా ఆంధ్రాలో సత్యకుమార్ యాదవ్ కు మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. ఇక్కడ పరిస్థితులబట్టి చూస్తుంటే మధ్య ప్రదేశ్లో ఉన్నానన్న భావన ఇక్కడ కల్పిస్తోందన్నారు.



### వాజ్‌పేయి ఒక శక్తి, ఒక స్ఫూర్తి : పి.వి.ఎన్ మాధవ్

వాజ్‌పేయి కేవలం మాజీ ప్రధాని మాత్రమే కాదని, ఆయన ఒకగొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఒక సాధారణ ఉపాధ్యాయుడి కుమారుడిగా జన్మించి, తనకృషితో ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం అన్నారు. కాశ్మీర్ సమస్యపై పోరాడి జైలుకు వెళ్లారని, అనేక ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సమైక్యతా స్ఫూర్తికి నిలువుటద్దమని, కాంగ్రెసేతర పక్షాల తరపున పూర్తికాలం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి నేత వాజ్‌పేయి అని మాధవ్ పేర్కొన్నారు. 1996లో 13 రోజులు, ఆ తర్వాత 13 నెలలు, అనంతరం ఏకంగా 27 పార్టీలను కలుపుకుని ప్రభుత్వాన్ని నడిపించి, సంకీర్ణ ధర్మానికి ఆయన నిలువుటద్దంగా నిలిచారని ప్రశంసించారు. ఆయన వ్యక్తిత్వానికి ఆకర్షితులై నాడు అనేక పార్టీలు ఎన్డీయేలో చేరాయన్నారు. వాజ్‌పేయి హయాంలో జరిగిన అభివృద్ధిని మాధవ్ ఈ సందర్భంగా వివరించారు. గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా పల్లెలకు రోడ్ల సౌకర్యం కల్పించారన్నారు. అలాగే స్వర్ణ చతుర్భుజి ద్వారా దేశంలోని నలుమూలలనూ అనుసంధానించార నిగుర్తుచేశారు. నేడు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోన్ ఉందంటే దానికి ఆద్యుడు వాజ్‌పేయి అని ప్రశంసించారు. పొగ గొట్టాల బాధ లేకుండా మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందించారని తెలిపారు. రైతు సంక్షేమం: కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులను ఆదుకుని ఆత్మహత్యలను నివారించారన్నారు.




### పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా దేశ శక్తినిచాటారు.

పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా ప్రపంచ దేశాలకు భారతదేశ శక్తిని చాటిచెప్పారని వివరించారు. వాజ్‌పేయిస్ఫూర్తితో నేడు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు (టీడీపీ), పవన్ కళ్యాణ్ (జనసేన), బీజేపీ కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని తెలిపారు. సుపరిపాలన యాత్ర విషయం చెప్పగానే సీఎం చంద్రబాబు ఎంతో ఆనందిస్తూ కూటమి భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారని మాధవ్ తెలిపారు. ఈ సభలో మూడు పార్టీల నేతలు పాల్గొనడం శుభపరిణామం అన్నారు. వాజ్‌పేయి సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర రాజధాని అమరావతిలో 'వాజ్‌పే




యి స్మృతి వనం' నిర్మించబోతున్నట్లు పి.వి.ఎన్ మాధవ్ ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వాజ్‌పేయి జయంతిని 'సుపరిపాలన దివస్'గా జరుపుకుంటున్నామని తెలిపారు. ధర్మవరం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర అనంతపురం, కర్నూలు, మచిలీపట్నం, శ్రీకాకుళం, ఏలూరు మీదుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సాగుతుంది. ఎండను సైతంలెక్కచేయకుండా ఉదయం నుంచి ఓపికగా వేచిఉన్న ప్రజలకు, కార్యకర్తలకు మాధవ్ ధన్యవాదాలు తెలిపా రు. కూటమి పాలనలో ఏపీ అన్నివిధాలా అభి వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### వాజపేయితోనే కనెక్టివిటీ విప్లవం: సత్యకుమార్

దేశంలో మొట్టమొదట కనెక్టివిటీ విప్లవాన్ని తీసుకువచ్చిన నాయకుడు వాజపేయి అని మంత్రి సత్యకుమార్ అన్నారు. దేశంలోగ్రామీణ రోడ్లను జాతీయ రహదారులకు అనుసంధానం చేస్తూ, రూ. 60 వేల కోట్లతో 8 లక్షల కిలోమీటర్ల రహదారుల విస్తరణకు ఆద్యుడు వాజ్‌పేయి. స్వర్ణ చతుర్భుజితో జాతీయ రహదారులు నిర్మించారు. 5 వేల కి.మీ. నాడు వాజ్‌పేయి ప్రారంభించిన ఈ పథకాన్ని నేడు లక్ష 20 వేల కి.మీ.లకు మోదీ విస్తరించారు. ఇందుకు రూ.1.11 లక్షల కోట్లతో గతిశక్తి పథకం ద్వారా నిధులు



కేటాయించారు. ఆయన పాలనను ఆద ర్శంగా




తీసుకుని నదుల అనుసంధానం, పారి శ్రామిక ప్రగతికి పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రంలో తొలి విగ్రహాన్ని ధర్మవరంలో ఆవిష్కరించామని సత్యకమార్ అన్నారు.

### వాజ్‌పేయి వద్ద పని చేశా

నేను 1996లో వాజ్‌పేయి వద్ద పనిచేశా. ఆ అనుభవమే ఈ రోజు ధర్మవరం ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించింది. ఎన్నికలలో ధర్మవరం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ వస్తున్నా. చేనేత మెగా క్లస్టర్, క్రీడాహబ్, ఉద్యోగ ఉపాధి కల్పనకు బాటలు వేస్తున్నా. ధర్మవరంలో అరాచక పాలనకు చెక్ పెట్టా. ప్రజాభివృద్ధే నా ధ్యేయం.

### ఏపీలోనే ఎక్కువ అభివృద్ధి : ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే

మాజీ ప్రధాని వాజ్‌పేయి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటుపడ్డారు. పలు పథకాలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఆయన బాటలోనే ప్రధాని మోడీ జీఎస్టీ తగ్గించారు. భాజపా పాలిత ప్రాంతాలకంటే ఏపీలోనే ఎక్కువ అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్రంలోనూ కూటమి పాలన మంచి పాలన అందిస్తుంది. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతి రెడ్డి నా బంధువే. అయితే ఆయన ధర్మవరంలో మార్నింగ్ వాక్ పేరుతో ఖాళీస్థలాలను కబ్జా చేశారు. కాని ఇక్కడి ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకుని దాచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నో కార్యక్రమాలకు వాజ్‌పేయి స్ఫూర్తి.





## వాజ్‌పేయి స్ఫూర్తి తెలియజేయాలి. ఎంఎస్‌రాజు, ఎమ్మెల్యే

నేటి తరానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి స్ఫూర్తి తెలియజేయాలి. దేశంలో ఏ రహదారిని చూసినా వాజ్‌పేయి కనిపిస్తారు. దేశం నుంచి పాకిస్థాన్‌కు తొలుత బస్సు నడిపిన ప్రధాని కూడా వాజ్‌పేయి. స్నేహంగా వస్తే సంధి మార్గం. తేడాగా వస్తే సమరమే అని ప్రపంచ దేశాలకు సంకేతాన్ని ఇచ్చిన నాయకుడు ఆయన. నేటి యువతకు ఆయన సేవా తత్పరత, త్యాగం తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి వాజ్‌పేయి ఎంతో సహకారం అందించారు.

## పాకిస్థాన్ కి ధైర్యంగా అడుగు.. పరిటాల శ్రీరామ్, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్

దాయాది దేశం పాకిస్థాన్లో ధైర్యంగా పర్యటించిన దమ్మున్న నాయకుడు మాజీ ప్రధాని వాజ్‌పేయి. ఎంతో ముందుచూపుతో దేశంలో నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాలలో సీసీరోడ్లు, తారు రోడ్లను వాజ్‌పేయి హయాంలోనే ఎక్కువగా నిర్మించారు. రాజకీయాలకు వన్నెతెచ్చిన వాజ్‌పేయి నా లాంటి ఎంతో మంది యువతకు ఆదర్శం. వాజ్‌పేయి విగ్రహాల ఏర్పాటుకు మావంతు సహకారం అందిస్తాం.




## వాజ్‌పేయి సేవలు మరువలేనివి. : పల్లె సింధూరారెడ్డి, ఎమ్మెల్యే

దేశసమైక్యత కోసం మాజీ ప్రధాని వాజ్‌పేయి ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేశారు. ఆయన చేసిన సేవలు మరువలేనివి. భారత్‌ను అభివృద్ధి చేయడానికి ముందు చూపుతో పలు కార్యక్రమాలు అమలుచేశారు. దివంగత ప్రధాని వాజ్‌పేయి బాటలోనే మోడీ పయనిస్తూ దేశాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారు. ప్రపంచం యావత్తు భారత దేశం వైపు చూసేలా ఎన్డీఏ పాలన సాగుతోంది.

## అవినీతి పాలనపై అలుపులేని పోరాటం : చిలకం మధుసూదన్ రెడ్డి, జనసేన రాష్ట్రప్రధాన కార్యదర్శి

కాంగ్రెస్ అవినీతి పాలనపై అలుపులేని పోరాటం చేసిన మహనీయుడు మాజీ ప్రధానివాజ్‌పేయి ఆంధ్రాలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సయన్వమంతో ఐటీ, ఏఐ టెక్నలజీ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. కార్యక్రమంలో భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, భాజపా రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే పార్థ–సారథి, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మైనార్టా మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, చిలకం మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ముంగిట భారతీయ జనతా పార్టీ

భారతీయ జనతా పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవడమే కాకుండా, ప్రజలతో మమేకమయ్యేందుకు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను వారికి అందించే లక్ష్యంతో పార్టీ అధిష్టానం నాలుగు కీలక కార్యక్రమాలకు రూపకల్ప న చేసింది. 'జనతా వారధి', 'చేరువ', 'మనవూరు – మనజెండా', 'మనసులోమాట' (మన్ కీ బాత్) పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు జనవరి నెలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ, ప్రతిబస్తీలోనూ కోలాహలంగా సాగనున్నాయి. ఇందు కోసం ఇప్పటికే అన్నిజిల్లా, మండల కమిటీలను పార్టీ సన్నద్ధం చేసింది. ఈ నాలుగు కార్యక్రమాల సమగ్ర స్వరూపం, వాటి లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

### 1. జనతా వారధి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలవా లన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. జిల్లా, అసెంబ్లీ, మండల స్థాయిలో ఏర్పాటయ్యే భాజపా కమిటీలకు ప్రజలు తాము ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు, స్థానిక ఇబ్బందులను ఫిర్యాదుచేస్తే వారు వాటిని స్థానిక అధికార యంత్రాంగానికి నివేదిస్తారు. తద్వారా సమస్యలు పరిష్కారం కాగలవు. ఈ కార్యక్రమం ఇప్పటికే రాష్ట్రస్థాయిలో భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. జనతా వారధి పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ప్రతినిధులు పాల్గొని బాధితులు ఇచ్చిన పలు అర్జీలను సంబంధిత యంత్రాంగానికి పంపగా ఎక్కువ శాతం పరిష్కారమయ్యాయి. ఇప్పుడు ఇదే కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహిస్తోంది.

### 2. చేరువ: సంక్షేమ పథకాల సారథి

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు అర్హులైన పేద లకు అందేలా చూడటమే 'చేరువ' కార్యక్రమ లక్ష్యం. దీనికోసం 'కామన్ సర్వీస్ సెంటర్' తరహాలో ఒకవ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. చాలా మంది నిరక్షరాస్యులకు లేదా గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండటం లేదు. అటువంటి వారికి ఈ పథకాలను 'చేరువ'చేయడం దీని ఉద్దేశం. ఉదా హరణకు ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన వంటి పథకాలకు అర్హులె వరు? దరఖాస్తు ఎలా చేసుకోవాలి? వంటి విష యాల్లో పార్టీకార్యకర్తలు ప్రజలకు సహకరిస్తారు. ఇది కేవలం ప్రచారం మాత్రమే కాదు, లబ్దిదారు లకు మేలు చేకూర్చే సేవా కార్యక్రమం.




### 3. మనవూరు - మనజెండా:

పార్టీ సిద్ధాంతాన్ని,ఉనికిని చాటిచెప్పేదే 'మనవూరు – మనజెండా' కార్యక్రమం. ప్రతి గ్రామం లోనూ, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోనూ భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించడం దీని ప్రధానాంశం. గ్రామ గ్రామాన పార్టీ జెండా రెపరె పలాడటం ద్వారా కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపడం, అలాగే పార్టీ పట్టును సాధించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఇది కేవలం జెండా ఎగురవేయడమే కాదు, ఆ గ్రామంలో పార్టీ కి ఒక బలమైన కమిటీ ఉందని, ప్రజలకోసం పనిచేసే సైన్యం ఉందని చెప్పడానికి ఒక సంకేతం.

### 4. మనసులో మాట (మన్ కీ బాత్)

ప్రధాని నరేంద్రమోడీ ప్రతి నెలా రేడియో ద్వారా దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని 'మనసులో మాట' పేరుతో మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనేది పార్టీ నిర్ణయం. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని ప్రసంగించే ముఖ్యమైన అంశాలను, దేశ ప్రగతి కి సంబంధించిన విషయాలను ప్రజలకు వివరి స్తారు. సామూహికంగా కూర్చుని ఈ కార్యక్రమా న్ని వినడం ద్వారా ప్రజలతో పార్టీ నాయకులు భావోద్వేగ అనుబంధాన్ని పెంచుకుంటారు. దేశవ్యాప్తంగా సామాన్యులు సాధించిన విజయాలను ప్రధాని ప్రస్తావిస్తారు.వాటిని స్ఫూర్తిగా తీసుకుని స్థానికంగా కూడా సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం దీని లక్ష్యం.

జనవరి నెలలో ఈ నాలుగు కార్యక్రమాలను విజయవంతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కమిటీలను భాజపా పూర్తి స్థాయిలో రంగంలోకి దించింది. కేవలం రాజకీయాలే కాకుండా, సేవా దృక్పథంతో కూడిన ఈ 'చేరువ', 'జనతా వారధి' వంటి కార్యక్రమాలు భాజపాను ప్రజలకు మరింత దగ్గర చేస్తాయని, తద్వారా పార్టీ క్షేత్ర స్థాయిలో తిరుగులేని శక్తిగా మారుతుందని అధిష్టానం భావిస్తోంది.

# నిష్కళంక నాయకుడు వాజ్‌పేయి



## అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశంస

నిష్కళంక రాజకీయ నాయకుడిగా, దేశ సమైక్యతకు, సమగ్రతకు తపించిన గొప్ప నేతగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని నాయకులు కొనియాడారు. భారతీయ జనతా పార్టీ అనంత పురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్ష తన, నగరంలోని గుత్తిరోడ్డులో అత్యంత అట్టహా సంగా వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ఠాపన బహిరంగ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాలువ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, అమిలినేని సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ చైర్మన్ పట్టాభిరామ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్ కూడా సభలో పాల్గొన్నారు.


సుపరిపాలన
యాత్ర
అనంతపురం


### 'భారత ధైర్యానికి ప్రతీక పోఖ్రాన్ అణు పరీక్ష' - మంత్రి పయ్యావుల కేశవ్

ముఖ్య అతిథిగా ప్రసంగించిన మంత్రి శ్రీపయ్యావుల కేశవ్, వాజ్‌పేయిని గురించి వివరిస్తూ, "ఈ దేశం నాది, ఈ దేశం కోసమే నా జీవితం" అని నమ్మిన వ్యక్తి అటల్ జీ అని కొనియాడారు. "ఒకప్పుడు ప్రచారక్ గా మొదలై ప్రధానమంత్రిగా ఎదిగిన వ్యక్తి వాజ్‌పేయి. నేడు అదే పరంపరలో నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. ఈ దేహాలు వేరైనా, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని నమ్మిన వ్యక్తులు వీరిద్దరు" అని ఆయన పేర్కొన్నారు. వాజ్‌పేయి నాయకత్వంలో జరిగిన పోఖ్రాన్ అణు బాంబు పరీక్ష గురించి ప్రస్తావిస్తూ, "వాజ్‌పేయి ప్రధానమంత్రి అయినప్పుడు



మన దేశంలో గుండె నిండా ధైర్యం ఉంది కానీ చేతుల్లో ఆయుధం లేదు. అలాంటి సమయంలో ప్రపంచ దేశాల నిఘాను, అగ్రదేశాల హెచ్చరికలను లెక్కచేయకుండా అణు పరీక్ష చేసి, త్రివర్ణ పతాక సత్తాను చాటి, ఈరోజు ప్రపంచ దేశాల ముందు మనం గర్వంగా నిలబడటానికి కారకులు అటల్ బిహారీ వాజ్‌పేయీ గారే. కేవలం తొమ్మిది అణుశక్తి దేశాలలో మన దేశం ఉండటానికి కారణం ఆయనే" అని ఉద్వేగంగా తెలిపారు. ఈ మహనీయుడి విగ్రహావిష్కరణలో భాగస్వామి కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని కేశవ్ తెలియజేశారు.

## జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి' - మంత్రి సత్య కుమార్ యాదవ్

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, వాజ్‌పేయి సాధారణ కుటుంబంలో పుట్టి, దేశభక్తితో నిండి, దేశం కోసం వివాహం చేసుకోకుండా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సర్వ శిక్షా అభియాన్ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, రోడ్ల నిర్మాణం వేగవంతం చేశారని, ప్రపంచ దేశాలతో సంబంధాలు మెరుగుపరచడంలో అద్భుతమైన కృషి చేశారని గుర్తుచేశారు. పధాన మంత్రిగా నిరంతరం దేశ అభివృద్ధి గురించి ఆలోచిస్తూ దేశం కోసమే జీవించిన గొప్ప వ్యక్తి



విగ్రహ ప్రతిష్ట చేయడం ఆనందకరమని వారు




తెలిపారు.

## ఘనంగా శతజయంతి ఉత్సవాలు - భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ మాట్లాడుతూ, వాజ్‌పేయి గ్వాలియర్‌లోని ఓబడిపంతులు కుమారుడైనా, దేశభక్తి, పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. నిజాయితీ కలిగిన రాజకీయాలు చేస్తూ దేశంలో అందరికీ అజాతశత్రువుగా తన జీవితాన్ని గడిపారన్నారు. ఒక్కసారి అటల్ జి చరిత్ర చూసినట్లయితే మన హృదయాలన్ని పులకించిపోతాయి. అటువంటి ఒక గొప్ప నాయకుడు యొక్క శత జయంతి రాష్ట్రమంతా చేయాలని దీనికి కూటమి ప్రభుత్వము సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తే, వారు ఎంతో ఆనందంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో ప్రతి జిల్లాలో పాల్గొనాలని వారే స్వయాన చెప్పడం జరిగింది. నిజాయితీ కలిగిన రాజకీయాలు చేస్తూ దేశంలో అందరికీ అజాతశత్రువుగా తన జీవితాంతం దేశం కోసం దేశాభివృద్ధి కోసం పరితపించిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ట చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ విగ్రహ ప్రతిష్ఠాపన సభ ద్వారా అనంతపురం నగరంలో వాజ్‌పేయి స్ఫూర్తిని చిరకాలం నిలిపి ఉంచాలని నేతలు ఆకాంక్షించారు.

భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాపు రామచంద్రా రెడ్డి, గుడిసె దేవానంద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దయాకర్ రెడ్డి, రమేష్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీదేవి సీనియర్ నాయకులు అంకారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కిరణ్ గౌడ్, వసుంధర దేవి, దేవిరెడ్డి లక్ష్మీదేవి, రత్నమయ్య అల్లాడి రామచంద్రయ్య, జగన్మోహన్, ఆదిలక్ష్మి, లలిత్ కుమార్, జనసేన భవాని రవి కుమార్. కూటమి నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# సుపరిపాలనకు ఆద్యుడు వాజ్‌పేయి



## కర్నూలు సుపరిపాలన యాత్రలో మాధవ్

వాజ్‌పేయి ఆలోచనతోనే మోడీ ఆర్టికల్ 375 రద్దు చేశారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపివి ఎన్ మాధవ్ అన్నారు. కర్నూలు ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటుచేసిన అటల్ మోడీ సంకల్ప బస్సు యాత్ర బహిరంగ సభను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, కేఈ శ్యాంబాబు, డాక్టర్ పార్థసారథి వాల్మీకి, భాజపా రాష్ట్ర ఉపాధ్య క్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, బోయ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యదర్శి దయాక రెడ్డి, అధికార ప్రతినిధి డాక్టర్ వినిషా రెడ్డి, శ్రీశైలం దేవస్థానం బోర్డు డైరెక్టర్ శ్రీశైలం దేవస్థానం బోర్డు డైరెక్టర్ రేఖ గౌడ్, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా భాజపారాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ వాజపేయి భారతీయ జనసంఘ్ కోసం పూర్తి సమయం కేటాయించారు అన్ని అన్నారు. వాజపేయి, మోడీలు




ఇద్దరూ కూడా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వాళ్లే నని గుర్తు చేశారు. అటల్ జి ఎంతో కష్టపడి పనిచేసి దేశానికి ప్రధాని అయ్యారు. వాజ్‌పేయి ఉపన్యాసం ఒక సన్మోహనశక్తిగా ఉందేదని ఆయన ప్రసంగిస్తుంటే పార్లమెంటు మొత్తం ఆసక్తి వింటూ ఉండేది. 1953లో పార్లమెంటు లో వాజ్‌పేయి అడుగుపెట్టిన సమయంలో భావి భారత ప్రధాని అవుతాడని నెహ్రూ అన్నాడన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు అటల్ జి ఒక కారణం అన్నారు. వాజపేయి ఆలోచన ను మోడీ అమలు చేస్తూ ఆర్టికల్ 375



ను రద్దు చేశారన్నారు. మోడీ నేతృత్వంలో పాకిస్థాన్, చైనా ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసే పరిస్థితి తీసుకొచ్చారు. మోడీ దేశంలో జరిగిన ఉగ్రదాడు లు తిప్పికొట్టారు. అందరికి అనుసరణీయమైన మార్గం చూపిన వ్యక్తి అటల్ జి అన్నారు. 56 సంవత్సరాల పాటు ప్రతిపక్ష నేతగా, 12 సార్లు లోక్ సభ సభ్యుడిగా పనిచేశారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పర్యటించి అన్నివర్గాలను కలిసి అండగా నిలిచారు.

అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ వాజపేయి శతజయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలను నిర్వహించడం గర్వకారణం అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రధాని అయ్యాక అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వాజపేయి కాలం ఎలాఉంటుందో చూపించారు. ప్రతి గ్రామానికి రోడ్ వేసిన ఘనత వాజపేయిదే అన్నారు. పాకిస్థాన్ కు స్నేహహస్తం ఇచ్చిన అజాత శత్రువు వాజ్‌పేయి అని అన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా మొబైల్ ఫోన్లు మొదలైంది వాజపేయి హయంలోనే అన్ని, టెక్నాలజీ రెవల్యూషన్ తెచ్చింది కూడా వాజపేయి అన్ని గుర్తు చేసుకు న్నారు. మెట్రో నిర్మాణానికి సైతం శంకుస్థాపనలు చేసిన నాయకుడు వాజపేయి అన్నారు. 11 వ స్థానంలో ఆర్థికవ్యవస్థ నాల్గవ స్థానంలో చేరుకుంది. వాజపేయి చంద్రబాబు నాయకత్వం లో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. మళ్ళీ ఇప్పుడు మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధిలో దూసు కెళ్తుంది అన్ని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళల కోసం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగం పడుతుంది అన్నారు.







రాజ్యసభ మాజీ సభ్యుడు టిజి వెంకటేష్ మాట్లాడుతూ ఏపీ మొత్తం సుపరి పాలన యాత్ర ద్వారా వాజ్‌పాయ్ పాలనా దక్షతను నేటి తరానికి తెలియ చెప్పడం సంతోషంగా ఉం ది అన్నారు. మాధవ్ నేతృత్వంలో అందరినీ కలుపుకుని ఈయాత్రచేపట్టడం శుభపరిణామం అన్నారు. ఢిల్లీలో చక్రం తిప్పే శక్తి, సామర్థ్యం ఉన్న నేత సత్యకుమార్ యాదవ్ అని కొనియాడారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ఎక్కువ నిధులు వచ్చేలా చూడాలని మంత్రిని కోరారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కర్నూలుకు పరిశ్రమలు తీసుకు వచ్చే పనిలో బిజీగా ఉన్నందున రాలేకపోయారు అన్ని అన్నారు. బీజేపీ అంటే.. భారత్ జనాలకు పుట్టిన పార్టీ ఇది అన్ని మతతత్వ పార్టీ అని కొంతమంది ఏడుస్తుంటారు అన్ని చమత్కరించారు.



ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ వాజపేయి పాలనలో దేశం మొత్తం అనేక సంస్కరణలు తెచ్చారు. ప్రతి మహిళ గ్యాస్ కనెక్షన్తో వంట చేసుకునే విధానాన్ని అమలుచేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రపంచం మొత్తం ఆశ్చర్యపో యేలా అణుపరీక్షలు చేయించారు. పాకిస్తాన్‌ను తరిమికొట్టి కార్గిల్ యుద్ధంలో గెలిచి భారతదేశం సత్తా చాటారు. దేశానికి దిశ నిర్దేశం చేసిన నేత వాజపేయి అన్నారు. ఏపీ 'మొత్తం సుపరిపాలన యాత్ర ద్వారా వాజ్‌పేయి పాలన దక్షతను నేటి తరానికి తెలియజేప్పడం సంతోషంగా ఉందన్నాన్నారు.

# చరిత్ర సృష్టించిన నాయకుడు వాజ్‌పేయి



భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయిని చరిత్రలో మరచిపోలేని మహానాయకుడిగా రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, బి.సి. జనార్ధన్ రెడ్డి, ఎన్.ఎం.డి. ఫరూక్, అభివర్ణించారు. వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా నంద్యాలలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో, జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రులు బి.సి. జనార్ధన్ రెడ్డి, ఎన్.ఎం.డి. ఫరూక్, సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం జరిగిన బహిరంగ




సభలో మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, వాజపేయి సిద్ధాంతాలు, విలువలతో కూడిన రాజకీయాలు చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రపంచదేశాలకు దీటుగా భారత్ అభివృద్ధి చెందాలని కృషిచేసిన దూరదృష్టిగల నాయకుడన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసి, రహదారులు, ఐటీ, పరిశ్రమలు, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు.

సుపరిపాలన, జాతీయ ఐక్యత, సమగ్ర అభివృద్ధి విధానాలతో దేశానికి కొత్త దిశనిర్దేశం చేశారన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి, విద్యార్థి దశ నుంచి 70 ఏళ్ల పాటు రాజకీయాల్లో ప్రజాసేవ చేసిన ఆయన, 10 సార్లు లోక్‌సభ, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికై, మూడు సార్లు ప్రధానిగా పని చేసి మచ్చలేని గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. రైతులు, వ్యవసాయం, శాంతిభద్రతలు, మహిళల బాగోగులు, నిరుద్యోగ సమస్యలపై నిరంతరం కృషి చేశారన్నారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి 60 వేల కోట్లు, పనికి ఆహారం పథకానికి 70-80 వేల కోట్లు విడుదల చేశారని గుర్తుచేశారు.

పాకిస్తాన్‌తో స్నేహహస్తంకోసం లాహోర్ బస్సు యాత్ర చేపట్టినా, కార్గిల్ యుద్ధంలో దేశసత్తా చాటారన్నారు. దేశ ప్రయోజనాలకు తలవంచని ధైర్యం, అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న వాజపేయి ఆశయాలను ప్రధాని నరేంద్రమోడీ కొనసాగిస్తూ పథకాలు విస్తరిస్తున్నారని పేర్కొన్నారు. భాజపా ప్రభుత్వం 11 ఏళ్లలో 25 శాతం మందిని పేదరికం నుంచి బయటపడేసింది. భారత్‌ను ప్రపంచంలో 10వ స్థానం నుంచి 4వ స్థానానికి చేర్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో 65 వేల కోట్లతో అభివృద్ధి చేపడుతోందని, అమరావతి-బెంగళూరు హైవే నిర్మాణం సాగుతోందని



తెలిపారు.

మంత్రి శ్రీబీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, అటల్ విగ్రహ ప్రతిష్ఠకు హాజరవడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. మూడు సార్లు ప్రధానిగా పనిచేసి భారత అభివృద్ధికి కృషి చేసిన మహానేత అటల్ అని కొనియాడారు. వాజ్‌పేయి తన సిద్ధాంతాలకు రాజీ పడకుండా, ప్రతి వర్గాలను నిశితంగా విమర్శిస్తూ, దేశ ప్రయోజనాల విషయంలో నిబద్ధతతోఉండి అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆంధ్ర ప్రదేశ్‌లో సింగపూర్, దుబాయ్ తరహా రహదారుల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్నారని, వైసీపీ పాలనలో వెనక్కి పోయిన పరిశ్రమలు మళ్లీ వస్తున్నాయని పేర్కొన్నారు. మోడీ సహాయ సహకారాలతో మంత్రి నారా లోకేష్ లక్షల కోట్ల పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నారని అన్నారు.



## ప్రపంచ దేశాలకు హెచ్చరిక

ప్రపంచదేశాల అజ మాయిషీకి తలవంచకుండా, "నేను కూలిపోతాను కానీ తల వంచను" అని అమెరికాకు హెచ్చరికలు చేశాన్నారు. మోడీ నాయకత్వంలోనే భారతదేశం ప్రపంచంలో 10వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి 4వ స్థానానికి చేరే విధంగా పురోగమించిందని తెలిపారు.

మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, వాజ్‌పేయి సిద్ధాంతాలు, విలువలతో కూడిన రాజకీయం చేసిన మహనీయుడన్నారు. ఆయన పాలనలో ప్రతిపాదించిన సుపరిపాలన, జాతీయ ఐక్యత, సమగ్ర అభివృద్ధి విధానాలు దేశానికి కొత్త దిశానిర్దేశం చేశాయి. అటల్ ప్రధానిగా ఉన్న సమయంలో మైనారిటీల హజ్ యాత్రకు హైదరాబాద్ నుంచి మక్కాకు డైరెక్ట్ విమాన సౌకర్యం కల్పించడంలో తాను కీలక పాత్ర పోషించానని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ, ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అటల్ సహకారం అందించారని, కార్గిల్ యుద్ధవిజయానికి దోహదపడ్డారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం, మోడీ సహకారంతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ, అటల్ అందరినీ కలుపుకుని పోయే వ్యక్తిత్వం కలిగిన నాయకుడని కొనియాడారు. పార్లమెంట్ దాడి సమయంలో పాకిస్తాన్ హస్తాన్ని గుర్తించి కఠినచర్యలు తీసుకున్నారని, కార్గిల్ యుద్ధంతో పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పారన్నారు.. మోడీ పాలనలో భారత్ దీటుగా జవాబు ఇస్తోందని, స్వచ్ఛ భారత్‌తో పాటు వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్‌గా మారాలని పిలుపునిచ్చారు. వాజ్‌పేయి రహదారులు, ఐటీ, పారిశ్రామిక, విద్యా, వైద్యం, ఉద్యోగాలపై దృష్టి సారించి మార్గదర్శకుడయ్యారు. పాకిస్తాన్‌తో స్నేహహస్తం కోసం లాహోర్ బస్సుయాత్ర చేశారు. పాకిస్తాన్ బుద్ధి మారకపోవడంతో కార్గిల్ యుద్ధంలో దేశం సత్తా చాటుకునేలా చేశారు. వాజ్‌పేయి ఆశయాలను ప్రధాని నరేంద్రమోడీ కొనసాగిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.



మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ నుంచి విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభం గర్వకారణమని అన్నారు. అటల్ దూరదృష్టితో హైవేలు నిర్మించడంతో దేశం రూపురేఖలు మారాయని, కూటమి-భాజపా సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉందని పేర్కొన్నారు. భాజపా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ, రాయలసీమ అంటే భాజపాకి ప్రాణమని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అటల్ విగ్రహాలు ప్రతిష్ఠించడం ద్వారా యువతకు ఆశయాలు తెలియజేస్తున్నామని అన్నారు. మాధవ్ నాయకత్వంలో పార్టీలో న్యాయం జరుగుతోందని, కూటమి నేతలంతా కలిసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాజపా, జనసేన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశదిశను మార్చిన స్వర్ణచతుర్భుజి



మాజీ ప్రధాని, భారతరత్న వాజపేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశం దశదిశ మార్చిందని కేంద్ర మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాసవర్మ గుర్తుచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా కడపలో రాజీవ్ మార్గ్ రోడ్డులో ఏర్పాటుచేసిన కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాసవర్మ మాట్లాడారు. దేశంలో సుపరిపాలనకు వాజపేయి నాంది పలికారని. తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాది వేశాయని గుర్తుచేశారు. అజాత శత్రువు, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని కొనియాడారు. ఒక సాధారణ కుటుంబలో జన్మించిన ఆయన స్వశక్తితో ఎదిగి దేశానికి నాయకత్వం వహించారన్నారు. 9సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోందన్నారు. పద్దెనిమిదేళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, 1998లో పోఖ్రాన్ 2 అణు పరీక్ష లు జరిపి భారతదేశ శక్తి చాటారన్నారు. కార్గిల్ యుద్ధంలో శత్రువులకు తిరుగులేని సమాధానం ఇచ్చారని గుర్తు చేశారు. నాడు




అణు పరీక్షలెనా, నేడు సింధూర్ అయినా, నాడు చతుర్భుజి అయి నా నేడు సాగరమాల అయినా పరిపాలనలో విజయవంతమైన కార్యక్రమాలని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా దేశాన్ని 2047 నాటి నంబర్ వన్ చేసేందుకు పని చేస్తున్నారన్నారు. యువతరానికి మోడీ స్ఫూర్తినిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో వాజపేయి కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేసేలా భాజపా రాష్ట్ర శాఖ నిర్ణయం తీసుకుని అటల్-మోడీ సుపరిపాలన యాత్రకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషకరమన్నారు. వాజ్‌పేయి నైతికవిలువలతో రాజకీయాలు చేసి



ఇతర పార్టీల నేతలకు సైతం దశ-దిశ నేర్పిన గొప్ప రాజకీయ దురంధరుడిగా ఖ్యాతిగాంచా రన్నారు.

అనంతరం రాష్ట్రమంత్రి శ్రీ సత్యకుమార్ మాట్లా డుతూ.. సాధారణ పేద కుటుంబంలో జన్మిం చిన వాజపేయి దేశ ప్రధానిగా ఎదిగి ప్రపంచ దేశాల సరసన మన దేశాన్ని సగర్వంగా నిలిపా రన్నారు. 70 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ప్రజలకోసం సేవలందించారన్నారు. ఎన్నడూ చిన్న అవినీతి మరక లేకుండా ప్రజలపక్షాన నిలి చారన్నారు. ఇవాళ కొంతమంది ప్రజలకు సేవ చేయక పోయినా ఊరూరా విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. మనకులపోడు, మనవాడు అని సంకనెత్తుకుంటే రాష్ట్రం కోలుకోలేని రీతిగా దెబ్బ తింటుందన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ.. అగ్రదేశాలు మనదేశం వైపు కన్నెత్తకూడా చూడకుండా అణ్వస్త్రాలను తయా రు చేయించిన ధీశాలి వాజపేయి అన్నారు. భాజపా రాష్ట్రఅధ్యక్షుడు వీవీఎన్ మాధవ్ మాట్లా డుతూ.. గొప్ప రాజనీతిజ్ఞుడుగా వాజపేయి రాజకీయ చరిత్రలో నిలిచారన్నారు. అప్పట్లోనే మనదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు పూనుకుని ప్రజలందరికీ మౌలిక సదు పాయా లు కల్పించడంతో పాటు రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా నివారించారన్నారు. అలాంటి మహనీయుని విగ్రహాలు రాష్ట్రంలో ఏర్పాటు



చేయడం మన అదృష్టం అన్నారు.

జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ ఆది నారాయణరెడ్డి మాట్లాడుతూ మచ్చలేని రాజకీ య నాయకుడిగా ఖ్యాతిగాంచిన వాజపేయి శత జయంతి కార్యక్రమ వేడుకలు నిర్వహించుకోవ డం చాలా సంతోషంగా ఉందన్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ కార్యక్రమాలను అందించారన్నారు. ఆయన పాల నలోనే మన దేశంలోని నేషనల్ హైవే రంగం వేగవం తంగా నిర్మాణం జరిగిందన్నారు. ప్రజల కు గ్యాస్ పథకాన్ని తీసుకొచ్చిన ఘనత ఆయన దే అన్నారు. మనదేశాన్ని రక్షణరంగంలో అత్యం త బలమైన దేశంగా మార్చారన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, వరదరాజులరెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, పులివెందుల టీడీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మె ల్సీ బీటెక్ రవి తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో జమ్మల మడుగు టీడీపీ ఇన్చార్జి భూపేశ్ రెడ్డి, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేత నాగోతు రమేష్ నాయుడు, వంగల శశిభూ షణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్య క్షులు పనతల సురేష్, జనసేన నేత సుంకర శ్రీనివాస్, భాజపా నేతలు వీవీ చలపతి, దేవానంద్, గోసులు శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయి



మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి రాజకీయ జీవితం రాబోయేతరం ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తిదాయకమని ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీపుష్కరసింగ్ థామి పేర్కొన్నారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర డిసెంబరు 14న మదనపల్లెకి చేరింది. ఈ సందర్భంగా ఇక్కడి రింగ్ రోడ్డులోని అన్నమయ్య సర్కిల్లో వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఉత్తరాఖండ్ సీఎం. పుష్కర్‌సింగ్‌ధామీ ఆవిష్కరించారు. అనంతరం స్థానిక టిప్పుసుల్తాన్ మైదానంలో న జరిగిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ




'దేవభూమి ఉత్తరాఖండ్ నుంచి జ్ఞానభూమి మదనపల్లెకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపకల్పనచేసి వాటిని అమలు చేశారు. దేశంలో అనేక నగరాలను కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టారు. ఆయన స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రధాని మోడీ స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి వాటిని అమలుచేసి భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వగురువుగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు' అని పుష్కర్సింగ్ థామీ వెల్లడించారు. నిష్కలంక నేత, అభివృద్ధి ప్రదాత అంటూ వాజపేయిని కొనియాడారు. పేదరిక నిర్మూలన, సంక్షేమానికి పెద్దపీట వేశారని, వారిని కూడా అందులో భాగస్వామ్యులను చేసిన మహానుభావునిగా కీర్తించారు. కూటమి ప్రభుత్వంలో ప్రధాని నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏపీ కూడా అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదల సంక్షేమం, అభి వృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయని వివరించారు.

మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. 'రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో వాజ్‌పేయి యీ విగ్రహాలను ఆవిష్కరించే ఏర్పాట్లు చేశాం. గ్రామాల్లోని వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడానికి పనికి ఆహార పథకాన్ని తీసుకొచ్చాం. ప్రతి ఒక్కరు చదువుకోవాలన్న సంకల్పంతో సర్వ శిక్ష అభియాన్ పథకాన్ని తీసుకొచ్చారు' అని కొనియాడారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేశంకోసం ప్రధానితో పాటు





ప్రతిపక్ష నాయకులు ఎలా ఐక్యంగా పనిచేయాలో వాజ్‌పేయిని చూసి నేర్చుకోవాలని సూచించారు. వాజ్‌పేయి నిష్కలంక దేశభక్తుడని కొనియాడారు. పాకిస్తాన్ ఆరోపణలపై ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల సభ ముందు భారత్ తరపున మాట్లాడేందుకు నాటి ప్రధాని పివి.నరసింహారావు వాజ్‌పేయిని పంపడం వెనుక ఆయన దేశభక్తే కారణమన్నారు. తనకు సమస్యలు, ఆందోళన ఉన్నప్పుడు వాటి పరిష్కారానికి వాజ్‌పేయినే కలిసేవాడనని పివి నరసింహారావు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్, భాజపా నేత చల్లపల్లె నరసింహారెడ్డిలు భారతరత్న వాజపేయికి మదనపల్లితోఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. 1994లో మదనపల్లె, తంబళ్లపల్లెకు విచ్చేసిన వాజపేయి.. ఇక్కడ నిర్మించిన రహదారులు, చేపట్టిన వాటర్‌షెడ్ పనులను వివరించారు. బీజేపీ రాజంపేట జిల్లా అధ్యక్షుడు సాయిలో కేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణ అనంతరం పార్టీ శ్రేణులు స్కూటర్ ర్యాలీగా మైదానానికి చేరుకున్నారు. సమావేశంలో శాసనమండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి జకీయాఖానమ్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీరామచినబాబు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, నాగోతు రమేష్‌నాయుడు, ఎన్. సేతు, విష్ణువర్ధన్‌రెడ్డి, జనసేన నేత గంగారపు రాందాస్ చౌదరి, మార్కెట్ కమిటీ కమిటీ జంగాల శివ రామ్, బర్నేపల్లె రవికుమార్, యల్లంపల్లె ప్రశాంత్, ఓసూరి కిరణ్ కుమార్, ఆకుల కృష్ణమూర్తి, గోపాల్రెడ్డి, సురేష్, నిషేధారాజు, జిల్లాలోని భాజపా నాయకులు, కార్యకర్తలు, కూటమినేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఉత్తరాఖండ్ సీఎం.. తిరుపతి రేణిగుంట విమానాశ్రయం నుంచి స్థానిక బీటీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడుకు ఉదయం 11:20 గంటలకు చేరుకోగా, అక్కడ స్థానిక ఎమ్మెల్యే ఎం. షాజహాన్బాషాతో పాటు పార్టీ అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, చల్లపల్లె నరసింహారెడ్డి, ఎన్. సేతు, జిల్లా ఎస్పీ ధీరజ్, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, భాజపా నేతలు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి అన్నమయ్య సర్కిల్లో ఏర్పాటు చేసిన వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత నుంచి టిప్పు సుల్తాన్ మైదానానికి చేరుకుని వాజపేయికి మదనపల్లెతో ఉన్న అనుబంధానికి సంబంధిం చిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. 12 గంట లకు ప్రారంభమైన సభ సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ గీతం ఆలాపనతో ముగిసింది. సీఎం 2:30 గంటలకు హెలిప్యాడ్కు చేరుకోగా మంత్రితో పాటు భాజపా నేతలు వీడ్కోలు పలకగా, హెలికాప్టర్లో రేణికుంట విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. అంతముందు నిర్వాహకులు సీఎంను ఘనంగా



# వాజ్‌పేయి ఆదర్శాలు భారత్‌కు మార్గదర్శకాలు




అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం, ఆశయాలు, ప్రజాస్వామ్య విలువలు భారతదేశానికి ఎప్పటికీ మార్గదర్శకమని ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి పేర్కొన్నారు. రేణిగుంట హైవేలోని మర్రిగుంట కూడలి నందు నిర్వహించిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎం.పి. వరప్రసాద్‌తో కలిసి సిఎం ధామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో అడుగుపెట్టిన ప్రతిఒక్కరికీ సుఖ సంతోషాలు, శాంతి, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. యమునా, గంగా పవిత్ర నదులు ప్రవహించే దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్ నుంచి వచ్చిన తనకు ఈ శుభకార్యంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అద్భుతమైన వాక్చాతుర్యం, గంభీరమైన ఆలోచనాశక్తి, విశాల హృదయం కలిగిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి గారని పేర్కొన్నారు. పదవుల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మిన నాయకుడు వాజ్‌పేయి, అధికారం కన్నా మానవీయ విలువలకు




ప్రాధాన్యత ఇచ్చిన మహనీయుడు అని కొనియా డారు. పార్లమెంటులో ప్రజా సమస్యలపై గళమె త్తి, జీవితాంతం దేశసేవకే అంకితమై పనిచేశా రని గుర్తు చేశారు. వాజ్‌పేయికి ఎవరూ శత్రు వులు లేరని, అందుకే ఆయనను 'అజాతశత్రు వు'గా దేశం మొత్తం గౌరవించిందని ఉత్తరా ఖం డ్ ముఖ్యమంత్రి వివరించారు. దేవుడా, నన్ను ఎంత ఎత్తుకు తీసుకెళ్లినా ప్రజల మధ్యనే ఉంచు అని వాజ్‌పేయి ప్రార్థించిన తీరును గుర్తుచేస్తూ, ప్రజలతో మమేకమవడమే నిజమైన నాయకత్వమని ఆయన జీవితమే నిరూపించిందన్నారు. వాజ్‌పేయి కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాకుండా, కోట్లాది భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. విద్యార్థి దశ నుంచే ఆయన మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం తనకు లభించిందని, లక్నో పార్లమెంట్ నియోజకవర్గంలో విద్యార్థి నాయకుడిగా ఆయన ఎన్నికల సమయంలో పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. దేశాభివృద్ధికి బలమైన పునాది వేసిన నాయకుడు వాజ్‌పేయిగా పేర్కొంటూ, ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన ద్వారా గ్రామాలకు రహదారులు, స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్ట్ ద్వారా దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం, టెలికాం విప్లవానికి శ్రీకారం చుట్టిన ఘనత ఆయనదేనని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని పూర్తి కాలం విజయవంతంగా నడిపిన తొలి ప్రధాని కూడా అటల్ బిహారీ వాజ్‌పేయేనని తెలిపారు. అభివృద్ధి, సుపరిపాలన, పారదర్శకతను ప్రాతిపదికగా తీసుకుని పాలన అందించిన ఆయన, సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. వాజ్‌పేయి ఆశయాల నుంచి స్ఫూర్తి పొందిన నేటి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కూడా సేవ, సుపరిపాలన, అభివృద్ధి లక్ష్యంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. "లోకల్ ఫర్ లోకల్", 'స్టార్టప్ ఇండియా', 'స్టాండ్ అప్ ఇండియా', 'స్కిల్ ఇండియా' వంటి వినూత్న కార్యక్రమాలతో భారత్‌ను స్వయం సమృద్ధ, ఆత్మనిర్భర దేశంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. స్టార్టప్ రంగంలో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా ఎదగడం, గతంలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో నాలుగవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం మోడీ ప్రభుత్వ నిర్ణయాత్మక పాలనకు నిదర్శనమన్నారు. అమెరికా, యూరోప్ వంటి అభివృద్ధి చెందిన దేశాలు

కూడా భారతదేశ అభివృద్ధిని ఆశ్చర్యంగా చూస్తు న్నాయని, చిన్న వ్యాపారికూడా యూపీఐ ద్వారా ప్రపంచంతో లావాదేవీలు జరుపుతున్న తీరు భారత్ సాధించిన డిజిటల్ విప్లవానికి నిదర్శన మని పేర్కొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీ వరప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం నేడు అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక నిర్ణయాలు, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణం దిశగా వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. భారతదేశ శాస్త్రీయ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా చంద్రయాన్-3 విజయవంతంగా చంద్రుడిపై ల్యాండ్ కావడం, ఆదిత్య-1 ద్వారా సూర్య అధ్యయనం, రాబోయే గగన్యాన్ మిషన్ ద్వారా మానవ సహిత అంతరిక్ష యాత్ర వంటి ఘన విజయాలు సాధించినట్లు తెలిపారు. ఇవన్నీ భారతదేశ శాస్త్రవేత్తల ప్రతిభకు, స్వదేశీ సాంకేతికతకు నిదర్శనమన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో, స్వదేశంగానే వ్యాక్సిన్ను అభివృద్ధి చేసి దేశంలోని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించి కోట్లాది ప్రాణాలను కాపాడిన ఘనత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారిదేనని పేర్కొన్నారు. ఒక కుటుంబ పెద్దలా దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడారని కొనియాడారు. దేశంలో పెట్టుబడులు భారీగా పెరుగు తున్నాయని, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న తీరును



చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోతున్నాయని అన్నారు. హైవేలు, ఎక్స్‌ప్రెస్ హైవేలు, ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణం ద్వారా భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభిస్తోందన్నారు. నేడు దేశవ్యాప్తంగా 99 శాతం గ్రామాలను రహదారులతో అనుసంధానం చేయడం జరిగిందని, ప్రతిరోజూ సగటున 36 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. వందే భారత్ వంటి అత్యాధునిక రైళ్లను స్వదేశీంగానే తయారు చేసి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. గత సంవత్సరాల్లో మోడీ నాయకత్వంలో దేశంలో నిర్మించిన విమానాశ్రయాల సంఖ్య, అంతకు ముందు ఎన్నో దశాబ్దాల్లో నిర్మించిన వాటికంటే రెట్టింపుగా ఉందన్నారు. ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, దేశవ్యాప్తంగా 23 ఎయిమ్స్ సంస్థలను ఏర్పాటు చేయడం, రాష్ట్రాల్లో ఐఐటీలు, ఐఐఎంలను ప్రారంభించడం జరిగిందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, కొత్త అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణం ద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతోందని చెప్పారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో భాగంగా అయోధ్యలో శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, ఉజ్జయినిలో మహాకాలేశ్వర్ ఆలయ అభివృద్ధి వంటి చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ రాష్ట్రంలో కేదార్నాథ్-బద్రీనాథ్ మాస్టర్ ప్లాన్ అమలులో ఉందని, రాబోయే రోజుల్లో అవి మరింత భవ్యంగా రూపుదిద్దుకుంటాయని చెప్పారు.

టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, భాజపా తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిడి బాలాజీ, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జి పాలెం తేజోవతి, టిడిపి మండలాధ్యక్షుడు ముని చంద్రా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, భాజపా మండల అధ్యక్షుడు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.



# సుపరిపాలనకు ఆద్యుడు వాజ్‌పేయి





మాజీ  ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత్ సుపరిపాలనతో దేశాభివృద్ధికి పరుగులు తీస్తోందని నాయకులు పేర్కొన్నారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర సందర్భగా నెల్లూరులో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఆనం రామనానాయణరెడ్డి, సత్యకుమార్ యాదవ్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తదితరులు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ, దేశంగర్వించదగ్గ మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. దేశంలో సుపరిపాలన అందించే దిశగా పాలన సాగించిన మహోన్నతుడు వాజ్‌పేయి అని అన్నారు.




అన్నిరంగాలలో వాజ్‌పేయి కొత్త సంస్కరణలు తీసుకొచ్చి ఎక్కడా రాజీపడకుండా పనిచేశారన్నా రు. ప్రధానిగా నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వ్యక్తి వాజ్‌పేయి అని, జాతీయ రహ దారులు నిర్మించి వేల కిలోమీటర్లను అభివృద్ధి చేశారన్నారు. ఫోక్రాన్ అణుబాంబు ప్రయోగంతో భారతదేశశక్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన దీశాగా ఆయన పేర్కొ న్నారు. ఆయన అడుగుజాడలలో ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ సుపరిపాలన అందిస్తూ ప్రపంచం నివ్వెరపోయాలా సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల్యాబ్‌లు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు.

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ  మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీలు భారత రాజకీయాలలో సుపరిపాలనకు, అభివృద్ధికి చిరునామాలుగా నిలిచిన మహా నాయకులని  అన్నారు. 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో వాజ్‌పేయి ప్రతిపక్ష నేతగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతిని దేశ వ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా రాజకీయాల్లోనికి వచ్చిన వాజ్ పేయి 11 సార్లు ఎంపీగా 3 సార్లు ప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. ప్రతిష్టాత్మక స్వర్ణచతుర్భుజి ప్రాజెక్ట్ ద్వారా దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబాయి నగరాలకు రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేసిన ఘనత వాజ్‌పేయి దేనన్నారు. వాజ్‌పేయి నిరాబండరతకు మారుపేరని ప్రధాని హోదాలో ఉంటూ అప్పట్లో ఎన్డీఏ ఛైర్మెన్‌గా సలహాలు. సంప్రదింపులు చేసేవారని చంద్రబాబు నాయుడు తరచూచెప్పే మాటలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అప్పట్లో ప్రధానిగా వాజ్‌పేయి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కాంబినేషన్‌ను తలపిస్తూ నేడు నరేంద్రమోడి, చంద్రబాబుల సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు.

భారతదేశంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి మన్ననలు పొందిన మహానుభావులు, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి, అని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కొనియాడారు. వారు మాట్లాడుతూ ఒక మహాను భావుడి విగ్రహావిష్కరణ సభలో పాల్గొనే అవ



కాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశంలో అభివృద్ధికి రహదారులే ప్రధాన చిహ్నాలుగా భావించి అప్పటి వరకు ఏ ప్రధానమంత్రి తలపెట్టని విధంగా బూట్ పద్ధతిలో జాతీయ రహదారుల ఆధునీ కరణకు శ్రీకారం చుట్టిన మహోన్నత పరిపాలనా ధక్షుడు వాజ్‌పేయి అన్నారు. 2000 సంవత్సరానికి ముందు జాతీయ రహదారుల ఆధునీకరణలేదని ఆ తర్వాత రహదారులు ఆధునీకరణ జరగడంతో నెల్లూరు నుంచి మద్రాసుకు వెళ్లాలంటే 4 గంటలుగా ఉన్న సమయం 2 గంటల కు తగ్గిందని, ఆ మహానుభావుడి పుణ్యమే నేడు దేశవ్యాప్తంగా రోజురోజుకూ జాతీయ రహదారులతోపాటు రాష్ట్ర రహదారులు కూడా ఎంతో హంగు ఆర్భాటాలతో ప్రజలకు ఎంతోసౌకర్యవంతంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. నేడు నెల్లూరు నుంచి విజయవాడకు కేవలం 3 గంటల్లోనే చేరుకుంటున్నామంటే ఆ మహానుభావుడి పుణ్యమే అనా రు. జవహర్లాల్ నెహ్రూ, లాల్‌బహుదూర్ శాస్త్రి. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు ప్రధానులుగా ఉన్న సమయంలో వాజ్‌పేయి ప్రతిపక్ష నేత పాత్ర పోషించారన్నారు. మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో వాజ్‌పేయి కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. వ్యక్తిగతంగా ఏనాడు ఎవరినీ విమర్శించని ఏకైన నాయకుడు భారతదేశంలో వాజ్‌పేయి అని, ఆయన నిరంతరం పార్లమెంట్లో ప్రజా సమస్యలపై తీవ్రంగా గళమెత్తి పోరాడేవారని గుర్తుచేశారు. హైదరాబాద్లో నిర్వహించిన ఆఫ్రో ఏషియన్ గేమ్స్ కార్యక్రమానికి ప్రధానమంత్రి హోదాలో ఆనాడు వాజ్‌పేయి, వచ్చినప్పుడు తాను వారిని కలుసుకోవడం జరిగిందని, అది తనకు జీవితాంతం మర్చిపోలేని జ్ఞాపకం. అని చంద్రమోహనరెడ్డి గుర్తు చేసుకున్నారు. తన హుందాతనంతో విలువలతో కూడిన రాజకీయంతో, ప్రత్యర్థి పార్టీల నేతలతోనూ ప్రత్యేకంగా గౌరవించబడ్డ మహోన్నత నేత వాజ్‌పేయి అని కొనియాడారు.

## బస్సు యాత్రకు ఘన స్వాగతం

అటల్ – మోడీ సుపరిపాలన బస్సు యాత్ర నెల్లూరు చేరింది. ఈ సందర్భంగా బస్సు యాత్రకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కాషాయ జెండాలతో నెల్లూరు నగరం రెపరెప లాడింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్రెడ్డి అధ్యక్షతన నెల్లూరు అయ్యప్ప గుడి సెంటర్ నుండి వేదాయపాలెం, కేవీఆర్ పెట్రోల్ బంకు, ఆర్టీసీ, వీఆర్సీ మీదుగా హరనాథపురం జంక్షన్ వరకు బిజేపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి సత్య కుమార్, పీవీఎన్ మాధవ్‌ను బీజేవైఎం నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బీజేపీ ప్రముఖులతో కలిసి హరనాథపురం సర్కిల్లో ఏర్పాటు చేసిన దివంగత ప్రధాని వాజ్పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్ర మోహన్రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్, బీజేపీ నేతలు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, పి. సురేంద్రరెడ్డి, స న్నపురెడ్డి సురేష్ రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, విల్సన్, కందుకూరు సత్యన్నారాయణ, జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, తదిత రులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన



పరిపాలన దక్షతకు ఉదాహరణ మాజీ ప్రధాని వాజ్‌పేయిగా నాయకులు స్తుతించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం కోసం జీవితాంతం తపించిన నాయకుడు వాజ్‌పేయిగా ప్రశంసించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రకాశంజిల్లా ఒంగోలు నగరంలో ఆయన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాజపా, తెదేపా, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని




జయప్రదం చేశాయి. భాజపా నాయకులు, కార్య కర్తలు వాజ్‌పేయి – మోడీ సుపరిపాలన యాత్ర కు పెద్ద ఎత్తున సన్నాహాలు చేసి, ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ కార్యక్ర మం అంగరంగ వైభవంగా సాగింది. భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావులు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి భాజపా జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీ మాధవ్, మాట్లాడుతూ వాజ్‌పేయి వ్యక్తిత్వాన్ని, నాయకత్వాన్ని, పాలనా దక్షతను కొనియాడారు. వాజ్‌పేయి 9 సార్లు లోక్‌సభ సభ్యులుగా, 2 సార్లు రాజ్యసభ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించి, దేశంకోసం, పార్టీకోసం అపార కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన వాక్చాతుర్యం, కార్యక్రమాలు, పనితీరును అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కూడా అభినందించారని, భవిష్యత్తు ప్రధానమంత్రిగా వాజ్‌పేయిని ప్రశంసించారని చెప్పారు. సాధారణ వ్యక్తిగా రాజకీయ జీవితం ప్రారంభించి, వరుసగా మూడు సార్లు ప్రధానమంత్రిగా దేశాన్ని పరిపాలించి, పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన మహోన్నత వ్యక్తి అటల్ జీ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ వాజ్‌పేయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో రాణించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం తెచ్చామని, దేశాన్ని పరిపాలిస్తామని చెప్పుకుని 35 సంవత్సరాలు పరిపాలన చేసిందని విమర్శించారు. కాని ప్రజ



లు, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్‌ను స్థాపించి, ప్రజల్లోకి తీసుకెళ్లారని చెప్పారు. ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందన్నారు.

రాష్ట్ర మంత్రి శ్రీడోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, రాజకీయాల్లో మచ్చ లేని నాయకుడిగా, మూడుసార్లు ప్రధానమంత్రిగా దేశాన్ని పరిపాలించిన మహోన్నతుడు వాజ్‌పేయి అని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షమైన భాజపా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వాజ్‌పేయి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఒంగోలులో విగ్రహం ఏర్పాటు చేయడం తమకు ఆనందంగాఉందని అన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో బీజేపీ, జనసేన, టీడీపీ నాయకుల సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీ రామారావుగారి విగ్రహాన్ని స్మరించుకుంటూ ఆదర్శంగా తీసుకోవాలని చెప్పేవారని, అలాగే మూడు సార్లు ప్రధానమంత్రిగా పనిచేసిన అటల్ జీని ఆదర్శంగా తీసుకునేలా ఒంగోలులో విగ్రహం ఏర్పాటుచేయడం సంతోషకరమని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి స్ఫూర్తి ప్రదాతగా, అనేక సంస్కరణలు తీసుకొచ్చి భవిష్యత్



తరాలకు నిలిచిపోయారని కొనియాడారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బి.ఎన్.విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే దారాసాంబయ్య, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు, టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, బీజేపీ అనుబంధ విభాగాల రాష్ట్ర కో–కన్వీనర్ డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, మాజీ జిల్లా అధ్యక్షులు, లేబర్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు పి.వి. శివారెడ్డి, జిల్లెళ్ళమూడి రమాదేవి, ఆశారావు తదితరులు మాట్లాడుతూ స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పార్టీల మధ్య ఐక్యతకు “అటల్– మోడీ సుపరిపాలన బస్సు యాత్ర’ దోహదపడుతుందన్నారు. అటల్‌జీ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా పేదలకు పక్కాఇళ్లు కట్టించే ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన ఆరోగ్యరంగా నికి సంబంధించి ఆయుష్మాన్ భారత్, రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం వికసిత భారత్ లక్ష్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు. టీడీపీ, జనసేనకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా హాజరయ్యారు.





# వాజ్‌పేయితోనే మౌలిక సదుపాయాలు ప్రారంభం



దేశంలో స్వర్ణ చతుర్భుజి పేరుతో అద్భుతమైన మౌలిక సౌకర్యాల కల్పనకు విశేషంగా కృషి చేసిన భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి స్మృతి వనాన్ని అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు పలువురు మంత్రులు ఉద్ఘాటించారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి ఉత్సవాల్లో భాగంగా అటల్ –మోడీ సుపరిపాలన బస్సు యాత్ర బాపట్ల జిల్లాకు చేరుకుంది. బస్సుయాత్రకు రాష్ట్ర మంత్రులు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణం చీరాల జాతీయ రహదారి కూడలి వద్ద ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల, చీరాల, వేమూరు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, నక్కా ఆనందబాబు, మాలకొండయ్య, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవన్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన




బహిరంగ సభలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ మాట్లాడు తూ క్విట్ ఇండియా ఉద్యమం నుంచి దేశం కోసం, ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అన్నారు. భారతదేశంలో జన సంఘం ఏర్పాటుతో వాజ్‌పేయి జీవితం మొదలుపెట్టి, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా దేశాన్ని, పార్టీని అభివృద్ధి పథంలో నడిపారని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల్లోని పలు పార్టీ లతో ఎన్డీఏను ఏర్పాటుచేసి ప్రధాని పదవిని అధిరోహించారని గుర్తుచేశారు. వాజ్‌పేయి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నా రు. నేడు వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్ర మంలో ముగ్గురు మంత్రులు పాల్గొన డం ఆనందకరమని పేర్కొన్నారు. ధర్మవరం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఈ నెల 25న అమరావతిలో అటల్ స్మృతివనం ప్రారంభంతో ముగుస్తుందని తెలిపారు. వాజ్‌పేయి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని దేశం కోసం జైలుకు వెళ్లారని, వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి దేశసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కోల్పోయినా పదవికన్నా విలువలే ముఖ్యమని చాటిన నాయకుడు వాజ్‌పేయి అని అన్నారు. జాతీయ రహదారులు, గ్రామీణ రోడ్లు, సర్వశిక్ష అభియాన్, టెలికం విస్తరణ, పనికి ఆహారం వంటి అనేక సంస్కరణలకు ఆయనే ఆద్యుడని



చెప్పారు. చంద్రబాబు నాయుడు, వాజ్‌పేయి మైత్రితో అప్పట్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిందని, నేడు మోడీ – చంద్రబాబు. నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూ–సుకె స్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సంపూర్ణ మద్దతు ప్రకటించి కూటమి నేతలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారని తెలిపారు.



దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికే దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి నిరంతరం కృషి చేశారని జిల్లా ఇంచార్జి మంత్రి, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారది, మంత్రి గొట్టిపాటి రవికుమార్; రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి, నైతిక విలువలతో వాజ్‌పేయి జీవించారని తెలిపారు. రాజకీయాల కంటే దేశ అభివృద్ధి కొరకు పనిచేశారన్నారు. దేశం గొప్పతనాన్ని చాటిచెప్పాలని అవిరాల కృషి చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కొరకే విశేషంగా వాజ్‌పేయి కృషి చేశారన్నారు. దేశ రక్షణ వ్యవస్థ కొరకు న్యూక్లియర్ బాంబుల పరీక్షలను ధైర్యంగా ఆనాడు నిర్వహించారన్నారు. అగ్రదేశాలు భయపెట్టే ప్రయత్నం చేసినప్పటికీ ధైర్యంగా పరీక్షలకు అనుమతించారని, అణు బాంబుల తయారీ పరీక్షలు సమర్థంగా చేపట్టార న్నారు. ప్రపంచ పటంలో అణు ఆయుధాలున్న గొప్ప దేశాల సరసన భారతదేశం నిలిచేలా విశే షంగా కృషి చేశారని కొనియాడారు. రాజకీయా ల్లోకి వచ్చే ప్రతి నాయకుడికి ఆయన ఆదర్శప్రా యుడన్నారు. దేశానికి మేలు, అభివృద్ధి చేయాల ని తీసుకున్న నిర్ణయాలలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధికి జాతీ య రహదారులు దోహదపడతాయని గుర్తించిన గొప్ప వ్యక్తి వాజ్‌పేయి అని వివరించారు. దేశం రూపురేఖలు మార్చడంలో ఎంతో కృషి చేశార న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ జాతీయ ర హదారుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించా రన్నారు. యువత అభివృద్ధికి పీఎం జీవనోపాధి పథకాన్ని మొదటిగా ప్రవేశపెట్టారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధికి మా జీ పీఎం వాజ్ పేయి కృషి చేశారని మంత్రులు తెలిపారు. దేశసేవలో ఆయన ఎన్నో మేలు రాళ్లను అధిగమించారన్నా రు. దేశ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు. ఆయన సేవలు మరువలేనివ న్నారు. ఆయన విగ్రహావిష్కరణలో పాల్గొనడం నా జీవితంలో మరువలేని సంఘటనగా అభివర్ణించారు.

కార్యక్రమంలో బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు, భాజపా రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు కె బంగారు బాబు, జనసేన పార్టీ నాయకులు ఆమంచి స్వాములు, బిజెపి రాష్ట్ర మహిళామోర్చ అధ్యక్షురాలు నిషిథరాజు, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ఏ లక్ష్మీనారాయణ, పి వంశీ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# విలువలకు నిలువెత్తు రూపం వాజ్‌పేయి



మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విలువలకు నిలువెత్తు రూపం అని రాష్ట్ర ఐటీ, మానవ వనరులశాఖా మంత్రి శ్రీ నారా లోకేశ్ అన్నారు. భాజపా ఆధ్వర్యంలో ఆటల్-మోడీ సుపరిపాలనయాత్ర మచిలీపట్నం చేరుకుంది. వాజ్‌పేయి శతజయంతిని పురస్క రించుకుని మచిలీపట్నం బైపాస్ రోడ్డు కమ్మవారి కల్యాణ మండపం సెంటరులో మంత్రి కొల్లు రవీంద్ర, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులతోకలిసి వాజ్‌పేయి విగ్రహాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా మూడు సార్లు పనిచేసిన వాజ్‌వేయి ఎంతటి కష్టం వచ్చినా నైతిక విలువలను వీడలేదన్నారు విలువలకు కట్టుబడి ప్రధానమంత్రి పదవి కోల్పోయేస్థితి వచ్చినా వెనుకంజ వేయలేదని చెప్పారు. వాజ్‌పే యిని తాను కలవలేకపోయినా రాజకీయాల్లో ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యాశాఖా మంత్రి హెూదాలో తాను పనిచేస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావును నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌ను చేసిన ఘనత వాజ్‌పేయికే దక్కిందన్నారు. ఎన్టీఆర్ రాజకీయంగా కష్టాల్లో ఉన్నపుడు హైద




రాబాద్ వచ్చిన వాజ్‌పేయి వెన్నుదన్నుగా నిలిచా రని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాజ్‌పేయి అండగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో తనవంతు సహకారం అందించారన్నారు. ప్రధా నమంత్రి మోడీ సహకారంతో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని తెలిపారు. వాజ్‌పే యి వంటి మహానేత విగ్రహం ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకుని నైతిక విలు వలతో కూడిన సమ, సమాజ ఏర్పాటులో కూట మి ప్రభుత్వం పాఠశాలల్లో పలు సంస్కరణలను అమలు చేసేందుకు విరామం లేని కృషి చేస్తోందని వివరించారు.

మంత్రి శ్రీకొల్లు రవీంద్ర మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు వాజపేయి



నిత్యం అండదండగా ఉన్నారని తెలిపారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నపుడు వాజ్‌పేయి తనవంతుగా సహకారం అందించి కాంగ్రేసేతర ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేశారని తెలిపారు. 'ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ అంటున్నాం. కానీ, 1983 నుంచే ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ అమలవుతోంది' అని వ్యాఖ్యానించారు. వాజపేయి బాటనే మోడీ అనుసరిస్తున్నారన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ వాజపేయి దేశ సేవకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అవినీతి మచ్చలేనినేత అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు. దేశంలో అనేక సంస్కరణలు చేసి దేశాభివృద్ధికి అడుగులు వేసిన మహనీయుడు వాజ్‌పేయి అని కొనియాడారు. ఎమర్జెనీ సమయంలో 19 నెలల జైలు జీవితాన్ని గడిపారని, సమాజశ్రేయస్సు కోసం వివాహం కూడా చేసుకోవాలని తెలిపారు. భారతదేశం శక్తిశాలి దేశంగా తీర్చిదిద్దారని, జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, పనికి ఆహార పథకం, సర్వ శిక్షా అభియాన్, గ్యాస్ కనెక్షన్, టెలికం కనెక్షన్లకు వాజ్‌పేయి ఆద్యుడని తెలిపారు. అలాంటి మహనీయుడు విగ్రహం మచిలీపట్నంలో ఆవిష్కరించటం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. మోడీ సర్కారు 11 ఏళ్ల పరిపాలన అద్భుతమని కొనియాడారు.



ఎమ్మెల్యే శ్రీసుజాన చౌదరి మాట్లాడుతూ రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా, మూడుసార్లు ప్రధానమంత్రిగా దేశాన్ని పరిపాలించిన మహోన్నతుడు వాజ్‌పేయి అని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అటల్‌జీ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా పేదలకు పక్కా ఇళ్లు కట్టించే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఆరోగ్యరంగానికి సంబంధించి ఆయుష్మాన్ భారత్, రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం వికసిత భారత్ లక్ష్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు.




అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీమండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ ఉప్పెన అనంతరం 1978 లో ఈ ప్రాంతానికి వచ్చిన వాజ్‌పేయి మూలపాడు అనే గ్రామానికి దీనదయాళపురంగా పేరు మార్పు చేసి అభివృద్ధి చేశారని గుర్తు చేసుకున్నారు. చిన్నతనం నుంచి ఉద్యమాల్లో పాల్గొంటూ జైలు జీవితం, రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విలువలు వీడని మహనీయుడని చెప్పారు. రాజకీయాల్లో సద్విమర్శలే తప్ప వ్యక్తిగత విమర్శలు ఉండకూడదని చాటిన వ్యక్తి అని భాజపా శాసన మండలి పక్షనేత శ్రీసోము వీర్రాజు కొనియాడారు. 13 రోజుల వ్యవధిలోనే ప్రధాని పదవిని కోల్పోవలసి వచ్చినా, నైతిక విలువలను పాటించి వాజపేయి రాజీనామా చేశారని అన్నారు. ఆయన బాటలోనే.. పాఠశాలల్లో ప్రతి శనివారం విద్యార్థులకు నైతిక విలువలను బోధించేలా ప్రణాళిక అమలుచేస్తున్నామన్నారు.

రహదారులు ఇంతలా అభివృద్ధి చెందుతున్నాయంటే వాజ్‌పేయి నిర్ణయాలే కారణమని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్టా ప్రసాద్, ఎన్. రమేష్‌నాయుడు, చిగురుపాటి కుమారస్వామి తెలిపారు. భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరాం సభకు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, వర్ణకుమార్ రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

# భారత రాజకీయాల్లో ధ్రువతార అటల్ జీ




భారత రాజకీయాల్లో ధ్రువతారగా వెలిగిన మహోన్నత నాయకుడు, భారతరత్న, దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీకింజరాపు అచ్చెన్నాయుడు కొనియాడారు. వాజ్‌పేయి ప్రవే శపెట్టిన విప్లవాత్మక సంస్కరణలు, ఆయన అనుసరించిన ఆర్థిక విధానాలే నేటి ఆధునిక భారతదేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేశాయని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని సూర్యమహాల్ కూడలిలో 'అటల్ సందేశ్ మోడీ సుపరిపాలన' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని మంత్రి అచ్చెన్నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ




మంత్రి సత్యకుమార్ యాదవ్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వర రావుతో కలిసి డిసెంబరు 19న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలందరూ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

విగ్రహావిష్కరణ అనంతరం భాజపాజిల్లా అధ్యక్షుడు సిరిపురపు తేజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన



బహిరంగ సభలో మంత్రి అచ్చెన్నాయుడు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. భారతదేశ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన 'స్వర్ణ చతుర్భుజి' జాతీయ రహదారి ప్రాజెక్టు వాజ్‌పేయి దార్శనికతకు నిదర్శనమని ఆయన గుర్తు చేశారు. దేశంలోని నాలుగు ప్రధాన నగరాలను అనుసంధానిస్తూ ఆయన చేపట్టిన ఈ ప్రాజెక్టు వల్లే నేడు వాణిజ్యం, రవాణా రంగాలు ఇంతటి వేగవంతమైన వృద్ధిని సాధించాయని పేర్కొన్నారు. "గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి వాజ్‌పేయి ప్రభుత్వం అందించిన సహకారం మరువలేనిది. సుపరిపాలన అంటే ఏమిటో తెలుసుకోవాలంటే నాడు అటల్ జీని, నేడు ప్రధాని మోడీని చూడాలి. తెలుగు రాష్ట్రం గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్, అటు కేంద్రంలో అటల్ జీ.. వీరిద్దరూ నమ్మిన సిద్ధాంతం కోసం, నైతిక విలువల కోసం రాజీపడకుండా పనిచేసిన మహానుభావులు," అని అచ్చెన్నాయుడు కొనియాడారు. రాజకీయాల్లో వాజ్‌పేయి ఒక 'అజాతశత్రువు'గా గుర్తింపు పొందారని, ఆయన చూపిన బాటలోనే నేడు ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా తీర్చిదిద్దారని ప్రశంసించారు.

**జీవితాన్ని దేశసేవ కోసం అంకితం**

చేసిన మచ్చలేని నాయకుడు, ఆదర్శమూర్తి, సహృదయుడు, అజాతశత్రువు దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శ్రీకాకుళం లోని ఎన్టీఆర్ మున్సిపల్ పాఠశాల మైదానంలో నిర్వహించిన మహాసభ కార్యక్రమంలో భాజపా రాష్ట్రఅధ్యక్షుడు శ్రీమాధవ్ ఇలా ప్రసంగించారు. 'వాజపేయి..మహోన్నత వ్యక్తి. దేశంలో తొలిసా రిగా కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 1996లో తొలి అణుపరీక్షలు నిర్వహించి, ప్రపం చ దేశాల సరసన భారతదేశాన్ని సగర్వంగా తలెత్తుకునేలా చేశారు. 11సార్లు పార్లమెంటుకు ఎన్నికై.. వాక్చాతుర్యం, సత్యవర్తనతో ప్రతిపక్షాల గౌరవాన్నికూడా పొందిన మహోన్నతుడు. పార్ల మెంట్లో వాజపేయి ప్రసంగానికి నాటి ప్రధాని జవ హర్‌లాల్ నెహ్రూ ముగ్ధులై 'ఈ యువకుడు దేశ భావిప్రధాని అవుతాడు' అని కితాబు ఇచ్చా రు. 1998లో పార్లమెంట్లో వాజపేయి చేసిన ప్రసం గం నేటి రాజకీయ నాయకులకు ఒక పాఠం వంటిది. అందరూ అది వినాలి. వాజపే యి ఆశయ సాధనేలక్ష్యంగా నేడు ప్రధాని నరేం ద్ర మోడీ వికసిత్ భారత్-2047 వైపుగా అడు గులు వేస్తున్నారు. రక్షణ రంగంలో, టెక్నాలజీలో మనం ప్రపంచానికి మార్గనిర్దేశంచేసే దిశగా పయనిస్తున్నాం. వాజపేయి కలలు, ఆశయాలకు అనుగుణంగా వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకు నేందుకు అందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు.





దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసిన గొప్ప వ్యక్తి అటల్ జీ అని పాతపట్నం శాసనస భ్యుడు శ్రీమామిడి గోవిందరావు అన్నారు. వాజ పేయి ఆధునిక భారతదేశ నిర్మాత అని శ్రీకాకు ళం ఎమ్మెల్యే శ్రీగొండు శంకర్ కొనియాడారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశవ్యాప్తంగా వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారని గుర్తు చేశారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని.. వాటి ఫలాలు నేడు దేశం అనుభవిస్తోందన్నారు. అటల్ జీ విగ్రహం నైతికతకు... బలానికి చిహ్నమని అన్నారు.

## అన్ని తరాలకు ఆదర్శం : ఈశ్వరరావు

సుపరిపాలన అంటే ఏమిటో చాటి చెప్పిన మహా నుభావుడు వాజపేయి అని, ఆయన జీవితం అన్ని తరాలకు ఆదర్శమని ఎచ్చెర్ల శాసనసభ్యు డు శ్రీఎన్.ఈశ్వరరావు అన్నారు. నిజమైన గ్రామ స్వరాజ్య కలను సాకారం చేసేందుకు అంత్యోద య పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అట్టడుగున ఉన్న వారికి సంక్షేమ ఫలాలు అందేలా చేసిన మహోన్నతుడని కొనియాడారు.

## విలువల గని : రవికుమార్

దేశ రాజకీయాల్లో వాజపేయి పాటించిన విలు వలకు ఎవరూ సాటిరారు అని ఆముదాలవలస శాసన సభ్యుడు శ్రీకూన రవికుమార్ అన్నారు. రాజకీయా ల్లో కఠినత్వం, పాలనలో దృఢత్వం, కవిత్వంలో మృదుత్వం కలిగిన ఏకైక నాయకుడు వాజపేయి ఒక్కరేనని కొనియాడారు. దేశ రాజ కీయాలను భ్రష్టు పట్టించిన చరిత్ర కాంగ్రెస్ ది అయితే, ప్రజాస్వామ్య విలువను కాపాడిన వ్యక్తి వాజపే యి అని అన్నారు. గత వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి నేడు కేంద్రం సాయంతో రాష్ట్రం వికాసం వైపు పయనిస్తోందని అన్నారు.

## శక్తిని చాటిన నాయకుడు : గౌతు శిరీష

పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి.. అమెరికా బెదిరింపులకు కూడా తలొగ్గక భారత దేశ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు వాజపేయి అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సామాన్యులకు, పేద లకు అందేలా కృషి చేసిన దార్శనికుడని కీర్తించా రు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# కార్యకర్తకు మార్గదర్శి వాజ్‌పేయి



భారతీయ జనతా పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికీ ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, అందుకు నిదర్శనం అటల్ బిహారీ వాజపేయి అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. అటల్-మోదీ సుపరిపాలన యాత్ర సందర్భంగా విజయనగరంలో డిసెంబరు 19 సాయంత్రం నిర్వహించిన సభకు వెంకయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాజపేయి దార్శనికుడు, కవి, మహోన్నతవ్యక్తిత్వం కలిగినవారని, భాజపాని అంచెలంచెలుగా నిర్మాణం చేసిన వ్యక్తి అని కొనియాడారు. సుపరిపాలన అంటే ఎలా ఉంటుందో? చూపించినవ్యక్తి వాజపేయి అని అన్నారు. నేడుఉన్న పాలకులకు కూడా జనానికి ఏమి




చెప్పాం? ఏమి చేస్తున్నాం? అనే జవాబుదారీ తనం ఉండాలని సూచించారు. విశాఖతో తనకు అనుబంధం ఉందని, ఆ నగరంలో 17 నెలలు జైలులో ఉన్నానని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో ఉన్నవారు తెల్లబట్టలు వేసుకున్నంత స్వచ్ఛంగా ఉండాలని కోరారు. ఇసుక, మైనింగు వంటి వాటిలో ఎమ్మెల్యేలకు ఏం సంబంధమని.. ఇల్లు కట్టుకోవాలంటే స్థానిక కార్పొరేటర్ అనుమతి ఎందుకని ప్రశ్నించారు. మంచి భాషను ఉపయోగించాలే తప్ప, నోటికి వచ్చినట్టు దూషించకూడదన్నారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆ బూతులు మాట్లాడే ప్రజాప్రతినిధులు ఒక్కరూ కూడా గెలవలేదని, వారికి ప్రజలు బూత్‌లలోనే సమాధానం చెప్పారని గుర్తుచేశారు. వాజపేయిని ప్రధానిగా, ప్రతిపక్షనేతగా అన్ని పార్టీలు గౌరవించాయని, ఆయన అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఇటీవల రాజకీయాల్లో అడవాళ్లు, అమ్మలను కూడా దూషించే కొత్త సంస్కృతి మొదలైందని, ఎంత దౌర్భాగ్యానికి దిగుతున్నారో? అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం మంచిదికాదని, దీనిని అందరూ మార్చుకోవాలని హితవు పలికారు. తాను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జాతీయ రహదారులు అభివృద్ధి చేశానని తెలిపారు. గ్రామాల్లో కూడా రోడ్లు వేస్తే బాగుంటుందని వాజపేయిని కోరానని.. ఆర్థిక మంత్రితో మాట్లాడాలని సూచిస్తే, ఆయనకు కూడా వివరించానన్నారు. జాతీయ రహదారులకు టోల్ ఉంటుందని, గ్రామాల్లో టోల్ పెడితే, తోలు తీస్తారని చెప్పానన్నారు. దీనిపై వాజపేయి స్పందించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు అనుమతి ఇచ్చారని వెల్లడించారు. పార్లమెంటులో విమర్శలు కూడా చిరునవ్వుతో స్వీకరించడం






వాజపేయి గొప్పతనమన్నారు. అంతకుముందు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు కొండపల్లిని శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీ శ్రీనివాసుల నాయుడు తదితరులు వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. వాజపేయి ప్రతిమను వెంకయ్యనాయుడికి మాధవ్ అందజేశారు.

రాష్ట్రమంత్రులు శ్రీకొండపల్లి శ్రీనివాస్, శ్రీసత్యకుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి పథంలో అత్యంత వేగంగా దూసుకెళ్తోందని ధీమా వ్యక్తం చేశారు. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి గతంలో తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలనే నేడు కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నాయని ఆయన వివరించారు. అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వాజపేయి ఆశయాలే తమకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. వాజపేయి కార్యకర్త స్థాయి నుంచి దేశ ప్రధానిగా అసాధారణ శిఖరాలకు ఎదిగిన వైనం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అవినీతికి ఏమాత్రం తావులేకుండా, పారదర్శకమైన పాలనతో భారతదేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించిన ఘనత వాజపేయికే దక్కుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయాల్లో నైతిక విలువలను పాటిస్తూ, దేశ ప్రయోజనాలే పరమావధిగా అటల్ జీ పనిచేసిన తీరు అమోఘమని ఆయన పేర్కొన్నారు. ఆయన వేసిన బాటలోనే ప్రస్తుత ఎన్డీయే, కూటమి ప్రభుత్వాలు సుపరిపాలనను ప్రజలకు చేరువ చేస్తున్నాయని మంత్రులు శ్రీనివాస్, సత్యకుమార్ వివరించారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మాధవ్ మాట్లాడుతూ, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి ఒక మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాల్లో తనదైన విశిష్ట శైలిని ప్రదర్శిస్తూ, భారతీయ జనసంఘ్ కాలం నుండి నేటి భారతీయ జనతా పార్టీ వరకు పార్టీని దేశవ్యాప్తంగా అంచెలంచెలుగా విస్తరించడంలో వాజపేయి పాత్ర అమోఘమని ఆయన పేర్కొన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీని మహావృక్షంలా తీర్చిదిద్దిన మహనీయుడు వాజపేయి అని ఆయన ప్రశంసించారు.



జిల్లా కేంద్రంలో విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వాజపేయి వంటి గొప్ప నాయకుని విగ్రహం నగర నడిబొడ్డున ఏర్పాటు కావడం జిల్లా ప్రజలకు గర్వకారణమని, ఆయన చూపిన బాటలో నడుస్తూ సుపరిపాలన అందించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని మాధవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే శ్రీమతి అతిది గజపతిరాజు మాట్లాడుతూ, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి దేశాభివృద్ధికి బలమైన పునాది వేసిన మహోన్నత దార్శనికుడుగా అభివర్ణించారు. సుపరిపాలన అంటే ఎలా ఉంటుందో లోకానికి చూపించిన వ్యక్తిగా పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన 'అజాతశత్రువు'గా పేరుగాంచి అన్ని పార్టీల గౌరవాన్ని పొందారన్నారు. దేశ గమనాన్ని మార్చిన 'స్వర్ణ చతుర్భుజి' జాతీయ రహదారి ప్రాజెక్టు, గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి కోసం 'ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన' వంటి విప్లవాత్మక పథకాలను ఆయన ప్రారంభించారని చెప్పారు. నమ్మిన సిద్ధాంతంకోసం నైతిక విలువలు, నీతి, నిజాయితీతో తన రాజకీయ జీవితాన్ని కొనసాగించారని వివరించారు. సభాధ్యక్షునిగా జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేశ్వర్మ వ్యవహరించారు.

# వెలకట్టలేని రత్నం వాజ్‌పేయి - బండి సంజయ్



భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర' విశాఖపట్నం నగరానికి చేరుకుంది. భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల వేళ, ఆయన స్ఫూర్తిని నలుదిశలా చాటాలనే లక్ష్యంతో భాజపా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ యాత్రలో భాగంగా విశాఖపట్నంలోని ప్రముఖ పార్క్ హోటల్ ఎదురుగా ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని కూటమి నేతలు ఘనంగా ఆవిష్కరించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, విశాఖ ఎంపీ శ్రీభరత్ సహా పలువురు పాల్గొన్నారు.




## దేశం గర్వించదగ్గ రత్నం వాజ్‌పేయి: కేంద్రమంత్రి బండి సంజయ్

విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన బహిరంగ సభలో కేంద్రమంత్రి శ్రీ బండి సంజయ్ ప్రసంగిస్తూ వాజ్‌పేయి సేవలను కొనియాడారు. భారతదేశం వెలకట్టలేని రత్నంగా వాజ్‌పేయిని ఆయన అభివర్ణించారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి వాజ్‌పేయి పడిన కష్టాన్ని ఆయన గుర్తుచేశారు. ఒక సామాన్య కార్యకర్తలా స్కూటర్‌పై దేశమంతా పర్యటించి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ఘనత వాజ్‌పేయిదేనని తెలిపారు. రాజకీయ ప్రత్యర్థులుసైతం గౌరవించే వ్యక్తిత్వం ఆయనదని, దేశంకోసం ప్రత్యర్థులు అప్పగించిన బాధ్యతలను సైతం భుజాన వేసుకుని నడిపించిన గొప్ప రాజనీతిజ్ఞుడు వాజ్‌పేయి అని కొనియాడారు. అణు పరీక్షలు (పోఖ్రాన్) నిర్వహించి ప్రపంచ పటంలో భారతదేశాన్ని అణుశక్తి సంపన్న దేశంగా నిలిపిన ధీశాలి వాజ్‌పేయి అని బండి సంజయ్ గుర్తుచేశారు. కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పిన తీరు అద్భుతమని, నేడు అదే స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర ద్వారా మోడీ పాక్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించారని, వాజ్‌పేయి ఆశయాలను అక్షరాలా అమలు చేస్తున్న ఏకైక నాయకుడు ప్రధాని మోడీ అని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నం నగరంపై వాజ్‌పేయికి, ప్రస్తుత ప్రధాని మోడీకి ప్రత్యేక అభిమానం ఉందని సంజయ్ పేర్కొన్నారు. సముద్రమంత విశాల హృదయం విశాఖ వాసుల సొంతమని ప్రశంసించారు. నేవీకి బలంగా, పరిశ్రమలకు ముఖద్వారంగా, విద్యా కేంద్రంగా, సాంస్కృతిక నిలయంగా విశాఖపట్నం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. విశాఖ అభివృద్ధి చెందితే ఆ ఫలాలు దేశమంతా అందుతాయని, ఈ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందన్నారు.

## రాజనీతిజ్ఞతకు నిలువుటద్దం : సత్యకుమార్

రాష్ట్ర మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వాజ్‌పేయిని ధైర్యసాహసాలు కలిగిన అరుదైన నాయకుడిగా అభివర్ణించారు. రాజకీయ పోరాటాల్లో గెలుపు ఓటములను సమా



నంగా స్వీకరించే స్థితప్రజ్ఞత ఆయన సొంతమని అన్నారు. నీతి, నిజాయతీలే పునాదిగా రాజకీయం చేసిన మహనీయులని, అటువంటి నేతలు ప్రస్తుత సమాజంలో చాలా అరుదుగా ఉంటారని వ్యాఖ్యానించారు. నేటితరం యువ నాయకులు, కార్యకర్తలు వాజ్‌పేయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పి.వి.ఎన్. మాధవ్ నాయకత్వాన్ని ఈ సందర్భంగా సత్యకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. మాధవ్ నేతృత్వంలో భాజపా అన్ని వర్గాల ప్రజలకు చేరువవుతోందని, అటల్-మోడీ సుపరిపాలన యాత్ర ద్వారా కూటమి పార్టీల నేతలను ఐక్యం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో వాజ్‌పేయి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆయన స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళుతున్నారని తెలిపారు.



### నాన్నగారి కల నెరవేరింది : మాధవ్

సభకు అధ్యక్షత వహించిన భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. విశాఖ నడిబొడ్డున తొమ్మిది అడుగుల అటల్ జీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం తనకుఎంతో ఆనందాన్ని, తృప్తిని ఇచ్చిందన్నారు. తన తండ్రి, దివంగత పి.వి. చలపతిరావుకు వాజ్‌పేయితో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండేవారని గుర్తుచేశారు. విశాఖలో వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటుచేయాలనేది తన తండ్రి చిరకాల స్వప్నమని, అదినేడు తన చేతుల మీదుగా నెరవేరడం తన కుటుంబం మొత్తానికి ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. డిసెంబర్ 11న ధర్మవరం నుంచి 'అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర'ను ప్రారంభించామని మాధవ్ వివరించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 26 కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా వాజ్‌పేయి ఆశయాలను, మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకువెళుతున్నామన్నారు. ఈ యాత్ర గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించగానే, ఆయన ఎంతో సంతోషంతో స్పందించి ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 25న అమరావతిలో జరిగే యాత్ర ముగింపు సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని మాధవ్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ రావడం నూతనోత్సాహాన్ని నింపిందన్నారు.

### దేశాభివృద్ధికి బాటలు : ఎంపీ శ్రీభరత్

విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ.. వాజ్‌పేయి హయాంలో తీసుకువచ్చిన ఆర్థిక, మౌలిక వసతుల సంస్కరణలే నేటి ఆధునిక దేశాభివృద్ధికి పునాదులు వేశాయని అన్నారు. స్వర్ణ చతుర్భుజి వంటి ప్రాజెక్టులు దేశ ముఖచిత్రాన్ని మార్చేశాయని గుర్తుచేశారు. ఎమ్మెల్యే శ్రీపి.విష్ణుకుమారరాజు మాట్లాడుతూ, భాజపా - తెలుగుదేశం కూటమిగా ఉన్నప్పుడు ఎన్నికల్లో గెలుపు సంభవించిన విషయాన్ని గుర్తు చేశారు. స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శాలను నేటి తరానికి తెలియ జేయడంతో పాటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పార్టీల మధ్య ఐక్యతకు "అటల్-మోడీ సుపరి పాలన బస్సు యాత్ర' దోహదపడుతుందన్నారు. అటల్‌జీ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తం గా పేదలకు పక్కాఇళ్లు కట్టించే ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన ఆరోగ్యరంగా నికి సంబంధించి ఆయుష్మాన్ భారత్, రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రధానమం త్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం వికసిత భారత్ లక్ష్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నాయకులు జి.వి.ఎల్. నరసింహారావు, శాసనమండలి పక్షనేత సోము వీర్రాజు, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. అలాగే భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రమేష్ నాయుడు, మట్టా ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, కార్యదర్శులు ఉమ్మడి సుజాత రాజ్, కేతినేని సురేంద్రమోహన్, విశాఖ జిల్లా బీజేపీ అధ్యక్షులు పరుశరామరాజు, అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్ సహా అన్ని జిల్లాల నాయకులు, విశాఖ నగర భాజపా శ్రేణు లు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వికసిత భారతానికి వాజపేయి సంస్కరణలే పునాది




నవభారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించి, దేశ రాజకీయాల్లో చెరిగిపోని ముద్ర వేసిన దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి సేవలు చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. నేటి వికసిత భారతదేశానికి వాజపేయి నాటి సంస్కరణలే బలమైన పునాదిగా నిలిచాయని మంత్రులు, ఎమ్మెల్యేలు, భాజపా నేతలు ఉద్ఘాటించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర అనకాపల్లికి చేరింది. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కేంద్రంలోని జలగలమదుం జంక్షన్ సమీపంలో, జాతీయ రహదారి డబుల్ ట్రంపెట్ వద్ద అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం డిసెంబరు 20న అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## అటల్ స్ఫూర్తితోనే మోడీ పాలన

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భాజపా అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ ప్రసంగించారు. వాజపేయి ఆలోచనలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకునే ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అవినీతికి ఆస్కారం లేని, మచ్చలేని నాయకుడిగా వాజపేయి చరిత్రలో




నిలిచిపోయారని కొనియాడారు. 1950ల నాటికే, పార్లమెంటులో వాజపేయి చేసిన ప్రసంగాలను చూసి, నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ "ఇతను భవిష్యత్తులో భారత ప్రధాని అవుతాడు" అని జోస్యం చెప్పిన విషయాన్ని మాధవ్ గుర్తుచేశారు. అనకాపల్లితో వాజపేయికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ, 1998లో ఇక్కడ జరిగిన బహిరంగ సభ 'నభూతో నభవిష్యతి' అన్న రీతిలో జరిగిందని, అది నేటికీ ప్రజల మదిలో మెదులుతోందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు కోసం వాజపేయి సాహసోపేతంగా 'చలో కాశ్మీర్' పిలుపునిచ్చారని, 1980లో భారతీయ జనతా పార్టీని స్థాపించి తన జీవితాన్ని దేశ సేవకే అంకితం చేశారని వివరించారు. అటల్ ఆలోచనలకు, మోడీ ఆచరణ తోడై దేశంలో సుపరిపాలన సాగుతోందని అభిప్రాయపడ్డారు.

## దార్శనికుడు

అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ మాట్లాడుతూ, వాజపేయి విగ్రహం ఏర్పాటుచేసిన ఈ ప్రాంతాన్ని ఒక పార్కుగా అభివృద్ధి చేస్తామని హామీఇచ్చారు. దేశం కోసం పెళ్లికూడా చేసుకోకుండా, జీవితాంతం బ్రహ్మచారిగా ఉంటూ సమాజ శ్రేయస్సుకే కట్టుబడ్డారని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో 19 నెలల పాటు జైలుజీవితం గడిపిన పోరాట యోధుడు వాజపేయి అని గుర్తుచేశారు. భారతదేశాన్ని శక్తి



వంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో, జాతీయ రహదారుల అనుసంధానం (స్వర్ణ చతుర్భుజి), గ్రామీణ సడక్ యోజన, సర్వశిక్షా అభియాన్, గ్యాస్, టెలికం విప్లవాలకు ఆద్యుడు వాజపేయినే అని వివరించారు. మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లుగా వాజపేయి అడుగుజాడల్లోనే అద్భుతమైన పాలన అందిస్తోందని అన్నారు.



## తెలుగువారితో ఆత్మీయ అనుబంధం

జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీకొల్లు రవీంద్ర మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఉన్నతికి వాజపేయి ఎంతో కృషిచేశారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీ రామారావుతో వాజపేయికి అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండేవని తెలిపారు. ఎన్టీఆర్‌ను ఎంతగానో అభిమానించే వాజపేయి, ఆయనకు కష్టం వచ్చిన ప్రతిసారీ అండగా నిలిచారన్నారు. అలాగే చంద్రబాబు నాయుడితో కలిసి పనిచేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి సహకరించారని పేర్కొన్నారు. వాజపేయి చూపిన మార్గాలు, ప్రవేశపెట్టిన పథకాలు నేడు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అమరావతిలో డిసెంబర్ 25న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వాజపేయి విగ్రహావిష్కరణ జరగనుందని వెల్లడించారు.

## హిమాలయాలంతటి వ్యక్తిత్వం

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, వాజపేయి వ్యక్తిత్వం హిమాలయాల కంటే ఎత్తైనదని అభివర్ణించారు. ప్రధానమంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన నిస్వార్థ నాయకుడు అటల్‌జీ అని కొనియాడారు. ఎటు



వంటి స్వార్థం లేకుండా, నీతి నియమాలకు కట్టుబడి పాలన సాగించిన మహనీయుడని, నేటి రాజకీయ నాయకులకు ఆయనొక ఆదర్శమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తున్నామని తెలిపారు.

## భారతరత్న సర్కిల్‌గా నామకరణం

అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, వాజపేయి విగ్రహావిష్కరణ తన జీవితంలో మరిచిపోలేని అనుభూతిని మిగిల్చిందని, తన చిరకాల కోరిక నెరవేరిందని ఉద్వేగంగా చెప్పారు. గతంలో వాజపేయి ప్రతిపక్ష నాయకుడిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు, తాను అందులో సభ్యుడిగా పనిచేయడం ద్వారా ఆయనతో అపారమైన అనుభవం గడించానని కొణతాల గుర్తుచేసుకున్నారు.

## సంస్కరణల ఆద్యుడు

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ, వాజపేయి దేశానికి చేసిన సేవలు ఎన్ని చెప్పినా తక్కువేనని అన్నారు. అనేక నూతన సంస్కరణలు, విధానాలను తీసుకొచ్చి దేశగతిని మార్చారని కొనియాడారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను కలుపుతూ జాతీయ రహదారులను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నేటి ఆధునిక భారతదేశం ఈస్థితిలో ఉందంటే దానికి ప్రధాన కారణం వాజపేయి దూరదృష్టేనని స్పష్టంచేశారు. వాజపేయి చరిత్రను, ఆయన చేసిన సేవలను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, సుందరపు విజయకుమార్, కే.ఎస్.ఎన్.ఎస్. రాజులు పాల్గొని వాజపేయి సేవలను కొనియాడారు. భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, బీజేపీ నాయకులు రమేష్ నాయుడు, సయ్యద్ బాషా, రవిరాజ్, చొక్కాకుల వెంకటరావు, పలకా రవి, గంగుపాం నాగేశ్వరరావు సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశానికి దిశానిర్దేశం చేసిన అటల్‌జీ





వాజపేయి ఈ దేశానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి అని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ అన్నారు. కాకినాడ రామారావుపేట మూడు లైట్ల జంక్షన్లోని మున్సిపల్ వాటర్‌వర్క్స్ ప్రాంగణంలో డిసెంబరు 21న ఏర్పాటుచేసిన వాజపేయి విగ్రహావిష్కరణ సభకు ఆయన విచ్చేశారు. మంత్రి సత్యకుమార్‌యాదవ్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీలు కర్రిపద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా కూటమి నేతలతో కలిసి సభాస్థలికి అటల్ మోడీ సుపరిపాలన బస్సు యాత్రతో తరలి రాగా, బైక్ ర్యాలీతో కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. ఆనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్రఅధ్యక్షుడు మాధవ్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి దేశానికే అటల్‌జీ అంకితమయ్యారన్నారు బ్రహ్మచారిగా 70 ఏళ్లపాటు సేవలందించారని కొనియాడారు. 60 ఏళ్లపాటు పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని, ఈ రికార్డు ఎవరు సాధించలేరని కొనియాడారు.




సాధారణ మధ్యతరగతి కుటుంభం నుంచి వచ్చి కృషి, పట్టుదల ,క్రమశి క్షణతో ప్రధాని గా ఎదిగిన మహోన్నతనేత వాజపేయి అన్నారు. ఆయనను మించిన నేతలు మరెక్కడ కనపడరు అని కొనియాడారు ఆనాటి కాంగ్రెస్ విధానాలను ఎండగడుతూ వాజ్‌పేయి అన్ని పార్టీలను కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. వాజ్‌పేయి సంస్కరణలు నేటికీ అమలవుతున్నాయన్నారు. ఏపీలోని ప్రతిజిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలు ఏర్పాటు చేయడమే శతాబ్ది ఉత్సవాల లక్ష్యమని పేర్కొన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంస్కరణలు అమలు చేసిన ఘనత వాజ్‌పేయికు దక్కుతుందని అన్నారు. ఏనాడూ ఆయన అధికారం కోసం పాకులాట లేదని ఒక్కఓటుతో అధికారాన్ని పోగొట్టుకున్నా వెనక్కు తగ్గలేదన్నారు.

మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ హిమాలయమంత వ్యక్తిత్వం కలిగిన నాయకుడు వాజపేయి అని కొనియాడారు. ఆయన స్ఫూర్తి దాత.. అభివృద్ధి ప్రధాత అని అన్నారు. దేశమంతా రహదారులు నిర్మిస్తే నేడు మరింత విస్తరించేలా వాటిని మోడీ నిర్మించారన్నారు. కేంద్రం



నుంచి సంపూర్ణ సహకారంతో ఏపీలో మెట్రో రైలు నిర్మాణం జరగబోతోందన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, దేశానికి దిశానిర్దేశం చేసిన ఏకైక నేత అటల్ బిహారీ వాజ్‌పేయిగా అభివర్ణించారు. దేశాన్నీ అభివృద్ధి చేసిన ప్రధానిగా వాజ్‌పేయి గుర్తుండిపోతారన్నారు.సాధారణ స్థితి నుంచి అసాధారణ స్థాయికి ఎదిగిన మహెన్నత వ్యక్తి అన్నారు. వాజ్‌పేయి అజాతశత్రువు అని, వర్గ, వర్ణ,కుల, భావజాలాలు లేని నిత్యకృషీవలుడని అన్నారు. పది సార్లు ఎంపీగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యునిగా, మూడుసార్లు కేంద్ర మంత్రిగా, మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన ఘనత కేవలం ఆయన ఒక్కరికే దక్కింన్నారు ప్రజల కష్టాలు, కన్నీళ్లు, రైతుల కడగండ్లుచూసి సహజంగా కవి అయిన వాజ్‌పేయి వాటిని కవిత రూపంలో పార్లమెంటులో వినిపించి వాటి పరిష్కారానికి నిరంతర కృషిచేసే వారని కొనియాడారు. ఆపజయాన్ని ఒప్పుకునే నేతకాదు అన్నారు. ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిస్ఫూర్తి దాతగా మిగిలారన్నారు. రూరల్ కనెక్టివిటీ హైవే కనెక్టివిటీ, రోడ్డు కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ, హైవే కనెక్టివిటీ చివరికి పొలిటికల్ కనెక్టివిటీ కూడా సాధించిన ఘనత వాజపేయికి మాత్రమే దక్కింది అన్నారు. ఆయన జీవితంలో ఒక అవినీతి ఆరోపణ లేదని స్వార్ధంఅంటే ఏమిటో తెలియనినేతగా ఉన్నారని, ఆయన విగ్రహం కాకినాడలో ఏర్పాటుచేస్తే ప్రతిపక్షంకూడా అంగీకరించింది అంటే ఆయన మహెన్నత్వాన్ని అందరూ తెలుసుకోవాలన్నారు.



ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో వాజపేయి పాటించిన విలువల్లో పది శాతం అయినా నేటి రాజకీయాల్లో ఆచరించాలన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధిలో వాజపేయి పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే పంతం నానాజీ గుర్తు చేశారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఒకగొప్పవ్యక్తి విగ్రహం కాకినాడలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పేరా బత్తుల రాజశేఖరం, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహెూన్నత నేత వాజపేయి అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య, ఏపీ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, భాజపా నేతలు పైడా కృష్ణమోహన్, ముత్తా నవీన్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురా లు నిషిధారాజు, జిల్లా మీడియా కోఆర్డినేటర్ గుమ్మలపల్లి నారాయణరావు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్పేయి విగ్రహావిష్కరణ :

కాకినాడ రామారావుపేట మూడు లైట్ల జంక్షన్ లోని నగరపాలకసంస్థ వాటర్ వర్క్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాజ్పేయి విగ్రహావిష్కరణసభ వేలాది మంది కూటమి నాయకులు, అటల్ అభిమానుల మధ్య ఘనంగా సాగింది. పార్టీ అధ్యక్షుడు మాధ వ్, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ కూటమి ప్రజాప్రతినిధులతో సర్పవరం నుంచి సభాస్థలికి అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్రతో తరలి వచ్చారు. బీజేపీ శ్రేణులు బైక్ ర్యాలీ మధ్య ఘనస్వాగతం పలికారు. మాధవ్, సత్యకుమార్ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించి ' పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# అజాత శత్రువు అడుగుజాడలే మనకు శ్రీరామరక్ష






రాజకీయాలకు అసలైన నిర్వచనంచెప్పిన మహనీ యుడు, మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి అని ఛత్తీస్‌గఢ్ ముఖ్య మంత్రి శ్రీవిష్ణుదేవ్‌సాయి కొనియాడారు. తూర్పు గోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం లోని ఏవిఏ రోడ్డు, జాగృతి సెంటర్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్‌వర్మ, ఏపీ మంత్రులు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తొలుత ఆయన భాజపా పతాకాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## అటల్ వల్లే ఛత్తీస్‌గఢ్ ఉనికి

అనంతరం జరిగిన భారీ బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీవిష్ణుదేవ్ సాయి ఉద్వేగభరితంగా మాట్లాడారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల వేళ, రాజమహేంద్రవరంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. నేడు ఛత్తీస్‌గఢ్ ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఉందంటే దానికి ప్రధాన కారణం అటల్ బిహారీ వాజ్‌పేయేనని గుర్తు చేశారు. ఆ మహనీయుడికి కృతజ్ఞతగా తమ రాష్ట్ర నూతన రాజధానికి 'అటల్ నగర్' అని నామకరణం చేశామని వెల్లడించారు. 'అటల్–మోడీ సుపరిపాలన బస్ యాత్ర' ద్వారా ఇక్కడికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ గడ్డపై అడుగుపెట్టగానే కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) నాయకులు తనకు పలికిన ఘన స్వాగతం చూస్తుంటే.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లతో తమ మైత్రి ఎంత బలంగా ఉందో అర్థమవుతోందని విష్ణుదేవ్ సాయి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య స్నేహసంబంధాలు మరింత దృఢపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆంధ్రా నుండి ఛత్తీస్‌గఢ్ రాజధాని అటల్ నగర్‌కు కేవలం 5 గంటల్లో చేరుకునేలా అంతర్రాష్ట్ర రహదారి నిర్మాణం జరుగుతోందని, ఇది ఇరు రాష్ట్రాల అభివృద్ధికి వారధిగా నిలుస్తుందని తెలిపారు. తమ రాష్ట్రంలో అపారమైన సహజ వనరులు ఉన్నప్పటికీ, గతంలో నక్సలిజం కారణంగా అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందలేదని, కానీ ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీసుకున్న దృఢమైన నిర్ణయాల వల్ల నక్సలిజాన్ని అంతమొందించగలిగామని వివరించారు. గోదావరి తీరాన అట









ల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ మాధవ్ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

### ఎంతచెప్పినా తక్కువే : శ్రీనివాస్ వర్మ

కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ.. వాజ్‌పేయి గురించి ఎంతచెప్పినా తక్కువేనని అన్నారు. ప్రధానిగా ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వచ్చినా, అనైతిక రాజకీయాలకు పాల్పడకుండా రాజీనామా చేసి, నైతిక విలువలకు కట్టుబడిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. మోదీ అందిస్తున్న సుపరిపాలనకు స్ఫూర్తి వాజ్‌పేయ్ అన్నారు. సమాజంలో అట్టడుగు వారికి సంక్షేమ పథకాలు అందేలా వాజ్ పేయ్ శ్రీకారం చుట్టారన్నారు.

### అందరివాడు అటల్ - పురందేశ్వరి

రాజమండ్రి ఎంపీ శ్రీమతి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. వాజ్‌పేయి కేవలం ఒక పార్టీకి చెందిన వ్యక్తికాదని, ఆయన ప్రతి భారతీయుడికి స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి జిల్లాలోనూ ఆ మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని భాజపా నిర్ణయించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన సమయంలో పార్లమెంట్‌లో నెహ్రూ ఫోటోను తొలగిస్తే, తిరిగి దానిని యధాస్థానంలో పెట్టించిన ప్రజాస్వామ్యవాది వాజ్‌పేయి అని గుర్తు చేశారు. మన గతాన్ని మరిచిపోతే మన ఉనికిని కోల్పోయినట్లేనని ఆమె వ్యాఖ్యానించారు.





ముఖ్యంగా తన తండ్రి, దివంగత ఎన్టీ రామారావు గారికి వాజ్‌పేయితోఉన్న అనుబంధాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు.

### అణుశక్తి నుండి నైతిక విలువల వరకు

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వాజ్‌పేయి బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ఆయనో గొప్ప కవి, మృదుభాషి, స్నేహశీలి, అద్భుతమైన రాజనీతిజ్ఞుడు అని అభివర్ణించారు. గోవా విముక్తి ఉద్యమంలో వాజ్‌పేయి పోరాటం మరువలేనిదన్నారు. 1961లోనే దేశానికి అణుశక్తి ఆశ్యకతను వినిపించి, తాను ప్రధాని అయ్యాక పోఖ్రాన్ అణు పరీక్షలు జరిపి ప్రపంచానికి భారత్ సత్తాను చాటారని కొనియాడారు.

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వాజ్‌పేయి శాంతమూర్తి, దేశపరిరక్షకుడిగా భారత ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. 28 పార్టీలతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి ఎలాంటి విబేధాలు లేకుండా అత్యంత సమన్వయంతో నడిపారు. ఆయన పార్లమెంటులో చేసిన ప్రసంగాలు సందర్భోచితంగా ఉంటాయి. భారత్‌ను అణుశక్తిదేశంగా ప్రకటించి, లాహోర్‌కు బస్సు–యాత్ర ద్వారా శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నించారు. కార్గిల్ యుద్ధంలో పోరాడి విజయం సాధించారు. ప్రజలంతా స్ఫూర్తి చెందాల్సిన నాయకులు వాజ్‌పేయిగా పేర్కొన్నారు.

### దేశ రక్షణలో వాజ్‌పేయి స్ఫూర్తి:

ఎంపీ పాకా వెంకటసత్యనారాయణ, మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. భారత్‌పై ఉగ్రమూకలు దాడి చేసిన 24 గంటల్లోనే పాకిస్థాన్‌లోకి చొరబడి సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా బుద్ధి చెప్పిన మోదీ ప్రభుత్వ తెగువ వెనుక వాజ్‌పేయి స్ఫూర్తిఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అవినీతిమయం చేసిందని, ఉగ్రవాదానికి పరోక్షంగా ఊతమిచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో దేశం భ్రష్టుపడుతున్న సమయంలో, కాంగ్రెసేతర పార్టీలను ఏకం చేసి ప్రత్యామ్నాయ శక్తిగా భాజపాని నిలబెట్టిన దార్శనికుడు వాజ్‌పేయి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, భాజపానాయకులు బొమ్ముల దత్తు, పొట్లూరి రామ్మోహనరావు, అడబాల రామకృ

# దేశాభివృద్ధికి అటల్‌జీ బలమైన పునాది






కాంగ్రేసేతర ప్రభుత్వంతోనూ దేశంలో అద్భుతమైన సుపరిపాలన అందించడం సాధ్యమని నిరూపించిన ధీశాలి అటల్ బిహారీ వాజ్‌పేయి అని తమిళనాడు మాజీ భాజపా అధ్యక్షులు శ్రీ కె.అన్నామలై కొనియాడారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న అటల్–మోదీ సుపరిపాలన యాత్ర' డిసంబరు 22న ఏలూరుకు చేరింది. ఈ సందర్భంగా ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ సెంటర్ వద్ద భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని అన్నామలై, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, తమిళనాడు బీజేపీ అధ్యక్షులు అన్నామలై, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్, మంత్రి కొల సుపార్థసారథి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, నిర్మల కిశోర్ తదితర ఎన్డీయే కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిథి అన్నామలై మాట్లాడుతూ, నాటి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీని జైలులో అన్యాయంగా చంపివేయడంపై చలించి, ఆ ఆశయ సాధన కోసమే వాజ్‌పేయి రాజకీయాల్లోకి వచ్చారు. పార్లమెంటులో కేవలం ఇద్దరు సభ్యులతో ప్రారంభమైన భాజపా ప్రస్థానం నేడు దేశాన్ని తిరుగులేని శక్తిగా పాలిస్తోందంటే దానికి అటల్‌జీ వేసిన బలమైన పునాదులే కారణం అన్నారు. 1999లో వాజ్‌పేయి ప్రధానిగా, ఎన్డీయే కన్వీనర్‌గా చంద్రబాబు ఉన్నారని ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రాష్ట్రంలో 19 వాజ్‌పేయి విగ్రహాలు ఏర్పాటు కావడం గొప్పవిషయం అన్నారు. ఈ నెల 25న సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మరో భారీ విగ్రహావిష్కరణ జరగనుండటం నిబద్ధతకు నిదర్శనం అన్నారు. "13 రోజులు, 13 నెలలు ప్రధానిగా పనిచేసినా, ఆ తర్వాత 1999 నుండి 2004 వరకు పూర్తి కాలం పదవిలో ఉండి రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు వాజ్‌పేయి నిలువుటద్దంగా నిలిచారని పేర్కొన్నారు. నేషనల్ హైవే డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా దేశవ్యాప్తంగా కనెక్టివిటీ పెంచి అభివృద్ధికి బాటలు వేశారు. రాష్ట్రవ్యాప్తంగా అటల్–మోడీ సుపరిపాలన యాత్రను నిర్వహిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్న పి.వి.ఎన్. మాధవ్ కృషి మరువలేనిది అని అభినందించారు.

## నైతిక విలువలకు కేరాఫ్ అడ్రస్

కేంద్రమంత్రి శ్రీభూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ, అటల్ జీ నైతిక విలువలకు కేరాఫ్ అడ్రస్ అన్నారు. ఒక్కఓటుతో పదవి పోతుందని తెలిసినా విలువలకోసం ప్రధాని పదవినే త్యాగం చేసిన హిమాలయమంతటి వ్యక్తిత్వం ఆయనది అన్నారు. రాజకీయాల్లో విలువలు క్రమంగా క్షీణిస్తున్న తరుణంలో, వాజ్‌పేయి తన నిజాయితీతో ఆదర్శంగా నిలిచారు. ఆయన రాజకీయ జీవితం అవినీతి మరక లేని తెల్లని కాగితం






లాంటిది. ఏదేశ వత్తిడికి తలొగ్గక పోఖ్రాన్‌లో అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి అటల్ బిహారీ వాజ్‌పేయి అని కొనియాడారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ గళాన్ని ఆయన బలంగా వినిపించారు. పొరుగుదేశమైన పాకిస్తాన్‌తో శాంతిని కాంక్షించి 'లాహోర్ బస్సుయాత్ర' చేపట్టినప్పటికీ, కార్గిల్ యుద్ధం రూపంలో దెబ్బ తగిలినప్పుడు శత్రువుకు దీటైన సమాధానం చెప్పిన గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు.

**రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో విగ్రహాల ఏర్పాటు : పి.వి.ఎన్. మాధవ్.**

కాపాడారు. 1998 పోఖ్రాన్ అణు స్ఫోటాలు భారత రక్షణాన్ని బలోపేతం చేశాయి. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ విభాగాలు ఉదారీకరణ, ఎఫ్‌డిఐ పెంపు. గ్రామీణ మౌలిక సదుపాయాలు (ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన) పేదలకు మేలు చేశాయి. ఐటీ, బయోటెక్ విభాగాలు ప్రోత్సహించారని అన్నారు.

**సుపరిపాలనకు నాంది...**

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని, ఆయన వేసిన పునాదులపైనే నేడు మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, అప్పాట్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, నిర్మల కిశోర్, భాజపా జిల్లా అధ్యక్షులు చేటపల్లి విక్రమ్ కిశోర్, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు చైర్మన్లు, భాజపా, టీడీపీ, జనసేన పార్టీల ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.







భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపివిఎన్ మాధవ్ మాట్లాడుతూ, రాబోయే తరాలకు అటల్‌జీని స్ఫూర్తిప్రదాతగా నిలిపేందుకు రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎన్డీఏ కూటమి నాయకుల సహకారం ఈ విషయంలో అభినందనీయమన్నారు. గోల్డెన్ క్వాడ్రిలాటరల్ రహదారులు, టెలికాం విప్లవం, ఆర్థిక వృద్ధి (6–8%) సాధించారు. కేంద్ర–రాష్ట్రాల మధ్య సహకారం పెంచారు. విపక్షాలతో సమవాదం చేసి, జాతీయ ఏకత్వాన్ని



# వాజ్‌పేయి అందరికీ ఆదర్శప్రాయుడు



మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శప్రాయుడని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ' అటల్ మోడీ సుపరిపాలన యాత్ర ' భీమవరం చేరింది. ఇందులో భాగంగా ఉండి బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాన్ని కేంద్ర మంత్రులు శ్రీ రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ముందుగా భీమవరం పట్టణం పల్లెటూరి ఆప్యాయతకు, పట్టణ నాగరికతకు నిలయమని కొనియాడారు. రాజకీయ విలువకు చిరునామా వాజ్‌పేయిగా అభివర్ణించారు. రాజకీయాలను విలువలతో, భారతీయ సంప్రదాయాలతో జోడించి సుపరిపాలనకు పునాది వేసిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయిగా అభివర్ణించారు. వాజ్‌పేయి జయంతిని ప్రతి సంవత్సరం సుపరిపాలన దినోత్సవంగా జరుపుకోవడం భారత ప్రజలకు గర్వకారణంగా పేర్కొన్నారు. భారతదేశ రోడ్డు నెట్‌వర్క్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత వాజ్‌పేయిదేనని అన్నారు. "దేశంలోని నాలుగు దిక్కులను కలిపే స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా నాలుగు లైన్ల హైవేలను నిర్మించి, కనెక్టివిటీకి సరికొత్త అర్థం చెప్పారు. అలాగే ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికోసం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దార్శనికుడు ఆయన," అని కొనియాడారు. నేడు కూటమి ప్రభుత్వంలో చిన్న పార్టీ అయినా, పెద్ద పార్టీ అయినా అందరికీ సముచిత స్థానం లభిస్తోందని, ఇది వాజ్‌పేయి నేర్పిన ఎన్డీయే ధర్మమని పేర్కొన్నారు.




## విలువల రాజకీయం.. త్యాగ నిరతి

కేంద్ర సహాయ మంత్రి శ్రీభూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, అటల్ జీ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవించే మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. "నైతిక విలువల కోసం ఒక్క ఓటు తక్కువైనా ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప సంస్కృతి ఆయనది. 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు ప్రధానిగా ఉండి, ఆ తర్వాత పూర్తి కాలం దేశానికి దిశానిర్దేశం చేశారు," అని గుర్తు చేశారు. పాకిస్తాన్‌తో శాంతి కోసం లాహోర్ బస్సు





యాత్ర చేపట్టిన 'శాంతి కార్మికుడు' ఒకవైపు, ప్రపంచ దేశాల హెచ్చరికలను లెక్కచేయకుండా పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించిన 'ధీశాలి' మరోవైపు.. ఇలా వాజ్‌పేయి బహుముఖ ప్రజ్ఞా శాలి అని ఆయన వివరించారు.

మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ మా ట్లాడుతూ భారత రాజకీయాల్లో వాజ్ పేయి చెరగని ముద్ర వేశారని అన్నా రు. ఒక్క ఓటుతో ఓడిపోతామని తెలిసికూడా రాజీనామా చేసి విలువలు క్షీణిస్తోన్న రాజకీయాలకు మరల ఊపిరి పోసిన నేతగా కొనియాడారు. అధికారం బాధ్యతగా స్వీకరించి ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందచేసే కర్తవ్యాన్ని అందిరికీ బోధించిన ఆదర్శనేతగా పేర్కొన్నారు. వాజ్‌పేయి మార్గంలోనే నేడు ప్రధాని మోదీ నాయకత్వంలో ఆ కనెక్టివిటీ ఎక్స్‌ప్రెస్ హైవేలుగా రూపాంతరం చెందుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. వాజ్‌పేయి వేసిన పునాదులపైనే నేడు నవ భారతం నిర్మిత మవుతోందని ఆయన స్పష్టం చేశారు.

## అజాతశత్రువు - అవినీతి రహిత పాలన

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ, 70 ఏళ్ల సుదీర్ఘ రాజకీయజీవితం లో ఒక్క అవినీతి మచ్చకూడా లేని అజాతశత్రు వు వాజ్‌పేయి అని అన్నారు. పార్లమెంటులో ఆయన గంభీరమైన ప్రసంగాల ను చూసి అప్పటి ప్రధాని నెహ్రూ సైతం "ఈయన భవిష్యత్తులో దేశ ప్రధ–ాని అవుతారు" అని జోస్యం చెప్పారని గుర్తు చేశారు. చైనా దురాక్రమణను ఎదిరించ డంలో ఆయన చూపిన సాహసం చిరస్మరణీయ మని, నేటి కూటమి ప్రభుత్వం ఆయన ఆశ యా లకు అనుగుణంగానే సుప రిపాలన అందిస్తోం దని తెలిపారు.

## ఉత్సాహంగా బైక్ ర్యాలీ

విస్సాకోడేరు వంతెన వద్ద నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ ఉండి బై–పాస్ వరకు ఉత్సాహంగా సాగింది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు, ఎమ్మెల్యేలు ఆరమిల్లి రాధాకృష్ణ, పితాని సత్యనారాయణ, జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, కూటమి నేతలు మంతెన రామరాజు, సాల గ్రామ లక్ష్మి ప్రసన్న, కోటికలపూడి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. ఈ యాత్ర ద్వారా వాజ్‌పేయి ఆశయాలను స్మరించుకోవడమే కాకుండా, రాబోయే రోజుల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతామనే సంకేతాన్ని కూటమి నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లారు.







# జేష్టకార్యకర్తలకు ఘనంగా సన్మానం




పార్టీలు, నాయకులు, కార్యకర్తలు సంస్కారవంతమైన రాజకీయాలు చేయాలని, దేశం, జాతీయవాదమే ముఖ్యమని మాజీ ఉపరాష్ట్రపతి శ్రీవెంకయ్య నాయుడు అన్నారు. కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలోని ఆయాన కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన జన్‌సంఘ్ జేష్టకార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో భాజపా అధికారంలోకి వచ్చిన తరువాత ప్రపంచంలోనే అగ్రగామి దేశాల సరసన భారతదేశం నిలిచిందన్నారు. 12 బహుళజాతి కంపెనీలకు సీఈవోలుగా మన సంతతికి చెందినవారు ఉండటమే అందుకు నిదర్శమన్నారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన తరువాత దేశంలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకువచ్చారన్నారు. ఒక్కరక్తం బొట్టుకూడా నేలమీద పడకుండా అయోధ్య రామమందిరం నిర్మించామన్నారు. ఆర్టికల్ 371ను రద్దు చేశామన్నారు. త్రిపుల్ తలాక్‌ను రద్దు చేశారన్నారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు విశేషంగా కృషిచేస్తున్నారని తెలియజేశారు. దేశంలో ఉగ్రవాద దాడులు, ఉగ్రవాదం తగ్గిందన్నారు. పాకిస్థాన్ మాత్రం నిరుత్సాహం, నిస్పృహల్లో ఉంటూ పహల్గాం వంటి దాడులకు పాల్పడుతుందన్నారు. అటువంటి పాకిస్తాన్‌కు సిందూర్ తిరిగి సమాధానం చెప్పడం జరిగిందని తెలియజేశారు. రాజకీయాల్లో వ్యక్తులు, పార్టీలు ముఖ్యం కాదన్నారు. జాతీయవాదం, దేశమే ప్రధానమని తెలియజేశారు. తాను పదవులకు రాజీనామా చేశానని, పెదవులకు కాదన్నారు. రాజకీయాల్లో వారసత్వం కాదని, జవసత్వం కావాలన్నారు. రాజకీయాల్లో బూతులు మాట్లాడిన నాయకులకు ప్రజలు పోలింగ్ బూతుల్లో బుద్ధి చెప్పారని పరోక్షంగా వైసీపీని ఉద్దేశించి ఆయన అన్నారు. బీహార్ ఎన్నికల్లో ఓట్లుచోరీ అంటూ నానా యాగి చేసిన కాంగ్రెస్ ఓటమితో తోక ముడిచిందన్నారు.

## హనుమంతుడి పాత్ర పోషించారు

రాష్ట్ర భాజపా అధ్యక్షుడు శ్రీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ పార్టీకోసం దశాబ్దాలుగా నిస్వార్థంగా పనిచేసిన జ్యేష్ఠ కార్యకర్తలపై ప్రశంసల వర్షం కురిపించారు. రామాయణంలో రాముడి విజయం వెనుక హనుమంతుడి పాత్ర ఎంత కీలకమో, భాజపా విజయ ప్రస్థానంలో సీనియర్ కార్యకర్తల పాత్ర కూడా అంతే గొప్పదని, వారు సాక్షత్తు హనుమంతుని వంటివారని అభివర్ణించారు. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, రాజకీయంగా ఎటువంటి ఆదరణలేని సమయంలో కూడా ఏటికి ఎదురీది, అవమానాలను భరించి పార్టీ జెండాను మోసిన జ్యేష్ఠ కార్యకర్తల అలుపెరగని కృషిని, త్యాగాలను గుర్తించి గౌరవించడానికే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. తమ సేవలకు తగిన గుర్తింపు లభించలేదని, తమకు గౌరవం దక్కలేదని ఏ ఒక్క సీనియర్ కార్యకర్త మనసులోనూ చిన్నపాటి వెలితి కూడా ఉండకూడదన్నదే తమ ఉద్దేశమని ఆయన భరోసా ఇచ్చారు. దేశంలోని ఇతర కుటుంబ పార్టీల వలె కాకుండా, ఒక సామాన్య కార్యకర్త అంచలంచెలకూ ఎదుగుతూ, అనేక మజిలీలు దాటి అత్యున్నత స్థానాన్ని అలంకరించే అవకాశం కేవలం భారతీయ జనతా పార్టీలోనే సాధ్యమని ఉద్ఘాటించారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం మన ప్రధాని నరేంద్ర మోదీ అని, ఆయన ప్రస్థానాన్నిచూస్తే పార్టీ వేరు, కార్యకర్త వేరు కాదనే విషయం స్పష్టంగా అర్థమవుతుందని కార్యకర్తల్లో స్ఫూర్తి నింపారు.



## అసాధ్యాలను సుసాధ్యం చేశారు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించడం భారతీయ జనతా పార్టీ డీఎన్ఏలోనే ఉందని సగర్వంగా ప్రకటించారు. రాజకీయాల్లో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం భాజపాకు ఒక అలవాటుగా మారిందని, అందులో భాగంగానే పార్టీ కోసం శ్రమించిన సీనియర్లను గుర్తించి ఇలాంటి ఃఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం ఎంతో హర్షణీయమని కొనియాడారు. కేవలం రెండు సీట్ల నుండి ప్రస్థానం మొదలుపెట్టి, సుదీర్ఘ పోరాటం, ఎన్నో ఆటుపోట్ల తర్వాత నేడు దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించడం వెనుక లక్షలాదిమంది కార్యకర్తల చెమట చుక్కలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తన గతాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. తాను విద్యార్థి దశలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నుంచి పనిచేసినప్పటి మధుర స్మృతులను, నాటి పోరాట అనుభవాలను సభలో పంచుకున్నారు. కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించి నేడు మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం వెనుక పార్టీ నేర్పిన క్రమశిక్షణే కారణమని, కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## కాలమే సమాధానం చెప్పింది

హర్యానా గవర్నర్, సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ తనరాజకీయ ప్రారంభ దినాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగంతో ప్రసంగించారు. తాను భారతీయ జనతా పార్టీలో చేరిన కొత్తలో, అప్పటి ఇతర పార్టీల ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు తనను చూసి ఎంతో హేళన చేసేవారని చెప్పారు. అసలు మీ పార్టీ ఎప్పుడైనా అధికారంలోకి వస్తుందా? కనీసం మీరు చనిపోయే నాటికైనా ఢిల్లీ పీఠం ఎక్కుతుందా? అని అవహేళనగా మాట్లాడేవారని గుర్తు చేసుకున్నారు. నాడు ఎగతాళి చేసిన వారికి కాలమే సమాధానం చెప్పిందని, కార్యకర్తల పట్టుదల వల్లే ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో అధికారంలో ఉండి సుపరిపాలన అందిస్తోందని, నాడు అవమానించిన వారే నేడు అబ్బురపడేలా పార్టీ ఎదిగిందని ఆయన గర్వంగా పేర్కొన్నారు.




ఈ సమావేశంలో సామాజిక సమరసతా వేదిక జాతీయ కన్వీనర్ శ్రీశ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, పార్టీలోని సీనియర్ నాయకులు కేవలం పదవులకే పరిమితం కాకుండా, కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని, వారికి అండగా నిలవాలని సూచించారు. అనంతరం పూర్వపు సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీవేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, మనం ఇప్పుడు ప్రభుత్వ వ్యవస్థలో భాగస్వామ్యం అయ్యామని, కాబట్టి బాధ్యత మరింత పెరిగిందన్నారు. కేవలం పార్టీ నాయకులుగానే మిగిలిపోకుండా, ప్రజల సమస్యలు తీర్చే నిజమైన ప్రజానాయకులుగా ఎదగాలని హితవు పలికారు. శాసన మండలి భాజపా పక్షనేత శ్రీసోము వీర్రాజు మాట్లాడుతూ, భాజపా కార్యకర్తలంతా క్రమశిక్షణతో పనిచేయడం అలవాటుగా మారుతుందని, ఈ అలవాటు జీవితంలో ఉన్నత స్థానాలు చేరేందుకు దోహదపడుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంతమే పునాదిగా ప్రతిఒక్కరూ పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

♣♣♣



## చొరబాటుదారుల గుర్తింపు, బహిష్కరణే లక్ష్యంగా

# ఓటరు జాబితా ప్రక్షాళన



మన దేశం 1951, 1971, 1991, 2011 సంవత్సరాల్లో క్రమబద్ధంగా జనాభా లెక్కలను నిర్వహించింది. ఇప్పుడు నేను మీ ముందు ఉంచబోయేది ఆ జనాభా లెక్కల నివేదికల యొక్క వాస్తవ విశ్లేషణ మాత్రమే, ఇది నా వ్యక్తిగత వివరణ కాదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, మన జనాభా లెక్కల్లో సంప్రదాయబద్ధంగా మతానికి సంబంధించిన ప్రశ్నను చేర్చడం జరుగుతోంది. 1951లో ఈ నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటో నాకు తెలియదు, కానీ అది కచ్చితంగా మా పార్టీ తీసుకున్న నిర్ణయం అయితే కాదు, ఎందుకంటే ఆ సమయంలో మా పార్టీ ఇంకా ఉనికిలోనే లేదు.

అధికారిక రికార్డులను మనం పరిశీలిస్తే, 1951 జనాభా లెక్కల ప్రకారం హిందువులు మొత్తం జనాభాలో 84% ఉండగా, ముస్లింలు 9.8%గా ఉన్నారు. కాలక్రమేణా ఈ నిష్పత్తిలో పెను మార్పులు వచ్చాయి. 1971 నాటికి హిందువుల వాటా 82%కి తగ్గింది, అదేసమయంలో ముస్లింల వాటా 11%కి పెరిగింది. 1991లో హిందువులు 81%, ముస్లింలు 12.12%గా నమోదయ్యారు. ఇక 2011 నాటికి హిందువులు 79%కి తగ్గగా, ముస్లింలు 14.2%కి పెరిగారు. నేను ఇక్కడ ఈ రెండు మత సమూహాలను మాత్రమే ఎందుకు ప్రస్తావిస్తున్నానో మీరు ఆలోచించవచ్చు. దీనికి ప్రధాన కారణం సరిహద్దుల ఆవల నుండి జరుగుతున్న చొరబాట్లు. ఇది మన దేశ చరిత్రలో జరిగిన విభజనతో ఎలా సంబంధం కలిగి ఉందో ఇప్పుడు వివరంగా చూద్దాం.

### మతం ఆధారంగా విభజన

మతపరమైన ప్రాతిపదికన భారతదేశం విభజించబడకపోయి ఉంటే, జనాభా లెక్కల్లో మతాన్ని నమోదు చేయవలసిన అవసరం ఉండేది కాదేమో. కానీ విభజన మతం ఆధారంగా జరిగింది కాబట్టి, అప్పటి కాంగ్రెస్ నాయకత్వం ఈ అంశాన్ని చేర్చడం దేశ ప్రయోజనాలదృష్ట్యా అవసరమని భావించి ఉండవచ్చు. 1951, 2011 మధ్య కాలంలో, హిందూ జనాభాశాతం సుమారు 4.5% తగ్గింది, కానీ ముస్లిం జనాభా దాదాపు 24.6% రేటుతో పెరిగింది. ఈ గణనీయమైన మార్పును కేవలం సహజమైన సంతానోత్పత్తి రేట్ల ద్వారా మాత్రమే వివరించలేము. ఇది ప్రధానంగా సరిహద్దుల నుండి నిరంతరంగా జరిగిన అక్రమ చొరబాట్ల పర్యవసానం మాత్రమే.

### అక్రమ వలసల ప్రభావం

విభజన సమయంలో పాకిస్థాన్, ఆ తర్వాత బంగ్లాదేశ్ అనే రెండు కొత్త దేశాలు ఏర్పడ్డాయి. మన సరిహద్దు ప్రాంతాలలో జనాభా మార్పులు ఈ పొరుగు ప్రాంతాల నుండి జరుగుతున్న అక్రమ వలసల ప్రభావాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. ఒకప్పుడు అవిభక్త భారతదేశంలో భాగంగా ఉన్న పొరుగు దేశాలలో మైనారిటీల పరిస్థితిని కూడా మనం గమనించాలి. 1951లో పాకిస్థాన్ జనాభాలో హిందువులు 13% ఉండగా, నేడు వారిసంఖ్య కేవలం 1.73%కి పడిపోయింది. బంగ్లాదేశ్‌లో ఒకప్పుడు హిందువులు 22% ఉండేవారు, కానీ ఇప్పుడు అది 7.9%కి క్షీణించింది. ఆఫ్ఘనిస్థాన్‌లో సుమారు 2.2 లక్షల మంది హిందువులు, సిక్కులు ఉండేవారు, కానీ నేడు కేవలం 150 మంది మాత్రమే మిగిలి ఉన్నారంటే అక్కడ ఎంతటి అణచివేత జరిగిందో అర్థంచేసుకోవచ్చు.



**అమిత్ షా,**
**కేంద్ర హోం మంత్రి**

### సహజ పెరుగుదలకాదు

నేను ఈ గణాంకాలను హిందూ-ముస్లింల మధ్య కేవలం పోలిక కోసం చెప్పడంలేదు. చొరబాటుదారులకు, శరణార్థులకు మధ్య ఉన్న కీలకమైన వ్యత్యాసాన్ని వివరించడమే నా ప్రధాన ఉద్దేశం. పొరుగు దేశాల్లో సంఖ్యతగ్గిన హిందువులు మతం మారలేదు, వారు మతపరమైన హింసను తట్టుకోలేక ప్రాణభయంతో పారిపోయి భారతదేశంలో ఆశ్రయం పొందారు. దీనికి విరుద్ధంగా, ఇక్కడ ముస్లిం జనాభా పెరుగుదల కేవలం సహజ పెరుగుదల ఫలితం కాదు, అది దశాబ్దాలుగా జరిగిన అక్రమ చొరబాట్ల వల్ల జరిగింది.

విభజన సమయంలో రెండు దేశాలలోనూ అన్ని మతాల ప్రజలు మత స్వేచ్ఛను పొందుతారని అంగీకరించబడింది. భారతదేశం ఈ నిబద్ధతకు కట్టుబడి ఉంది. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 పౌరులందరికీ పూర్తి రక్షణ కల్పిస్తాయి. కానీ పాకిస్థాన్, బంగ్లాదేశ్ తమను తాము ఇసా

్లామిక్ రిపబ్లిక్‌లుగా ప్రకటించుకుని మతపరమైన హింసకు దారితీశాయి. భద్రత కోరుతూ చాలా మంది హిందువులు భారతదేశానికి పారిపోయేలా చేశాయి. ఆ సమయంలో భారత నాయకులు నెహ్రూ-లియాఖత్ ఒప్పందం ద్వారా వారికి హామీ ఇచ్చారు. కానీ 1965, 1971, 1981, 1991, 2001లలో వచ్చిన శరణార్థులు నాలుగు తరాలు గడిచినా ఇంకా దేశం లేని వారిగానే మిగిలిపోయారు.

## అన్యాయాన్ని సరిదిద్దడానికే

ఈ చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి, ఆ శరణార్థులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మా ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఏఏ) తీసుకువచ్చింది. అయినప్పటికీ, ఈచట్టం ముస్లింల పౌరసత్వాన్ని లాక్కుంటుందని కొన్ని వర్గాలు తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తున్నా యి. నేను పదేపదే స్పష్టం చేస్తున్నాను, సిఏఏ ఎవరి పౌరసత్వాన్ని లాక్కోదు, తీసుకోదు. ఇది కేవలం హింసించబడిన శరణార్థులకు పౌరసత్వం ఇచ్చే చట్టం మాత్రమే. ఈ చట్టం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి చివరకు న్యాయం జరుగుతుంది. భారతదేశం తనపురాతన సంస్కృతికి అనుగుణంగా శరణు కోరిన వారికి అండగా నిలుస్తుంది. ఈ చట్టంలో ఏ ఒక్క భారతీయ పౌరుడి హక్కులను హరించే నిబంధన లేదు.

సిఏఏ : చారిత్రక అన్యాయానికి ఒక నైతిక పరిష్కారం

పౌరసత్వ సవరణ చట్టం అనేది కేవలం ఒక చట్టపరమైన ప్రక్రియ మాత్రమే కాదు. అది 1951 నుండి 2014 వరకు కొనసాగిన చారిత్రక లోపాలను సరిదిద్దే ఒక గొప్ప నైతిక సవరణ. స్వాతంత్ర్య సమయంలో దేశ విభజనవల్ల లక్షలాది మంది ప్రజలు తమ మూలాలను కోల్పోయారు. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ, ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ చట్టం ద్వారా "జాతీయ ప్రాయశ్చిత్తం" చేశారు.

దశాబ్దాలుగా సుమారు 2.5 నుండి 3 కోట్ల మంది శరణార్థులు భారతదేశంలో పౌరసత్వం లేక అల్లాడారు. విభజన నిర్ణయం వారు తీసుకున్నది కాదు, కానీ దాని పర్యవసానాలను తరతరాలుగా అనుభవిస్తున్నారు. వీరు తమ పేర్లతో ఇళ్ళు కొనలేకపోయారు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేకపోయారు. కనీసం రేషన్ కార్డు లేదా ఉచిత వైద్య సదుపాయాలకు కూడా నోచుకోలేదు. ప్రతి భారతీయుడికి ఉన్న ప్రాథమిక హక్కులు ఓటు హక్కు, ఆస్తిహక్కు, గౌరవప్రదమైన జీవనం వీరికి కూడా దక్కాలన్నదే సిఏఏ ప్రధాన ఉద్దేశ్యం.

## శరణార్థులు - చొరబాటుదారుల మధ్య వ్యత్యాసం

సమాజంలో శరణార్థులకు, చొరబాటుదారులకు మధ్య ఉన్న తేడాపై తరచుగా చర్చ జరుగుతుంటుంది. దీనిని మనం అర్థం చేసుకోవాలి:

**శరణార్థులు :** తమమతాన్ని, విశ్వాసాన్ని,ప్రాణాలను కాపాడుకోవడానికి పొరుగు దేశాల (పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్) నుండి పారిపోయి భారతదేశంలో ఆశ్రయం పొందినవారు. హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులు ఈ కోవలోకి వస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 వీరికి రక్షణ కల్పిస్తాయి.

**చొరబాటుదారులు:** ఎటువంటి మతపరమైన హింసను ఎదుర్కోకుండా, కేవలం ఆర్థికప్రయోజనాల కోసం లేదా ఇతర రహస్య ఉద్దేశ్యాలతో అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి ప్రవేశించే వారు.

భారతదేశం అందరికీ ఒక "ధర్మశాల" కాదు. దేశ భద్రతదృష్ట్యా ప్రతి ఒక్కరికీ అపరిమిత ప్రవేశం కల్పించడం అసాధ్యం. ఎవరైనా చట్టపరమైన మార్గాల (పాస్‌పోర్ట్, వీసా) ద్వారా రావాలనుకుంటే వారికి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి, కానీ అక్రమ చొరబాట్లను సహించడం రాజ్యానికి శ్రేయస్కరం కాదు.

## జనాభా మార్పులు - సరిహద్దు సవాళ్లు

చొరబాటు అనేది ఒక అపోహ అని వాదించే వారు అధికారిక గణాంకాలను గమనించాలి. 2011 జనాభా లెక్కల ప్రకారం (ఇది కాంగ్రెస్ హయాంలో జరిగినది), అస్సాంలో ముస్లిం జనాభా వృద్ధి రేటు 29.6% గా ఉంది. పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని సరిహద్దు జిల్లాల్లో ఇది 40% నుండి 70% వరకు పెరిగింది. ఇది సహజమైన పెరుగుదల కాదు, స్పష్టమైన చొరబాట్ల ఫలితం.

భారత-బంగ్లాదేశ్ సరిహద్దులు భౌగోళికంగా చాలా క్లిష్టమైనవి. నదులు, చిత్తడి నేలలు, దట్టమైన అడవులు, కొండ ప్రాంతాల కారణంగా అక్కడ పూర్తిస్థాయిలో కంచె వేయడం సవాలుతో కూడుకున్న పని. బిఎస్ఎఫ్ జవాన్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి చొరబాట్లను అడ్డుకుంటున్నప్పటికీ, భౌగోళిక పరిస్థితుల వల్ల 100% నిరోధించడం కష్టతరమవుతోంది.

సిఏఏ వల్ల భారతదేశంలోని ఏ ఒక్క ముస్లిం పౌరుడి పౌరసత్వానికి ముప్పు లేదు. ఇది పౌరసత్వాన్ని లాక్కునే చట్టం కాదు, పౌరసత్వాన్ని ఇచ్చే చట్టం. రాజకీయ దురుద్దేశంతో జరిగే అసత్య ప్రచారాలను పక్కన పెట్టి, మానవతా దృక్పథంతో ఈ చట్టాన్ని చూడాలి. దశాబ్దాల అనిశ్చితి తర్వాత, శరణార్థులకు చివరకు న్యాయం జరిగింది.


## చొరబాటు సమస్య

మతం ప్రాతిపదికన దేశాన్ని విభజించడం ఒక చారిత్రక తప్పిదం. బ్రిటీష్ వారి కుట్రకు తలొగ్గి భరతమాత రెండు చేతులను నరికివేసినట్లుగా జరిగిన ఆ విభజన ఎప్పుడూ జరిగి ఉండకూడదు. భారతదేశం వేల ఏళ్లుగా జైన, బౌద్ధ, సిక్కు, అనేక ఇతర విశ్వాసాలకు నిలయంగా ఉంది. మన చరిత్రలో మతం, జాతీయత ఎప్పుడూ ఒకటి కాలేదు. కానీ మతం ఆధారంగా దేశాన్ని విడదీయడం వల్లే నేడు శరణార్థులు, చొరబాటుదారుల వివాదాలు తలెత్తాయి. ఒకవేళ 1951 నాటి నెహ్రూ-లియాఖత్ ఒప్పందం సరిగ్గా అమలు అయ్యుంటే, ఈ సమస్య ఇంతవరకు వచ్చేది కాదు.

## ప్రజాస్వామ్యంపై చొరబాటు ప్రభావం

ప్రజాస్వామ్యంలో పాలకులను నిర్ణయించేది పౌరుల ఓటు. చొరబాటుదారులు ఓటరు జాబితాల్లోకి ప్రవేశించినప్పుడు, వారు మన రాజకీయ నిర్ణయాధికారాన్ని ప్రభావితం చేస్తారు. ఈ దేశ ప్రధానమంత్రిని లేదా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని నిర్ణయించే హక్కు

# వాజ్‌పేయి స్ఫూర్తితో విశ్వగురువుగా భారత్



నూకల మధుకర్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అటల్ బిహారీ వాజ్‌పేయి సాటిలేని దార్శనికుడు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఆయన జన్మదినమైన డిసెంబర్ 25ను సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించింది. ఈ గుర్తింపు కేవలం ప్రతీకాత్మకం కాదు. ఇది దేశానికి వాజ్‌పేయి చేసిన అపారమైన సేవకు నిజమైన గుర్తింపు. స్వాతంత్ర్యానంతర భారతదేశపు అత్యున్నత వ్యక్తిత్వానికి సమర్పించే సామూహిక కృతజ్ఞతా భావన. దేశంలోని దాదాపు ప్రతి రంగంలోనూ వాజ్‌పేయి ప్రభావం కనిపిస్తుంది. సంక్షోభాలను ఆయన చాకచక్యంగా పరిష్కరించిన విధానం స్ఫూర్తిదాయకం. సహజమైన హాస్యం, కవితాత్మక వ్యక్తీకరణతో కూడి, ఎవరినీ నేరుగా బాధించకుండా కఠినమైన సందేశాలను అందించిన మహానేత. వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనం వాజ్‌పేయికి గిట్టని విషయం. ఆయన చర్యలు ఎల్లప్పుడూ జాతీయ ప్రయోజనాలకే పెద్దపీట వేశాయి.

ఆయనను భారత రాజకీయాల భీష్మ పితామహుడిగా సరైన రీతిలో అభివర్ణించారు. ఆయన చేసిన సేవలను ఆయన రాజకీయ ప్రత్యర్థులు కూడా గుర్తించారు. 1950ల మధ్యలో వాజ్‌పేయి తొలిసారిగా లోక్‌సభ సభ్యుడిగా ఉన్నప్పుడు, భారతదేశపు మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆయనను భవిష్యత్ ప్రధానమంత్రి అని అభివర్ణించారు. ఆనాటి దిగ్గజాలమధ్య పార్లమెంట్‌లో ఆయన ప్రభావం అంత గొప్పగా ఉండేది. ఈ ప్రభావం ఆరు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితమంతా కొనసాగింది.

1924లో గ్వాలియర్‌లో ఒకసంప్రదాయ కుటుంబంలో జన్మించిన వాజ్‌పేయి, చిన్న వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రభావానికి లోనయ్యారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. స్వతహాగా కవి, అద్భుతమైన వక్త. మృదువుగా మాట్లాడేవారైనప్పటికీ, తన భావాలను గట్టిగా వ్యక్తీకరించే సంభాషణచతురుడు అయిన ఆయ న, మధ్య తరగతి విలువల్లో లోతుగా పాతుకుపో యారు. తప్పు పార్టీలో సరైన వ్యక్తి అని రెచ్చగొ ట్టే విమర్శలు ఎదురైనప్పటికీ, వాజ్‌పేయి తన రాజకీయ, తాత్విక విశ్వాసాల నుండి ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు. దేశ నాగరికత గొప్పదనానికి అనుగుణంగా ఒక ప్రత్యేకమైన రాజకీయ-సామాజిక-ఆర్థిక తత్వశాస్త్రందార్వారా స్వాతం త్ర్యానంతర భారతదేశాన్ని ఆయన ఊహించారు.

భారతదేశం విశ్వగురువుగా ఆవిర్భవించాలనే ఆలోచనను మొదట వాజ్‌పేయియే వ్యక్తం చేశారు. ఈ దార్శనికతనే ప్రస్తుత మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతోంది. ఈ రోజు చేపట్టిన అనేక ఆర్థిక, విదేశాంగ విధాన కార్యక్రమాలకు వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలోనే పునాదులు పడ్డాయి. ఇప్పుడు అవి సమకాలీన జాతీయ మరియు అంతర్జాతీయ వాస్తవాలకు అనుగుణంగా మార్చబడ్డాయి. ఈ కోణంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వాజ్‌పేయి దార్శనికతను నెరవేరుస్తున్నారు. ఇది సంఘ్ నుండి ఉమ్మడి సిద్ధాంతిక అభ్యాసంలో పాతుకుపోయింది. ఆరెస్సెస్ శతాబ్ది, వాజ్‌పేయి జన్మ శతాబ్దితో దగ్గరగా ఉండటం భారత చరిత్రలో అరుదైన, చారిత్రాత్మక యాదృచ్ఛికం. ప్రతిపక్ష నాయకుడిగా, కేంద్రమంత్రిగా లేదా ప్రధాన మంత్రిగా వాజ్‌పేయి చురుకైన వ్యక్తి. స్వాతంత్ర్యం తర్వాత మొదటి మూడు దశాబ్దాలు ప్రతిపక్షంలో ఆయన నిర్ణయాత్మక పాత్ర పోషించారు. ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితిలో ఆయన జైలు శిక్షను భరించారు. తరువాత జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా భారతదేశ విదేశాంగ సంబంధాలలో కొత్తదిశను నిర్దేశించారు. 1990ల చివరలో ప్రధానమంత్రిగా కూడా, వాజ్‌పేయి చారిత్రాత్మక లాహోర్ బస్సుయాత్ర ద్వారా పాకిస్తాన్‌కు శాంతి హస్తాన్ని అందించారు. దురదృష్టవశాత్తు, పాకిస్తాన్ అతని దూరదృష్టి గల దృక్పథాన్ని గుర్తించడంలో విఫలమైంది. బదులుగా కార్గిల్ సంఘర్షణ సమయంలో దూకుడు మార్గాన్ని ఎంచుకుంది.

సంకీర్ణ రాజకీయాల్లో వాజ్‌పేయి చాణక్యాన్ని ప్రదర్శించాడు. సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పూర్తిపదవీకాలం విజయ వంతంగా పూర్తి చేసిన మొదటి ప్రధానమంత్రిగా నిలిచారు. ఆయన సంకీర్ణ ధర్మభావనను రూపొందించి ప్రాచుర్యం పొందారు. భవిష్యత్ ప్రభుత్వా ల

కు ఒక ప్రమాణాన్ని ఏర్పాటు చేశారు. ఆయన నిరంతరం నిరంకుశధోరణులను వ్యతిరేకించారు.

విభిన్న రాజకీయ అభిప్రాయాలను సమర్థించారు. తనను తాను నిజమైన సమన్వయవాదిగా స్థిరపరచుకున్నారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి వాజ్‌పేయి హృదయానికి దగ్గరగా ఉంది. నేడు కనిపించే జాతీయ రహదారి నెట్‌వర్క్ భారతదేశంలోని నాలుగు మెట్రోపాలిటన్ నగరాలను అనుసంధానించే ఆయన ప్రతిష్టాత్మక స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు యొక్క పొడిగింపు. అలాగే, అట్టడుగు స్థాయిలో మానవ మూలధనాన్ని బలోపేతం చేయడానికి సర్వ శిక్షా అభియాన్‌ను రూపొందించారు. ఆర్థిక బాధ్యత వాజ్‌పేయి పాలనలో మరొక ముఖ్య లక్షణం. ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం, నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ యూనిట్ల వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ, ఆర్థిక వివేకం స్థిరమైన వృద్ధికి బలమైన పునాది వేసింది. ఈ అభివృద్ధి మార్గాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారత్ ఫస్ట్ తత్వశాస్త్రం కింద ముందుకు తీసుకువెళుతున్నారు.



బీజేపీ రాజకీయ ఆలోచనలో అంతర్భాగంగా ఉన్న, వాజ్‌పేయి ముందుకు తెచ్చిన అంత్యోదయ సూత్రాన్ని మోడీ మరింత బలోపేతం చేశారు. సంక్షేమం మరియు అభివృద్ధి యొక్క ఈ సమతుల్య విధానం భారతదేశం ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి సహాయపడింది.

వాజ్‌పేయి ఒక ప్రధాన ఏకాభిప్రాయ నిర్మాత. తన సున్నితమైన మర్యాదలు మరియు భరోసా ఇచ్చే చిరు నవ్వుతో బలమైన ప్రత్యర్థులను కూడా ఒప్పించగల సామర్థ్యం ఆయన సొంతం. వాజ్‌పేయి ఎప్పుడు మాట్లాడినా, దేశం విన్నది ఎందు కంటే ఆయన మాటలు ఎల్లప్పుడూ అర్థాన్ని కలిగి జాతీయ ప్రయోజనాలతో దృఢంగా పాతుకుపోయాయి. ఈరోజు, వాజ్‌పేయి వేసిన బాధ్యతాయుతమైన, దూరదృష్టిగల పరిపాలన యొక్క బలమైన పునాదులపై ఆధారపడి, భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. దానిని సాధిస్తామనే విశ్వాసంతో ఉంది. వాజ్‌పేయి వలెనే, మోడీ ప్రభుత్వం కూడా శక్తి, శాంతి మార్గం నుండి స్ఫూర్తి పొందుతూ భారత్ ఫస్ట్ రాజకీయాలను అనుసరిస్తోంది. వాజ్‌పేయి యొక్క తాత్విక విలువలు, పరిపాలనా వివేకం, రాజకీయ సంకల్పం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన భారతదేశం, మిగిలిన అజెండాను పూర్తి చేసి, 2047 నాటికి విశ్వగురువుగా తన సముచిత స్థానాన్ని తిరిగి పొందేందుకు సిద్ధంగా ఉంది.

♣♣♣

కేవలం భారత పౌరులకు మాత్రమే ఉండాలి. పౌరులు కాని వారు ఓటు వేస్తే, అది జాతీయ ప్రయోజనాల కోసం కాకుండా, కేవలం తమ అక్రమ నివాసాన్ని కాపాడుకోవడం కోసమే ఉంటుంది. ఇది మన రాజ్యాంగ స్ఫూర్తిని భ్రష్టు పట్టిస్తుంది.

**బీజేపీ ' సూత్రం**

భారతీయ జనతా పార్టీ 1950ల నుండి చొరబాటుదారుల విషయంలో మూడు స్పష్టమైన సూత్రాలను పాటిస్తోంది. అక్రమంగా దేశంలో నివసిస్తున్న వారిని గుర్తించడం, ఓటరు జాబితాల నుండి వారి పేర్లను తొలగించడం. తిరిగి వారి స్వదేశానికి పంపించడం.

ఈ విధానం దేశ సంస్కృతిని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఉద్దేశించినది. రాజ్యాంగ

**బాధ్యత - ప్రక్షాళన**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం, 18 ఏళ్లు నిండిన వయోజన పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. ఓటరు జాబితాలను ప్రక్షాళన చేయడం (ఎస్ఐఆర్) ఎన్నికల సం

## ఓటరు జాబితా ప్రక్షాళన

ఘం యొక్క పవిత్రమైనవిధి. గతంలో కాంగ్రెస్ నాయకులు కూడా దీనిని నిర్వహించారు, కానీ నేడు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దీనిని వ్యతిరేకిస్తున్నారు. చొరబాటుదారులు సరిహద్దు ప్రాంతాల్లో శాంతిభద్రతలను, పట్టణాల్లో పేద కార్మికుల హక్కులను, గిరిజన ప్రాంతాల్లో భూములను ఆక్రమిస్తూ దేశానికి పెను ముప్పుగా మారుతున్నారు. చొరబాటుదారులు ఇంత పెద్ద సంఖ్యలో ఉన్నప్పుడు, ఏ దేశం కూడా సురక్షితంగా ఉండలేదు.

**హై-పవర్ డెమోగ్రాఫిక్ చేంజ్ మిషన్**

ఈ సమస్యను శాస్త్రీయంగా ఎదుర్కోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ గారు ఎర్రకోట నుండి "హై-పవర్ డెమోగ్రాఫిక్ చేంజ్ మిషన్" ఏర్పాటును ప్రకటించారు. ఈ మిషన్ అక్రమ వలసల వల్ల కలిగే జనాభా మార్పులను, సమాజంపై వాటి ప్రభావాలను, సరిహద్దు భద్రతపై భారాన్ని నిశితంగా అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తుంది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జరిగే ప్రచారాలకు లోనుకాకుండా వాస్తవాలను గ్రహించాలి. మతపరమైన హింస వల్ల వచ్చే శరణార్థులకు భారతదేశంలో ఎప్పుడూ స్వాగతం ఉంటుంది, వారికి పౌరసత్వం లభిస్తుంది. కానీ, చొరబాటుదారులకు మనదేశంలో స్థానం లేదు. ఇక వారిని గుర్తించడం, ఓటరు జాబితా నుంచి తొలగించడం, దేశం నుంచి వారిని వారి దేశానికి పంపించివేయడం అనే మూడు మార్గాలు మాత్రమే మిగిలి ఉన్నాయి.

# భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా నియామకం



భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్ సిన్హా నియమితులయ్యారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ సిన్హా బిహార్‌కు చెందినవారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం నితీష్ కుమార్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాల కార్యనిర్వాహక, పాలన, సంస్థాగత అనుభవం ఉంది. చిన్నవయసులోనే ప్రజా జీవితాన్ని ప్రారంభించారు. తన కార్యనిర్వహణ సామర్థ్యంతో క్షేత్రస్థాయిలో వేరువేరు వర్గాలను సమర్థవంతంగా అనుసంధానించారు. యువమోర్చాలోనూ అనేక బాధ్యతలు నిర్వర్తించారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవంతో నాయకుడిగా రాటుదేలారు. ఇప్పుడు భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు.

## 5సార్లు ఎమ్మెల్యేగా గెలుపు

నితిన్ నబీన్ విజయవంతమైన నాయకుడు. ఆయన 1980 మే 23న రాంచీలో జన్మించారు. ఆయన తండ్రి నబీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా బిహార్ భాజపాలో కీలక నేతగా గుర్తింపు పొందారు. నబీన్ సిన్హా విద్యాభ్యాసం దిల్లీలో పూర్తయింది. కాయస్థ సామాజిక వర్గానికి చెందినవారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో పనిచేశారు. 2005 లో తండ్రి ఆకస్మిక మరణంతో నితిన్ 26 ఏళ్ల వయసులో ఎన్నికల రంగంలో అడుగుపెట్టారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో 65,000 మెజారిటీతో తొలిసారి గెలిచిన ఆయన ఆ తర్వాత ఎన్నడూ ఓటమి చవిచూడలేదు. బాంకీపూర్ నియోజకవర్గం నుండి వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇటీవలి ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు శతృఘ్నసిన్హా కుమారుడు లవ్‌సిన్హాపై 84వేల ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. బిహార్ రాష్ట్రరహదారుల నిర్మాణం, పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2021 నుంచి 2022 వరకు రాష్ట్ర రహదారుల నిర్మాణ శాఖ మంత్రిగా, 2024లో న్యాయశాఖ, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు.

## కార్యనిర్వాహణా సామర్థ్యం

యువమోర్చాలోనూ చురుగ్గా పనిచేశారు. మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, బిహార్ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా తనదైన పాత్ర పోషించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఛత్తీస్‌గఢ్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేసి అక్కడ భాజపాని అధికారంలోకి తీసుకు

## వ్యక్తిగత వివరాలు

**పేరు:** నితిన్ నబీన్ సిన్హా

**వయసు:** 45 సంవత్సరాలు (జన్మదినం మే 23, 1980, రాంచీ)

**తండ్రి:** నబీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా (పాట్నా పశ్చిమ మాజీ ఎమ్మెల్యే)

**తల్లి:** మీరా సిన్హా

**భార్య:** డా. దీపమాలా శ్రీవాస్తవ

**సంతానం:** ఇద్దరు (ఒక కొడుకు, ఒక కూతురు)

**వృత్తి:** ప్రజాసేవ, వ్యాపారవేత్త (రియల్ ఎస్టేట్)

**సంస్థాగత బాధ్యతలు**

**2008:** బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు

**2010-2016:** బీజేవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శి

**2016- 2019:** బీజేవైఎం బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు

**2019:** భాజపా సిక్కిం రాష్ట్ర ఎన్నికల, సంస్థాగత ఇంచార్జ్

**2021-2024:** ఛత్తీస్ గఢ్ భాజపా సహ ఇంచార్జ్

**2024:** ఛత్తీస్ గఢ్ లోక్‌సభ ఎన్నికల ఇంచార్జ్

**2024-ప్రస్తుతం:** ఛత్తీస్ గఢ్ భాజపా ఇంచార్జ్

**2025:** బిజెపి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు

**ప్రజాప్రతినిధిగా**

**2006-2010:** పాట్నా పశ్చిమ ఎమ్మెల్యే

**2010-2025:** బాంకీపూర్ ఎమ్మెల్యేగా వరుసగా ఐదు సార్లు

**2021-2022:** బిహార్ రాష్ట్ర రహదారుల నిర్మాణ శాఖా మంత్రి

**2024-2024:** బిహార్ న్యాయ, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి

**2025:** బిహార్ రహదారుల నిర్మాణం, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి

రావడంలో కీలకపాత్ర పోషించారు. 2019లో సిక్కిం భాజపా ఎన్నికల, సంస్థాగత ఇంచార్జీగా నూ పనిచేశారు. 2011లో 'జాతీయ ఐక్యతా యాత్ర'కు నాయకత్వం వహించారు. గౌహతి నుండి తవాంగ్ వరకు 'షహీద్ శ్రద్ధాంజలి యా త్ర' నిర్వహించారు. పాట్నాలో 14 ఏళ్లుగా శ్రీరా మ నవమి శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. ప్రతి భావంతుల కోసం 'నబిన్ సిన్హా ప్రతిభా సమ్మాన్' పురస్కారాన్ని ప్రారంభించారు. 2013లో యునై టెడ్ స్టేట్స్ లో జరిగిన 'అంతర్జాతీయ సందర్శకు ల నాయకత్వ కార్యక్రమంలో' పాల్గొని ప్రపంచ పాలనా నమూనాలపై అవగాహన సాధించారు. నితిన్ నబీన్ భాజపా నాయకత్వంలోని కొత్త తరానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా






నితిన్ నబీన్‌కు భాజపా జాతీయ అధ్యక్షులు శ్రీ జేపీ నడ్డా శుభాకాంక్షలు తెలిపారు. నితిన్ బిహా ర్ క్రియాశీలక నాయకుడని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ మార్గదర్శకత్వంలో, పార్టీని మరిం త అభివృద్ధిలోకి తీసుకువస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. నితిన్ నాయకత్వంలో పార్టీ దేశం కూడా కొత్త శిఖరాలకు చేరుకుంటుందని పూర్తి నమ్మకం ఉందన్నారు.

నితిన్ నబీన్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పీవీఎన్ మాధవ్ అభినందనలు తెలిపారు. కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు లభిస్తుందనడానికి నితిన్ ఉదాహరణ. జ్ఞానానికి, సంస్కృతికి నిలయమైన బీహార్ నుంచి వచ్చిన డైనమిక్ లీడర్‌గా ఆయన భాజపా ను ఖచ్చితంగా కొత్త శిఖరాలను తీసుకెళ్తారని ఆశిస్తున్నానన్నారు.

నియమితులైన రెండో నేత. ఇంతకుముందు ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా తొలుత కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులై, అనంతరం జాతీయ అధ్యక్షులయ్యారు. ఇప్పుడు నితిన్ నబీన్ సిన్హా కూడా త్వ-రలో జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయి.

## శుభాకాంక్షల వెల్లువ

నబీన్‌కు ప్రధాని శ్రీనరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. 'కష్టపడి పనిచేసే కార్యకర్తగా నబీన్ మంచి గుర్తింపు పొందారు. ఆయనకు సంస్థాగ తంగా మంచి అనుభవం ఉంది. అద్భుతమైన రికార్డు ఉంది. ఆయన పనితీరు రానున్న కాలం లో పార్టీని మరింత బలోపేతం చేస్తుందని విశ్వ సిస్తున్నాను' అని పేర్కొన్నారు.



# గ్రామీణ ఉపాధి రంగంలో విప్లవాత్మక మార్పులు

## వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అం డ్ అజీవిక మిషన్ (విబి-జి రామ్ జి)



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (విబి–జి రామ్ జి) బిల్లును పార్లమెంట్ డిసెంబర్ 18న ఆమోదించింది. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు చేసిన వ్యక్తం చేసిన అర్థం లేని భయాలను, ఆరోపణలను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తోసిపుచ్చారు. శాశ్వత ఆస్తుల సృష్టి కోసమే ఎంతో లోతుగా అలోచించి ఈ బిల్లును రూపొందించామని ఆయన వివరించారు.

### MGNREGA స్థానంలో కొత్త చట్టం:

2047 నాటికి నిర్దేశించుకున్న 'వికసిత్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని పునర్వ్యవస్థీకరిస్తూ కొత్త చట్టపరమైన చట్రాన్ని తీసుకువచ్చారు.

**పనిదినాల పెంపు :** గ్రామీణ కుటుంబాల ఆర్థిక భద్రతను పటిష్టం చేస్తూ, వార్షిక ఉపాధి హామీని 125 రోజులకు పెంచారు.

మౌలిక సదుపాయాల కల్పన: వేతన ఉపాధిని 4 ప్రాధాన్యత రంగాలలో శాశ్వత గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనతో అనుసంధానించారు.

**వికేంద్రీకృత ప్రణాళిక :**

'వికసిత్ గ్రామ పంచాయతీ' ప్రణాళికల ద్వారా క్షేత్రస్థాయి నిర్ణయాధికారాన్ని పెంచి, 'వికసిత్ భారత్ జాతీయ గ్రామీణ మౌలిక సదుపాయాల వ్యవస్థ' ద్వారా జాతీయ స్థాయిలో సమన్వయం చేశారు.

**నిధుల కేటాయింపు :**

గతంలో మాదిరిగా డిమాండును బట్టిగాక కేంద్రం నిర్దేశించిన నియమాలు, పరిమితులకు లోబడి నిధులు కేటాయిస్తారు. దీనినే నార్మెటివ్ ఫండింగ్ అంటారు. కేంద్ర ప్రాయోజిత విధానం ద్వారా జవాబుదారీతనాన్ని, కేంద్ర–రాష్ట్ర భాగస్వామ్యాన్ని పటిష్టం చేశారు.

గత రెండు దశాబ్దాలుగా భారత సామాజిక భద్రతా వ్యవస్థలో గ్రామీణ ఉపాధి కీలక పాత్ర పోషిస్తోంది. 2005లో ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చినప్పటి నుంచి గ్రామీణ ఆదాయాల స్థిరీకరణలో, ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనలో ఇది అండగా నిలిచింది.

అయితే మారుతున్న కాలంతో పాటు గ్రామీణ భారతం గణనీయంగా అభివృద్ధి చెందింది. పెరిగిన ఆదాయాలు, డిజిటల్ విప్లవం, వైవిధ్యభరితమైన జీవనోపాధి మార్గాల దృష్ట్యా ఉపాధి అవసరాల స్వభావం మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) బిల్లు, 2025ను ప్రతిపాదించింది. దీనినే వికసిత్ భారత్ – జి రామ్ జి బిల్లు అని పిలుస్తున్నారు. ఇది పాత చట్టాన్ని సమూలంగా మార్చి, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా రూపొందించబడింది.

### 1960ల నుంచి గ్రామీణ ఉపాధి

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పేదరిక నిర్మూలన, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, గ్రామీణ శ్రామికులకు ఉపాధి కల్పనపై భారత్ దృష్టి సారించింది. 1960లలో 'గ్రామీణ మానవ వనరుల కార్యక్రమం', 1971లో 'గ్రామీణ ఉపాధి అత్యవసర పథకం' వంటి ప్రాథమిక కార్యక్రమాలతో ఈ ప్రస్థానం మొదలైంది. తదనంతరం 1980, 90లలో జవహర్ రోజ్‌గార్ యోజన (1993), సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (1999) వంటి మరింత వ్యవస్థీకృత పథకాలు వచ్చాయి. 1977లో మహారాష్ట్ర ఉపాధి హామీ చట్టం 'పని చేసే హక్కు' అనే చట్టబద్ధమైన భావనను తీసుకురాగా, అది చివరకు 2005లో దేశవ్యాప్త గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా రూపుదాల్చింది.

### పరిమితులు-సంస్కరణల ఆవశ్యకత

గత కొన్నేళ్లుగా ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం 48 శాతం నుంచి 58.15 శాతానికి పెరిగింది. ఆధార్ అనుసంధాన చెల్లింపులు, జియో–ట్యాగింగ్‌వంటి సాంకేతిక మార్పులతో పారదర్శకత పెరిగింది. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో కొన్ని లోపాలు బయటపడ్డాయి. పని జరగకుండానే ఖర్చులు చూపడం, యంత్రాల వినియోగం, డిజిటల్ హాజరులో అక్రమాలు వంటి సమస్యలు తలెత్తాయి. దీనిని పరిష్కరించేందుకు కొత్త బిల్లులో పరిపాలనా వ్యయ పరిమితిని 6 శాతం నుంచి 9శాతానికి పెంచారు. దీనివల్ల సిబ్బంది నియామకం, శిక్షణ, సాంకేతిక సామర్థ్యం పెరుగుతుంది. ఇది ఉపాధి హామీ పథకాన్ని కేవలం సంక్షేమ పథకంగా కాకుండా ఒక వృత్తిపరమైన వ్యవస్థగా మారుస్తుంది.



## కొత్త చట్టం ఎందుకు?

2011-12లో 27.1 శాతంగా ఉన్న గ్రామీణ పేదరికం, 2022-23 నాటికి 5.3 శాతానికి పడిపోయింది. గ్రామీణ ప్రజల జీవనశైలి, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. కాబట్టి 2005 నాటి పాతపద్ధతులు నేటి అవసరాలకు సరిపోవు. వికసిత్ భారత్ – జి రామ్ జి బిల్లు 2025 గ్రామీణ ఉపాధిని ఆధునికీకరిస్తూనే, మౌలిక సదుపాయాల కల్పన, వాతావరణ మార్పులను తట్టుకునేలా గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది.

## 125 రోజుల ఉపాధి హామీ

ఈ బిల్లు ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతన ఉపాధికి గ్యారెంటీ లభిస్తుంది. గతంలో ఉన్న 100 రోజుల పరిమితిని పెంచుతూ అదనపు ఆదాయ భద్రతను కల్పిస్తోంది. అయితే వ్యవసాయ పనుల రద్దీ సమయాల్లో (నాట్లు, కోతలు) కూలీల కొరత లేకుండా చూసేందుకు 60 రోజుల 'పని లేని కాలాన్ని' నిర్దేశించారు. మిగిలిన 305 రోజుల్లో 125 రోజుల పనిని కల్పించడం ద్వారా అటు రైతులు, ఇటు కూలీలు ఇద్దరూ ప్రయోజనం పొందుతారు.

## వేతన చెల్లింపులు:

పని చేసిన వారం రోజుల్లోగా లేదా గరిష్టంగా 15 రోజుల్లో వేతనాలు చెల్లించాలి.

పనుల వర్గీకరణ: ఉపాధిని మౌలిక సదుపాయా



లతో అనుసంధానిస్తూ నాలుగు ప్రాధాన్య రంగాలను గుర్తించారు: నీటి సంరక్షణ పనులు. గ్రామీణ మౌలిక సదుపాయాలు. జీవనోపాధి సంబంధిత నిర్మాణాలు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే పనులు.

జాతీయ గ్రామీణ మౌలికసదుపాయాల వ్యవస్థ పథకం ద్వారా సృష్టించిన ఆస్తులన్నీ వికసిత్ భారత్ జాతీయ గ్రామీణ మౌలిక సదుపాయాల వ్యవస్థ (నేషనల్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టాక్)లో చేరుస్తారు. ప్రణాళికా రచనను వికేంద్రీకరిస్తూ 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల' ద్వారా స్థానికంగా నిర్ణయాలు తీసుకుంటారు. వీటిని 'పీఎం గతి శక్తి' వంటి జాతీయ వ్యవస్థలతో అనుసంధానిస్తారు.

## నిధుల కేటాయింపు

ఈ పథకం అమలుకు ఏటా రూ.1,51,282 కోట్లు అవసరమని అంచనా. ఇందులో కేంద్ర వాటా రూ.95,692.31 కోట్లు.

## నిధుల భాగస్వామ్యం

కేంద్ర, రాష్ట్రాల మధ్య 60:40 నిష్పత్తిలో నిధుల కేటాయింపు ఉంటుంది. ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో, కేంద్రపాలిత ప్రాంతాలకు 100 శాతం నిధులను కేంద్రమే భరిస్తుంది.

## నిరుద్యోగ భృతి

పని కోరిన 15 రోజుల్లోగా ఉపాధి కల్పించలేకపోతే, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా నిరుద్యోగ భృతిని చెల్లించాల్సి ఉంటుంది.

## పారదర్శకత

అవినీతిని అరికట్టేందుకు ఈ బిల్లు అత్యాధునిక సాంకేతికతను నిర్దేశిస్తుంది:

ఏఐ బయోమెట్రిక్: కృత్రిమ మేధ, బయోమెట్రిక్ గుర్తింపు ద్వారా అక్రమాలను ముందే పసిగట్టవచ్చు.

## తక్షణ పర్యవేక్షణ (రియల్ టైమ్ మానిటరింగ్):

జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ, రియల్ టైమ్ డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయవచ్చు.

సామాజిక తనిఖీ: ప్రతి 6 నెలలకు ఒకసారి తప్పనిసరిగా సామాజిక తనిఖీలు నిర్వహించాలి.

## ఎంజిఎన్ఆర్ఈజీఏ -గ్రామ్-జీ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాధించిన విజయాలను కొనసాగిస్తూనే, అందులోని నిర్మాణపరమైన లోపాలను ఈ కొత్త బిల్లు సవరిస్తుంది. కేవలం ఉపాధి కల్పనకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల సృష్టి, పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. 'వికసిత్ భారత్ 2047' స్వప్నాన్ని సాకారం చేసే దిశగా, గ్రామీణ ఉపాధిని వ్యూహాత్మక అభివృద్ధి సాధనంగా మార్చేందుకు ఈ బిల్లు దోహదపడుతుంది. స్థిరమైన వృద్ధి, డిజిటల్ పాలన, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ భారతం సరికొత్త పుంతలు తొక్కనుంది.

# కేరళ స్థానిక ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన బిజెపి





కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డియే) భారీ విజయాన్ని నమోదు చేసింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లో అతిపెద్ద పార్టీగా అవతరించడం ద్వారా గత 45 ఏళ్లుగా కార్పొరేషన్ పై వామపక్ష ప్రజాస్వామ్య కూటమి (ఎల్‌డిఎఫ్) ప్రాబల్యానికి తెరదించింది. కార్పొరేషన్‌లోని మొత్తం 101 వార్డులలో ఎన్డీయే 50 స్థానాలను గెలుచుకోగా, అధికారం (ఎల్‌డిఎఫ్) 29 స్థానాలకు పరిమితమైంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) 19 స్థానాలను దక్కించుకోగా, ఇద్దరు స్వతంత్రులు విజయం సాధించారు. ఒక అభ్యర్థి మరణంతో ఒక వార్డులో పోలింగ్ రద్దయింది.

ఈ ఫలితం నగర రాజకీయాల్లో స్పష్టమైన మార్పును సూచిస్తోంది. కార్పొరేషన్ లో అధికారంలోకి రావడానిక ఎన్‌డియే  ఇప్పుడు సిద్ధంగా ఉంది. తిరువనంతపురం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఎంపీ శశి థరూర్ స్వస్థలం కావడంతో రాష్ట్ర రాజధానిలో బిజెపి సాధించిన ఈ విజయం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. త్రిపునితుర మున్సిపాలిటీని కూడా ఎల్‌డిఎఫ్ నుంచి బిజెపి కైవసం చేసుకుంది. ఈ ఫలితాలు కేరళలో, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో బిజెపికి ఒక ప్రధాన ముందడుగుగా పరిగణించబడుతున్నాయి.

## రాజధాని రాజకీయాల్లో భూకంపం

తిరువనంతపురం కార్పొరేషన్‌ను బిజెపి గెలుచుకోవడం ఈ ఎన్నికలలో అతిపెద్ద విజయంగా భావిస్తున్నారు. దశాబ్దాల ఎఫ్‌డిఎఫ్  ఆధిపత్యానికి తెరపడటం పట్టణ ఓటర్ల ఆలోచనా విధానంలో వచ్చిన మార్పును స్పష్టం చేస్తోంది. ఈ ఫలితాలపై స్పందించిన ఎంపీ శశిథరూర్ కేరళ ప్రజాస్వామ్యానికి ఇది "అద్భుతమైన ఫలితాల" రోజని అభివర్ణించారు. యుడిఎఫ్ పనితీరును అభినందిస్తూనే, తిరువనంతపురంలో బిజెపి సాధించిన "చారిత్రాత్మక" విజయాన్ని ఆయన అంగీకరించారు. ఓటర్లు మార్పు కోరుకుంటున్నారని, ప్రత్యర్థి పార్టీలకు అనుకూలంగా ఉన్నా ప్రజల తీర్పును గౌరవించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

## త్రిపునితురలో ఎఫ్‌డిఎఫ్‌ను వెనక్కి నెట్టిన ఎన్‌డియే

ఎర్నాకుళం జిల్లాలోని త్రిపునితుర మున్సిపాలిటీలో 53 స్థానాలకు గాను NDA 21 స్థానాలను గెలుచుకుని స్వల్ప మెజారిటీ సాధించింది. ఎల్‌డిఎఫ్ 20 స్థానాలతో రెండో స్థానంలో, యుడిఎఫ్ 12 స్థానాలతో మూడో స్థానంలో నిలిచాయి. త్రిపునితుర మున్సిపల్ కౌన్సిల్‌లో బిజెపి గెలవడం ఇదే తొలిసారి.

## పాలక్కాడ్ ను నిలబెట్టుకున్న బిజెపి

పాలక్కాడ్ మున్సిపాలిటీలో ఎన్‌డియే తన అధికారాన్ని నిలబెట్టుకుంది. బిజెపి 25 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలవగా, యూడీఎఫ్  18, ఎల్‌డిఎఫ్ 9 స్థానాలను గెలుచుకున్నాయి. కేరళలో బిజెపికి అత్యంత బలమైన మున్సిపల్ స్థావరం పాలక్కాడ్ అని ఈ ఫలితం మరోసారి నిరూపించింది. కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు డిసెంబర్ 9, 11 తేదీలలో రెండు దశల్లో జరిగాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం మొత్తం 73.69 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల ఫలితాలు 2026లో జరగబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## ప్రధాని హర్షం

ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో స్పందిస్తూ ఈ తీర్పును 'అత్యంత కీలకమైనది'గా అభివర్ణించారు. ఇది బిజెపి కార్యకర్తల కృషి ఫలితమని అన్నారు. "తిరువనంతపురంనకు ధన్యవాదాలు. తిరువనంతపురం కార్పొరేషన్ లో బిజెపి-ఎన్‌డియేకు లభించిన తీర్పు కేరళ రాజకీయాల్లో ఒక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే నెరవేర్చగలదని ప్రజలు కచ్చితంగా అనుకుంటున్నారు. మా పార్టీ ఈ శక్తిమంతమైన నగరం ఎదుగుదలకు కృషి చేస్తుంది, ప్రజలకు 'ఈజ్ ఆఫ్ లివింగ్'ను (జీవన సౌలభ్యాన్ని) పెంచుతుంది" అని ఆయన ట్వీట్ చేశారు. "ప్రజల మధ్య శ్రమించిన బిజెపి కార్యకర్తలందరి కి ఇవే నా కృతజ్ఞతలు.. ఈ రోజు కేరళలోని కార్యకర్తల తరాల కృషి, పోరాటాలను స్మరించుకునే రోజు, వారు అట్టడుగు స్థాయిలో పనిచేశారు, ఇది నేటి ఫలితాన్ని సాకారం చేసింది," అని ఆయన అన్నారు.

కేరళ బిజెపి అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ తీర్పు "వామపక్షాలకు ఆట ముగిసింది" అనే సందేశాన్ని ఇచ్చిందని అన్నారు. "అభివృద్ధి చెందిన కేరళ మా లక్ష్యం. కేరళ బిజెపి స్పష్టమైన వృద్ధి పథంలో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా మా పనితీరు, మా ఓటు శాతాన్ని చూడండి. మేం 25 శాతం ఓట్ల వాటాను లక్ష్యంగా పెట్టుకున్నాం. కనీసం 20 శాతం దాటగలమని మేం విశ్వసిస్తున్నాం," అని ఆయన చెప్పారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర నూతన కార్యవర్గం

ఓబీసీ మోర్చా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని మోర్చా అధ్యక్షులు శ్రీ రొంగల గోపీ శ్రీనివాస్ ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నెల్లూరు జిల్లాకు చెందిన ముక్కు రాధాకృష్ణ, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బలివాడ శివకుమార్ పట్నాయక్, కాకినాడకు చెందిన పైల సుభాష్ చంద్రబోస్, పార్వతీపురానికి చెందిన గునుపూరు వెంకట నాయుడు, విశాఖకు చెందిన పల్లి శ్రీనివాసులు నాయుడు, సత్యసాయి జిల్లాకు చెందిన గొద్దుమర్రి ఆదినారాయణ, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కలేపు సత్యసాయి రాంలను నియమించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శులుగా నెల్లూరుకు చెందిన గద్దం విజయ్ కుమార్ (నెల్లూరు), విశాఖకు చెందిన కంటుబుక్త శ్రీనివాస్, అన్నమయ్య జిల్లాకు చెందిన బండి ఆనంద్ నియమితులయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా అనకాపల్లి జిల్లాకు చెందిన కర్రి రామకృష్ణ, విజయనగరం జిల్లాకు చెందిన దంతివాడ అప్పల చారి, గుంటూరుకు చెందిన చరక కుమార్ గౌడ్, బాపట్ల కు చెందిన కొక్కిలగడ్డ శ్రీని వాసరాజు, డా. బీఆర్ అంబే ద్కర్ కోనసీమ ఐనవిల్లి సతీ బాబు గౌడ్ , సత్యసాయి జిల్లాకు చెందిన అసనాపురం చంటి, అనంతపూర్ జిల్లాకు చెందిన రేపన అశోక్ నియమితుల య్యారు. కార్యాలయ కార్యదర్శిగా ఎన్టీఆర్ జిల్లాకు చెందిన చోరుగుడి శివలలిత, కోశాధికారిగా అన్నమయ్య జిల్లాకు చెందిన మధుమూరి రామదాసు, సహ కోశాధికారిగా ఏలూరుకు చెందిన లక్కోజి అనీల్ ఆచారి లను నియమించారు.



## మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గం

మైనార్టీ మోర్చా రాష్ట్రనూతన కార్యవర్గాన్ని మోర్చా అధ్యక్షులు శ్రీ సయ్యద్‌భాషా ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా విశాఖకు చెందిన చింతాడ మోహన్ రావు, రాజమండ్రికి చెందిన లలిత్ జైన్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పి. శర్మిలా ఖతూన్, నంద్యాలకు చెందిన బదర్‌కల్ల కరీముల్లా నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా అమలాపురానికి చెందిన నన్నెసాహుస్సైన్, సత్యసాయిజిల్లాకు చెందిన ఎమ్.డి. షాదిక్ బాషా, గుంటూరు జిల్లాకు చెందిన ఫైరోస్‌ఖాన్‌లను నియమించారు. రాష్ట్ర కార్యదర్శులుగా అరకుకు చెందిన పెనుమాక రవి కుమార్, విశాఖకు చెందిన తాటపూడి ప్రదీప్ కుమార్, అనకాపల్లికి చెందిన షేక్ ఇబ్రహీం బాషా,, ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన డా. మస్తాన్, ఏలూరు జిల్లాకు చెందిన ఎస్‌కే కంరుద్దీన్ నియలమితులయ్యారు. కోశాధికారిగా తిరుపతి జిల్లాకు చెందిన సయ్యద్ తాజుద్దీన్, జోనల్ ఇన్‌చార్జ్‌లుగా కోస్తా ఆంధ్రా జోన్ కు ఎస్‌కే అబ్దుల్ ఖుద్దూస్, గోదావరి జోన్‌కు ఎస్‌కే కంరుద్దీన్, ఉత్తరాంధ్రజోన్ కు ఎస్‌కే నూర్ బాషా షరీఫ్, రాయలసీమకు కందుకూరి హవిలానన్ బాబు, సోషల్ మీడియా – ఐటీ కన్వీనర్లుగా గుంటూరుకు చెందిన షేక్ రఫీ (సోషల్ మీడియా కన్వీనర్, సత్యసాయి జిల్లాకు చెందిన షేక్ అలీ అహ్మద్ (ఐటీ కన్వీనర్)గా నియమితులయ్యారు.



## ఎస్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గం

ఎస్టీమోర్చా అధ్యక్షులు శ్రీ పాంగి రాజారావు రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటిం చారు. ఉపాధ్యక్షులుగా గుంటూరుకు చెందిన తోకల నాగరాజు, నెల్లూరుకు చెందిన పోతూరి శ్రీను వాసులు, నర్సాపురంకు చెందిన సింగం జజపతి రామయ్య, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాయం వెంకయ్య, సత్యసాయి జిల్లాకు చెందిన కరంసి భాస్కర్ నాయక్, అన్నమయ్య జిల్లాకు చెందిన పి. బొజ్జప్ప నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా కృష్ణాజిల్లాకు చెందిన చలమచర్ల పద్మరాజు, కృష్ణా, సత్యసాయి జిల్లాకు చెందిన మూడే హరి నాయక్, విశాఖజిల్లాకు చెందిన పి.బి. మురళి మోహన్ రాజులను నియమించారు. రాష్ట్ర కార్యదర్శులుగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరం సీతారామన్న దొర, కడప జిల్లాకు చెందిన ఇస్లావత్ శివ నాయక్ , చిత్తూరు జిల్లాకు చెందిన మల్లెపుల ఆదినారాయణ, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన శరభ వేమన బాబు, సల్లంగి అచ్యుత్, అనంతపురం జిల్లాకు చెందిన ఎం. కేశవ నాయక్, ఏలూరు జిల్లాకు చెందిన వంక కాంచనమాల, మన్యం జిల్లాకు చెందిన తాడంగి సునీత, కోశాధికారిగా అల్లూరి జిల్లాకు చెందిన కుంజం వి.వి. సత్యనారాయణమ్మలను నియమించారు.



# అంబేద్కర్‌కు ఘన నివాళి

పేదల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేశారని భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన మాధవ్ పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ గొప్ప దార్శనికుడని, దేశ సమగ్రత పై అంబేద్కర్ ఆనాడే అంత ఆలోచన చేసిన మహనీయుడు అని కీర్తించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నాయకులతో కలిసి విజయవాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను దేశ ప్రజలకు తెలిసే విధంగా పంచతీర్థ అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారని తెలిపారు. అంబేద్కర్ ని ఎన్నికలలో గెలవనీయ కుండా కుట్ర పన్నింది కాంగ్రెస్ పార్టీ అని మాధవ్ కాంగ్రెస్‌కు చురకలు అంటించా రు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రామ్, బీజేపీ రాష్ట్ర ముఖ్య



అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, ఓబిసి మోర్చ నాయకులు పట్నాయక్, పైలా సురేష్ బాబు, పిట్టల గోవింద్, తదితరులు పాల్గొన్నారు.








ఓబీసీ మోర్చా రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, సెల్ కన్వీనర్ల సమావేశం



ఎస్టీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశం





శ్రీదీన్ దయాళ్ ఉపాధ్యాయ, శ్రీశ్యామ్ ప్రసాద్ ముఖర్జీల
విగ్రహావిష్కరణలు చేసిన ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోడీ

Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com